సూర్య 18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 126
బుధవారం | 26 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

**అనుగ్రహం**
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.త్రయోదశి ఉ.9.46, శ్రవణం సా.4.34, వర్జ్యం రా.8.28 నుంచి 10.02 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.51 నుంచి 12.36 వరకు

## బీజేపీ పాలనలో అస్సాం రెండింతల

# అభివృద్ధి

● ఇప్పటికి 6 లక్షల కోట్లకు చేరుకున్న ఆదాయం ● అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025 ప్రారంభం ● యువ మరియు శ్రీఘ్ర నైపుణ్యం కలిగిన పరిపూర్ణ పౌరుల తయారీ మాలక్ష్యం ● మధ్య తరగతి స్థాయిని పెంచేలా వారికి నైపుణ్యాలలో శిక్షణ ● స్థానిక సరఫరా గొలుసును బలోపేతం చేసి, విదేశీ వాణిజ్యం పెంచుతాం ● ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించిన ప్రధానమంత్రి మోడీ



6 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు

● ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు ● 147 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 5 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ ● 2.61 శాతం పెరిగిన ఎం అండ్ ఎం షేరు విలువ



5 లో

## మూడు స్థానాలు మావే

● కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు ● తెలంగాణ అభివృద్ధికి బీజేపీకి ఓటు వేయాలి ● కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



7 లో

## ఎలక్ట్రిక్ వాహనాల


# రాజధానిగా హైదరాబాద్



3 లో

● తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం ● ఇక్కడ ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు ● మన నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టింది ● హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శం ● దేశ, విదేశాలను ఆకర్షిస్తోస్తున్న బయో ఏషియా ● బయో ఏషియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్త్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు.




6 లో

## బంగాళాఖాతంలో భూకంపం

● రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదు ● కోల్‌కతా, భువనేశ్వర్‌ను తాకిన భూప్రకంపనలు

*బంగాళాఖాతంలో భారీ భూకంపం సంభవించింది. మంగళవారం ఉదయం 6.10 గంటలకు రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.1 తీవ్రతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది.*

## డేటా అనుసంధానంతో అద్భుత ఫలితాలు

● సమగ్ర సమాచారం అందజేయాలి ● సీడీటీఓల నియామకాలు ఇంకా చాలా చోట్ల జరగలేదు ● వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలి ● ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఆదేశం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రాష్ట్ర ప్రయోజనాల కోసం

# బేషరతుగా మద్దతు ఇస్తున్నాం

● స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తెచ్చుకున్నాం ● అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించాం ● శాసనమండలిలో వైసిపి సభ్యుల వ్యాఖ్యలకు లోకేష్ సమాధానం



రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్రానికి మద్దతు ఇస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేష్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేస్తూ... మేం పదవులు అడగలేదు, రాష్ట్రాన్ని కాపాడాలని మాత్రమే కోరాం. విశాఖ ఉక్కు పరిరక్షణకు రూ.13వేల కోట్లు తెచ్చాం, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తీసుకువచ్చాం, పోలవరం, అమరావతికి నిధులు తెచ్చాం.

## ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?



● కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మంత్రి సీతక్క ప్రశ్న ● కాంగ్రెస్‌పై బండి వివాదాస్పద వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ● కేంద్రం నిరుద్యోగులకు మొండిచేయి చూపిందంటూ విమర్శలు ● మత రాజకీయాలు మానుకోవాలని సూచన

వివరాలు-7లో

## సర్వశక్తులా

# ప్రయత్నిస్తున్నాం


● రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారు ● టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావడానికే మా కృషి ● దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి ● ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



3 లో

ఎస్ఎల్బీసీ టన్నెల్లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా క్లారిటీ లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.

## అంతా ఇంతే!




మళ్లీ ఉప ఎన్నికల్లో పోటీ చేసినా ప్రతిపక్ష హోదా రాదు సార్

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు

# గెలవాల్సిందే!

● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యూహం ● కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల్లో పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ● మొదటి ప్రాధాన్యత వేసిన వారు బీసీ అభ్యర్థికే రెండో ప్రాధాన్యత ఓటు వేసే విధంగా చర్చలు ● పెద్దన్న పాత్ర పోషిస్తున్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించేందుకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యూహ రచన చేస్తోంది. రాష్ట్రంలోని కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల్లో పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి.




6 లో

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్



7 లో

● ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదు ● రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ● 14 నెలల్లోనే కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## ఫోన్ ట్యాపింగ్ కేసు

# సీబీఐకివ్వాలి

● కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదు ● బీజేపీ ఇండియా టీమ్..కాంగ్రెస్ పాకిస్థాన్ టీమ్ ● బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



7 లో

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం




3 లో

● ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల కమిషన్ ● 27న ఉదయం 8 నుంచి పోలింగ్

*కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టబద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ప్రచారం ముగిసింది. ఈనెల 27 న టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. గత 15 రోజులుగా ప్రచారాన్ని హోరెత్తించారు అభ్యర్థులు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉంది.*



● స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తెచ్చుకున్నాం ● అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించాం ● శాసనమండలిలో వైసిపి సభ్యుల వ్యాఖ్యలకు లోకేష్ సమాధానం

## రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా మద్దతు ఇస్తున్నాం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్రానికి మద్దతు ఇస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేష్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేస్తూ... మేం పదవులు అడగలేదు, రాష్ట్రాన్ని కాపాడాలని మాత్రమే కోరాం. విశాఖ ఉక్కు పరిరక్షణకు రూ.13వేల కోట్లు తెచ్చాం, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తీసుకువచ్చాం, పోలవరం, అమరావతికి నిధులు తెచ్చాం, పోలవరాన్ని గాలికివదిలేస్తే నిధులు తెచ్చాం, ఇదీ మా చిత్తశుద్ధి. ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చింది, కేంద్ర ప్రభుత్వ సహకారం ఎపికి చాలా అవసరం. మేం అన్ కండీషనల్ గా ఎన్ డిఎలో చేరాం. అయిదేళ్లలో మీరు తీసుకురాలేని నిధులు మేం 9నెలల్లో తెచ్చాం. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని మంత్రి లోకేష్ స్పష్టంచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 6.5లక్షల కోట్లపెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం, ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు వచ్చేసరికి రెండు,మూడు సంవత్సరాలు పడుతుంది. ఉద్యోగావకాశాలు కల్పించామని మాత్రమే మేం చెప్పాం, ఉద్యోగాలిచ్చామని ఇచ్చామని మేం చెప్పలేదని వివరణ ఇచ్చారు. దళితుల గొంతు నొక్కుతున్నారని వైసిపి సభ్యులు చేసిన ఆరోపణలకు మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందిస్తూ... దళితులపై దాడులు చేసింది ఎవరో, చంపి డోర్ డెలివరీలు చేసిన వారు ఎవరో ప్రజలందరికీ తెలుసునని లోకేష్ అన్నారు.

## ప్రజలివ్వని ప్రతిపక్ష హోదా మేం ఇస్తామా?



● వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభగా మార్చేసారు ● ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం ● వెంటిరేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని బయటకు తెస్తున్నాం ● ప్రతిపక్ష హెూదా ఇవ్వాలనడం సమంజసమా? ● పింఛన్ల రూపంలో ఏటా రూ.34 వేల కోట్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ ● గత ప్రభుత్వానికి ప్రచార పిచ్చి ● నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు భృతి ఇస్తాం ● అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వెంటిరేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం. రూ.200 ఉన్న పింఛన్ ను రూ.2వేలు ఆ తర్వాత రూ.4వేలు చేశాం. దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు పింఛన్ ఇస్తున్నాం. పింఛన్ల రూపంలో ఏటా రూ.34వేల కోట్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ స్వార్థ ప్రయోజనాల కోసం మేం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్రాన్ని వునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే కలిసి పోటీ చేశాం. వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే రాష్ట్రాన్ని వునర్నిర్మాణం చేయలేమని భావించాం. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు



**అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం..**

త్వరలో రైతు భరోసా అమలు చేస్తాం. రైతు భరోసా కింద కేంద్రం, రాష్ట్రం కలిసి రూ.20వేలు ఇస్తాం. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకురూ.20వేలు అందిస్తాం. ఇచ్చిన హామీ మేరకు 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమలు చేస్తాం. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్లు కూడా గత ప్రభుత్వం వాడేసింది. జల్జీవన్ కోసం రూ.80వేల కోట్లు కావాల్సి ఉంటే. గత ప్రభుత్వం కేవలం రూ.20వేల కోట్లు అడిగింది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం

గత ప్రభుత్వంలో రంగుల పిచ్చి ఎక్కువయ్యింది.. సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే మా లక్ష్యం. ఇళ్లు లేని పేదలకు ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తాం. గ్రామీణ పేదలకు 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం. ఉగాది రోజున పీ-4 విధానాన్ని ఆవిష్కరిస్తాం. 20లక్షల ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ బాధ్యత. రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి చేశాం. తాజా పెట్టుబడుల ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తాం అని సీఎం ప్రకటించారు.

## మిర్చి రైతులకు కేంద్రం మద్దతు



● మార్కెట్ ఇంటర్వెన్షన్ ధర రూ. 11,781.25 ● కేంద్రం చెల్లించనున్న రీయింబర్స్ మెంట్ మొత్తం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కిందకు మిర్చి చేరింది. క్వింటాల్‌కు మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద మిర్చి ధరను 11,781.25 రూపాయలుగా నిర్ధారించారు. అమ్మకం ధరను అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలోని కమిటీ నిర్ణయిస్తుందని వెల్లడించారు. అమ్మకం ధర కు ఇన్టర్వెన్షన్ ధర 25 శాతంగా ఉండాలని నిర్ధారించారు. ఈమేరకు స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ అగ్రికల్చర్‌కు కేంద్ర వ్యవసాయ శాఖ డివ్యూటీ కమీషనర్ వినోద్ గిరి లేఖ రాశారు. గుర్తింపు ఉన్న ఏపీఎంసీ మండీలలో అమ్మే వారికి ఈ స్కీం వర్తింస్తుందని వెల్లడించారు. ఈ స్కీం కింద మొదటి ట్రాన్సక్షన్ నుంచి నెల రోజులు పాటు ధర అమలు చేయనున్నారు. రైతులు నష్టపోకుండా ఇచ్చే మార్కెట్ ఇంటర్వెన్షన్‌ను 50:50 శాతంగా వర్తింపజేయనున్నారు. ఈ పథకం కింద ట్రేడర్‌లను గుర్తించాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. పథకం అమలుకు ముందు నిధులు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చితే తరువాత రీ ఎంబర్స్ చేస్తామని లేఖలో పేర్కొన్నారు. మిర్చి రైతుల ఆందోళనల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం వెంటనే కేంద్ర పెద్దలతో మాట్లాడి మిర్చి రైతులను ఆదుకునే ప్రయత్నం చేసింది. దానిలో భాగంగా సీఎం స్వయంగా ఢిల్లీ వెళ్లి వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. ఆ తరువాత వ్యవసాయశాఖ అధికారులు అత్యవసరంగా భేటీ అయ్యి మిర్చి ధరపై నిర్ణయం తీసుకోవడంతో కొంత వరకు ఊరట లభించింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద క్వింటాల్ మిర్చి ధర రూ.11,781గా నిర్ధారించింది. అలాగే అమ్మకం ధరను అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలోని కమిటీ నిర్ణయిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా ఇచ్చే మార్కెట్ ఇంటర్వెన్షన్‌ను 50శాతం కేంద్ర ప్రభుత్వం, 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేలా నిర్ణయం తీసుకుంది. కేంద్ర వ్యవసాయ శాఖ డివ్యూటీ కమీషనర్ లేఖపై మిర్చి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా మిర్చి ధర పడిపోతుండటంతో రైతులు ఆందోళన పడుతున్నారు. రాష్ట్రమే ధర నిర్ణయించాలని భావించినప్పటికీ.. ధరను నిర్ణయిస్తే మరింత పడిపోయే ప్రమాదం సర్కార్ భావించింది. భవిష్యత్‌లో మలేషియా, శ్రీలంక, చైనా దేశాల్లో మిర్చి కొరత ఉన్న నేపథ్యంలో ధర పెరిగే అవకాశం ఉన్నందున ధర నిర్ణయిస్తే ధరలు పడిపోయే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ముందుకు రాని పరిస్థితి. అయితే ప్రస్తుతం రైతులకు మేలు చేసేలా కేంద్రంతో మాట్లాడి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## సిఎస్‌లతో కేబినెట్ కార్యదర్శి డా.టివి సోమనాథన్ వీడియో సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సులభతర వాణిజ్య విధానం(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) పై మంగళవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి డా.టివి సోమనాథన్ సిఎస్ లతో వీడియో సమావేశం నిర్వహించారు.గత ఏడాది డిసెంబర్ 13-15 తేదీల్లో ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన ప్రధాన కార్యదర్శుల జాతీయ సమావేశంలో సులభతర వాణిజ్య విధానానికి సంబంధించి నిబంధనలు మరియు విధానాలను సంస్కరించడంలో మరియు సరళీకరించడం లో రాష్ట్రాలకు సహాయం చేయడానికి కేబినెట్ సెక్రటేరియట్లో కార్యదర్శి స్థాయి కోఆర్డినేటింగ్ అధికారి నేతృత్వంలో డీరెగ్యులేషన్ సెల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అంతేగాక కంప్లైయన్స్ తగ్గింపు మరియు డీరెగ్యులేషన్‌పై టాస్క్‌ఫోర్స్‌గా వ్యవహరించడానికి క్యాబినెట్ సెక్రటరీ అధ్యక్షతన కార్యదర్శుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈప్రక్రియలో భాగంగా కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ సిఎస్ లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ కంప్లయెన్స్ భారాన్ని తగ్గించేందుకు డీరెగ్యులేషన్ సెల్ కు తగిన తోడ్పాటును అందించేందుకు పలువురు కార్యదర్శులతో కూడిన ప్రత్యేక టాస్కుఫోర్సు కమిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.ఈకమిటీలో సభ్యులైన కార్యదర్శులు మార్చి నుండి రాష్ట్రాల్లో పర్యటిస్తారని వారు పర్యటనకు వచ్చినపుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో ఒక ఇంటరెక్టరీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిఎస్ లకు సూచించారు.సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను( )కేంద్రం స్వాగతిస్తుందని కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ తెలిపారు. ఈవీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ సులభతర వాణిజ్య విధానంలో భాగంగా కంప్లెయన్స్ బర్డెన్ తగ్గించడం () లేదా రెగ్యులేటరీ కంప్లైయన్స్ బర్డెన్‌ను తగ్గించడం () కార్యక్రమం అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రం ఇప్పటివరకు 60 కి పైగా నిబంధనలలో 632 సమ్మతిని తగ్గించిందని వివరించారు.ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంప్లెయన్స్ బర్డెన్ తగ్గించే కార్యక్రమం కింద తిరిగి ఊపందుకోవడానికి కృషి జరుగుతోందని చెప్పారు.రాష్ట్రంలో ఈకార్యక్రమం అమలును పర్యవేక్షించడానికి సిఎస్ నేతృత్వంలో ఒక సాధికార కమిటీ ()ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.వివిధ విభాగాలు సమర్పించిన సమ్మతి తగ్గింపు ప్రతిపాదనలను కూడా ఈసాధికార కమిటీ సమీక్షించడంతో పాటు అందుకు తగినట్లుగా తగిన ఆదేశాలను జారీ చేస్తుంది చెప్పారు.

దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపార సంస్కరణ కార్యాచరణ ప్రణాళిక., ) కార్యక్రమానికి ప్రాధాన్యతను ఇస్తోందని సిఎసి విజయానంద్ కేబినెట్ కార్యదర్శికి వివరించారు.2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 7 విభాగాలలో 60 కి పైగా భారమైన సమ్మతిని తగ్గించడం జరిగిందన్నారు.అంతేకాకుండా వ్యాపార వాతావరణాన్ని మరింత క్రమబద్ధీకరించడానికి మరింత భారమైన నిబంధనలను గుర్తించడానికి మరియు తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సిఎస్ చెప్పారు.మార్చి 1వ వారంలోగా మిగిలిన సమ్మతులను హాజరయ్యేలా చూసుకోవాలని సిఎస్ ఆయా విభాగాలను ఆదేశించారు.రాష్ట్రంలో వ్యాపారాన్ని సులభతరం చేసే స్థితిని సమీక్షించడానికి మరియు మన రాష్ట్రం నుండి ఉత్తమ పద్ధతులను ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లడానికి భారత ప్రభుత్వం నుండి ఒక బృందం మార్చి 1వ వారంలో రాష్ట్రాన్ని సందర్శించ నుందని తెలిపారు.అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతుల ఆధారంగా ఈబృందం కొన్ని సూచనలను కూడా ఇస్తుందని భావిస్తున్నట్టు సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఈవీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అనంతరాము,బి.రాజశేఖర్, వాణి ప్రసాద్,ముఖ్య కార్యదర్శులు ముకేశ్ కుమార్ మీనా,శశి భూషణ్ కుమార్,ఎస్ సురేశ్ కుమార్,కార్యదర్శులు డా.ఎన్.యువరాజ్, ఎంఎం నాయక్,సౌరవ్ గౌర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## డేటా అనుసంధానంతో అద్భుత ఫలితాలు

● సమగ్ర సమాచారం అందజేయాలి ● సీడీటీఓల నియామకాలు ఇంకా చాలా చోట్ల జరగలేదు ● వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలి ● ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఆదేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రభుత్వంలోని అన్ని శాఖలు, విభాగాలు తమ వద్ద ఉన్న డేటాకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ఆర్టీజీఎస్కు అందజేయాలని రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని అధికారులను ఆదేశించారు. డేటా అనుసంధానంతో డేటా లేక్ రూపకల్పనతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు. కొన్ని శాఖల నుంచి అసమగ్ర డేటా, సమాచారం ఇస్తున్నారని అది సరికాదని సూచించారు. ఆర్టీజీఎస్ ఏర్పాటు చేస్తున్న డేటా లేక్, డేటా అనుసంధాన ప్రక్రియలో భాగంగా ఆయన మంగళవారం సచివాలయంలో వివిధ శాఖలు, విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ శాఖలో, విభాగాల్లో ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ని నియమించుకోవాలని గతంలోనే అన్ని శాఖలను ఆదేశించామన్నారు. అయితే ఇప్పటికి కేవలం 202 విభాగాల్లోనే ఈ అధికారులను నియమించుకున్నారని, ఇంకా 136 విభాగాల్లో సీడీటీఓ నియామకం జరగలేదన్నారు. వెంటనే ఈ నియామకం జరగాలన్నారు. తద్వారా డేటా అనుసంధాన ప్రక్రియకు సంబధించి ఆ శాఖతో ఆర్టీజీఎస్ సమన్వయం ఏర్పరచుకోవడంలో ఇబ్బందులుండవన్నారు. కొన్ని శాఖల నుంచి కొంత అసమగ్ర సమాచారం, అసమగ్ర డేటా పంపుతున్నారని, అలా కాకుండా వారివద్ద ఉన్న డేటాను సమగ్రంగా అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి కమ్యూనిటీ డేటాను కూడా పూర్తి స్థాయిలో అందజేయాలని సూచించారు. ప్రభుత్వం ఒక సదాశయంతో డేటా అనుసంధాన ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు. తద్వారా ప్రభుత్వ శాఖల పనితీరు ఎంతో మెరుగవుతుందని, ప్రజలకు ఎలాంటి జాప్యం లేకుండా సత్వర సేవలందించేలా శాఖల పనితీరు మెరుగుపరచాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. వివిధ శాఖల మధ్య ఉన్న డేటా అనుసంధానం వల్ల పాలన మెరుగుపరచడానికి ప్రభుత్వ సేవలు సులభంగా అందించడానికి యూస్ కేసెస్ రూపొందించవచ్చన్నారు. శాఖల మధ్య సమన్వయ లేమితో కొన్ని సార్లు పనులు జాప్యం అవుతున్నాయన్నారు. కొన్ని సార్లు ఒక పని కావాలంటే ప్రభుత్వంలో రెండు మూడు నెలల సమయం కూడా పడుతోందని, అయితే డేటా అనుసంధానం వల్ల రూపొందించే యూస్ కేసెస్తో ఆ పని ఎలాంటి జాప్యం లేకుండా కేవలం ఒక క్లిక్ తో పూర్తి చేయగలమని, టెక్నాలజీలో ఆ సౌలభ్యముందని, దాన్ని ప్రభుత్వ శాఖలన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**యూస్ కేసెస్ తో సత్వర సేవలు :** ప్రభుత్వ శాఖలు తమ వద్ద ఉన్న డేటాను ఆర్టీజీఎస్ డేటా లేక్తో అనుసంధానం చేయడంతో పాటు సేవలందించడంలో, పనితీరు మెరుగుపరచుకోవడంలో తమకు ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలు ఏంటీ వాటికి ఎలాంటి పరిష్కారాలు ఆశిస్తున్నారో కూడా తెలియజేస్తే ఆర్టీజీఎస్ ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించి ఆయా శాఖలకు అందజేసి సహకరిస్తుందన్నారు. రోజువారి ఆయా శాఖలు నిర్వహించే కార్యకలాపాలు సులభంగా సరళతరంగా నిర్వహించడానికి వీలుగా ఈ యూస్కేసెస్ ఉపయోగపడతాయన్నారు.



**ఆర్టీసీలో జీపీఎస్ ప్రకియ వేగవంతం చేయాలి**

ఆర్టీసీ బస్సుల్లో జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆశయమని, అందుకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు కూడా ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. గూగుల్ సంస్థతో ఆర్టీసీ అధికారులు సంప్రదించి త్వరితగతిన అవగాహన ఒప్పందం చేసుకోవాలన్నారు. ఈ నెలాఖరులోవు ఈ ప్రక్రియ పూర్తయితే వెంటనే గూగుల్ సంస్థ సహకారంతో ఆర్టీసీ బస్సుల్లో జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు ప్రక్రియ మొదలుపెట్టవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో హోంశాఖ ఐటీ సెల్ ఐజీ శ్రీకాంత్, ఆర్టీజీఎస్ డివ్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.

### పదవులను కాపాడు కోవటానికి
## అసెంబ్లీకీ హాజరు కాలేదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విసిలను బెదిరించి రాజీనామాలు చేయించామని ఆధారాలు ఇవ్వండి, ఇప్పుడే విచారణకు ఆదేశిస్తా, అనవసరమైన ఆరోపణలు చేయడం కాదు, ఆరోపణలు నిరూపించాలని మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. 19మంది వైస్ చాన్సలర్లలో ఒకేసారి 17మంది విసిలను బలవంతంగా రాజీనామా చేయించారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి లోకేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తూ... వైస్ చాన్సలర్లను మేం బెదిరించడం ఏమిటి? గవర్నర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలు నడుస్తాయి. ఎవరు బెదిరించారో చెప్పమనండి. గతంలో ఎపిపిఎస్ సి చైర్మన్ ను రూంలోకి వెళ్లకుండా తాళం వేశారు. మీరా మాట్లాడేది? మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. విసిలు తప్పుచేశారు కనుకే రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఎవరు బెదిరించారో చెప్పండి,నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఎపిపిఎస్సీ చైర్మన్ ఎందుకు రాజీనామా చేశారో చెప్పండి. విసి పదవులకు కోసం 500 మంది దరఖాస్తు చేశారు, గత ప్రభుత్వం మాదిరి విసి పోస్టులను ఒకేవర్గానికి కట్టుబట్టలేదు. సామాజిక న్యాయం చేశాం. విద్యావేత్తలకు విసిలుగా నియమించాం. గతంలో ఎపిపిఎస్సీసి చైర్మన్ రూమ్ కి తాళాలు వేశారు, బెదిరించడం, భయపెట్టడం, బయటకు పంపడం మీ అలవాటు, ముఖ్యమంత్రి సభలకు మీలా మేం స్కూలు పిల్లలను పంపలేదని మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. పరదాలు కట్టుకొని తిరగడం, తీర్పులు చెప్పిన జడ్జిల భార్యలపై పోస్టులు పెట్టడం మీ వాళ్లకు అలవాటు, ఈ కేసులో ఇప్పటికే కొందరు జైలులో ఉన్నారని మంత్రి లోకేష్ చెప్పారు.

### అర చేతిలో వైకుంఠం అదే
## కూటమి ప్రభుత్వ టాలెంట్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం పూర్తిగా సత్యదూరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.. ప్రజల అంచనాలకు భిన్నంగా 30 మోసాలు, 60 అబద్ధాలు అనే సామెతను తలపించిందని విమర్శించారు. ఇవాళ(మంగళవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారని.. కూటమి కరపత్రాన్ని చదివించారని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించడం తప్పా.. మేనిఫెస్టో హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఎక్కడా లేదని అన్నారు. 8 నెలలు దాటినా ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఇంకా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ లేనే లేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ లాంటి మిగతా హామీలపై అసలు ప్రస్తావనే లేదని వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్ర వునర్ నిర్మాణం అంటూ కాలయాపన తప్పా.. పథకాలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజలకు.. గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని అన్నారు. జలయజ్ఞం కింద చేపట్టిన దాదావు 30 ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా మూలుగుతుంటే .. వాటిని పూర్తి చేసే చిత్తశుద్ధి కూడా కూటమి ప్రభుత్వానికి లేదని చెప్పారు. రూ.3వేల నిరుద్యోగ భృతి కోసం 50 లక్షల మంది యువత 84 లక్షల మంది విద్యార్థులు తల్లికి వందనం పథకం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎకరానికి రూ.20 వేలు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం కోసం 54 లక్షల మంది రైతులు.. ఉచిత ప్రయాణం, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకం కోసం కోటి మంది మహిళలకు ఎదురుచూపులు తప్పడం లేదన్నారు. పేదవాళ్లకు సొంత ఇంటి కోసం చేపట్టిన టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం లేదని చెప్పుకొచ్చారు. అందుకే ఈ నెల 28వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజల ఆశయాలకు అద్దంపట్టేలా ఉండాలని,.. సూపర్ సిక్స్ హామీలను ఈ ఏడాది నుంచే అమలు చేసేలా నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## జగన్‌తో భేటీ అయిన మాజీ మంత్రి రోజా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :వైసీపీ అధినేత జగన్ ను ఆ పార్టీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా కలిశారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. ఇటీవలి కాలంలో నగరి నియోజకవర్గంలో చోటుచేసుకున్న పరిణామాలపై వీరు చర్చించినట్టు సమాచారం. దివంగత గాలి ముద్దుకృష్ణమ నాయుడి రెండో కుమారుడు, నగరి నేత గాలి జగదీశ్ ను పార్టీలో చేర్చుకునేందుకు వైసీపీ అధిష్ఠానం సిద్ధమయిందనే వార్తలు కొన్ని రోజులుగా వస్తున్న సంగతి తెలిసిందే. తొలుత వచ్చిన వార్తల ప్రకారం ఇప్పటికే వైసీపీలో జగదీశ్ చేరాల్సి ఉంది. అయితే, రోజా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆయన చేరికకు బ్రేక్ పడిందని చెవుతున్నారు. ఈ నేపథ్యంలో, ఈ అంశంపై రోజాతో జగన్ చర్చించినట్టు సమాచారం. ఈ భేటీతో వైసీపీలో జగదీశ్ చేరికపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం నగరి నియోజకర్గంలో వైసీపీలో చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.

### ప్రజలు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా
## జగన్ వ్యవహరిస్తున్నారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరు ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్ నిలిచింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పిన జగన్.. పీచేముడ్ అన్నట్లుగా నిన్న (సోమవారం) శాసనసభకు వచ్చారు. కానీ గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు గందరగోళం సృష్టించినప్పటికీ జగన్ నవ్వుతూ కూర్చున్నారే తప్ప వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. సభలో జగన్ ప్రవర్తించిన తీరుపట్ల అధికారపక్షం తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. కేవలం అటెండెన్స్ కోసమే జగన్ అసెంబ్లీకి వచ్చారని ధ్వజమెత్తుతోంది. ఈ వ్యవహారంపై తాజాగా మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ రావు స్పందిస్తూ.. జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సీనియర్ మోస్ట్ రాజకీయ నాయకులని.. జగన్‌కు చంద్రబాబు సమకాలీకుడు కాదని ఆయన గ్రహించాలన్నారు. 11 సీట్లు వచ్చిన జగన్ అసెంబ్లీలో మూసుకొని కూర్చోవాలంటూ కామెంట్స్ చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ను స్వాగతించకుండా జగన్ వ్యవరిస్తున్న తీరు సరికాదన్నారు. జగన్ ప్రజల సమస్యలు గాలికొదిలేసి ప్రతిపక్ష హోదా కోసం ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లు ఉన్న జగన్‌కు ప్రతిపక్ష హోదా అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ఆనాడు అసెంబ్లీలో చంద్రబాబు మీద, ప్రతిపక్ష హోదాపై జగన్ మాట్లాడిన వీడియో క్లిప్పను ఈ సందర్భంగా గంటా మీడియా సమావేశంలో ప్రదర్శించారు. జగన్ వైఖరి నచ్చకపోవడం వల్లనే విజయ సాయి రెడ్డి వెళ్లి పోయారని... ఇంకా ఎంతో మంది పార్టీ వీడడానికి రెడీగా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అనర్హత వేటు నుంచి తలచుకోవడానికి జగన్ నిన్న అసెంబ్లీకి వచ్చారని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆ ఘనత జగన్ సర్కార్‌దే...**

గంటా ఇంకా మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఈనెల 27న జరుగుతోందన్నారు. పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీలు మద్దతు ప్రకటించామని తెలిపారు. ఆయనను అందరూ గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల పాత్ర సమాజంలో ఎంతో ఉందన్నారు. వైసీపీ హయాంలో విద్యాశాఖ, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహించిందని అన్నారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద పెట్టిన ఘనత జగన్ సర్కార్ దే అంటూ మండిపడ్డారు.



# త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చట్టం

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చట్టం తేబోతున్నాం అని, వర్గీకరణలో ఎవరి వాట వాళ్లకు అందుతుందని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సుప్రీంకోర్టు కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే సభలో అమలుకు నిర్ణయం తీసుకోవడం మాములు విషయం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. మార్చి 3న రవీంద్ర భారతిలో మాదిగల కృతజ్ఞత సభ ఉంటుందని మంత్రి దామోదర తెలిపారు. బేగంపేటలోని హోటల్ హరిత ప్లాజాలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది.

ఈ సభకు మంత్రి దామోదర, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్యే వీరేశం హాజరయ్యారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన వారికి మంత్రి దామోదర రాజనర్సింహ నివాళులు అర్పించారు. వర్గీకరణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల కాళ్లను మంత్రి కడిగారు. ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందించనున్న తెలిపారు. మంత్రి దామోదర మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమం అసహనం, అభద్రతల నుండి వచ్చింది. పోరాటం ఎవరికి వ్యతిరేకం కాదు . వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగం జాతికి కనువిప్పు. ఉప కులాల అందరికీ న్యాయం జరగాలి. సుప్రీంకోర్టు కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే సభలో అమలుకు నిర్ణయం తీసుకోవడం మాములు విషయం కాదు. ఆ నిబద్ధత సీఎం రేవంత్ రెడ్డికి ఉంది. ఎవరు ఎన్ని వంకలు పెట్టినా.. ఏక సభ కమిషన్ అద్భుతమైన నివేదిక ఇచ్చింది. 52 లక్షల జనాభా ఉంటే.. 33 కులాలు ముట్టుకోలేదు. త్వరలోనే వర్గీకరణ చట్టం తేబోతున్నాం. వర్గీకరణలో ఎవరి వాట వాళ్ళకు అందుతుంది. అందుకు రేవంత్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

అబద్దాలు, మోసం ఎక్కువ కాలం పని చేయవు అని అన్నారు. అమరవీరుల వల్లనే మాదిగల వర్గీకరణ సాధ్యమైందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అందరం అండగా ఉండాలన్నారు. 30 ఏండ్లుగా ఎదురుచూస్తున్న వారి కల నిజం అవుతుందని, అమరవీరుల స్మారకం ఏర్పాటు చేయాలని మోత్కుపల్లి చెప్పుకొచ్చారు. మాదిగ, అనుబంధ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంస్మరణ సభ జరిగింది. కాలే యాదయ్య, తోట లక్ష్మీ కాంతారావు, డాక్టర్ ఏ చంద్రశేఖర్, మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్, మాజీ ఎంపీ పసునూరు దయాకర్ సహా మాదిగ, మాదిగ అనుబంధ కులాల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్

● తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం ● ఇక్కడ ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు ● మన నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టింది ● హెల్త్ కేర్ రంగం భవిష్యత్త్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శం ● దేశ, విదేశాలను ఆకర్షిస్తోస్తున్న బయో ఏషియా ● బయో ఏషియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్త్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్లో నిర్వహించిన బయో ఏషియా–2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజనీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్ను అభివృ‌ద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదావు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదావు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్గా హైదరాబాద్ పేరు నిలువుకుంది. గతేడాది ఏఐ హెల్త్కేర్ సమ్మిట్ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్సెలెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని చెప్పారు.

# మూడు స్థానాలు మావే

● కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు ● తెలంగాణ అభివృద్ధికి బీజేపీకి ఓటు వేయాలి ● కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలంగాణ అభివృద్ధికి బీజేపీకి ఓటు వేయాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము మూడు స్థానాల్లో గెలుస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాటను తెలంగాణ ప్రజలు వినాలని, అయన పనితీరు ఆధారంగానే ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. తన తప్పులను కప్పివుచ్చుకునేందుకు సీఎం మాపై విమర్శలు చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాట్లాడినట్టు.. ఇప్పుడు మాట్లాడితే ఓట్లు పడతాయని సీఎం అనుకుంటున్నాడని విమర్శించారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని కిషన్ రెడ్డి చెప్పారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ పార్టీకి పాలసీ ఉంటే.. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గానీ, ఆ పార్టీ మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేయడం లేదు. రేవంత్ రెడ్డి మాటను తెలంగాణ ప్రజలు వినాలి, అయన పనితీరు ఆధారంగానే ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నా. దొంగనే.. దొంగ దొంగ అన్నట్టు ఉంది రేవంత్ వ్యవహారం. తన తప్పులను కప్పివుచ్చుకునేందుకు మాపై విమర్శలు చేస్తున్నారు. చేతనైతే సీఎంగా పని చెయ్యి.. అనవసరంగా బురద చల్లకు. రీజనల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్.. మధ్యలో నివేంది రేవంత్. అసెంబ్లీ ఎన్నికల్లో మాట్లాడినట్టు ఇప్పుడు మాట్లాడితే ఓట్లు పడతాయి అని అనుకుంటున్నాడు అని కిషన్ రెడ్డి అన్నారు.

# మార్చి ఒకటి నుంచే కొత్త రేషన్ కార్డుల జారీ



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్– 285, వికారాబాద్ జిల్లా– 22 వేలు, నాగర్కర్నూల్ జిల్లా– 15 వేలు, నారాయణపేట జిల్లా– 12 వేలు, వనపర్తి జిల్లా– 6 వేలు, మహబూబ్నగర్ జిల్లా– 13 వేలు, గద్వాల్ జిల్లా– 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా– 6 వేలు, రంగారెడ్డి జిల్లా– 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

# సర్వశక్తులా ప్రయత్నిస్తున్నాం

● రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారు ● టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావడానికే మా కృషి ● దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి ● ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఎస్ఎల్బీసీ టన్నెల్లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా క్లారిటీ లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెవుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

● ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల కమిషన్
● 27న ఉదయం 8 నుంచి పోలింగ్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టబద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ప్రచారం ముగిసింది. ఈనెల 27 న టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. గత 15 రోజులుగా ప్రచారాన్ని హోరెత్తించారు అభ్యర్థులు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉంది. పట్టభద్రుల స్థానంలో బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ అభ్యర్థుల మధ్య ట్రయాంగిల్ వార్ జరుగనుంది. బీజేపీ కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున ప్రచారం చేశారు పార్టీ అగ్రనేతలు.. కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పలువురు మంత్రులు ప్రచారం చేయగా.. బీజేపీ అభ్యర్థికి మద్దతు గా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బండి సంజయ్ పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రచారం చేశారు. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 3,55,159 మంది పట్టబద్ర ఓటర్లు, 27088 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. గ్రాడ్యుయేట్ స్థానంలో 499 పోలింగ్ కేంద్రాలు, టీచర్ స్థానంలో 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు అధికారులు. ఈనెల 27 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుంది అయితే.. మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో 56 మంది పోటీలో ఉండగా..మొత్తం ఓటర్లు 3,41,313 మంది ఉండగా పురుషులు 2,18,060 మంది, మహిళలు 1,23,250 మంది, ఇతరులు ముగ్గురు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మెదక్–నిజామాబాద్– ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో టీచర్ల స్థానంలో 15 మంది పోటీ ఉండగా మొత్తం ఓటర్లు 25,921 మంది ఉండగా పురుషులు 16,364 మంది, మహిళలు 9,557 మంది ఉన్నారు. వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 19 మంది పోటీలో ఉండగా.. మొత్తం ఓటర్లు 24,905 మంది ఉండగా పురుషులు 14,940 మంది, మహిళలు 9,965 మంది ఉన్నారు.

# సీఎం దృష్టికి జర్నలిస్టుల సమస్యలు


## హెచ్‌యుజే నాయకులకు మంత్రి కొండా సురేఖ హామీ

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (హెచ్యూజేటీడబ్ల్యూజేఎఫ్) నాయకులు మంత్రి కొండా సురేఖను కలిశారు. ఈ సందర్భంగా హెచ్యూజే 2025 మీడియా డైరీని మంత్రికి అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను హెచ్ యుజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్వర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్తగా ఇస్తున్న హెల్త్ కార్డులతో కలిపి జర్నలిస్టులకు హెల్తు కార్డులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ప్రతి జర్నలిస్టుకు ప్రతి ఏటా రూ.10 లక్షల హెల్త్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని తెలిపారు.

# ఎమ్మెల్సీగా నా పనితీరు సంతృప్తి కరం

● విద్యా వేత్త నరేందర్ రెడ్డి.. పరిచయం అవరసం లేని వ్యక్తి
● ఆయనకే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి ● మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. 2019 కు ముందు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలో నిలిస్తే రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచారని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు తరవున మండలి లో ప్రశ్నించే గొంతుగా అందరి సమస్యలు చర్చకు తీసుకు వచ్చానన్నారు. ఎమ్మెల్సీ గా నా బాధ్యత కర్తవ్యం నెరవేర్చిన సంతృప్తి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. శాసన మండలిలో కాంగ్రెస్ పార్టీ ఏకైక సభ్యుడిగా అత్యధిక సమయాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన అని, సిట్టింగ్ ఎమ్మెల్సీ గా మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని భావించడం సహజమని, అసెంబ్లీ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆశించిన ఫలితం పొందలేదు.

ఎంపీ ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీ గెలుపొందడం నిరాశ కు గురిచేయడంతో ఎమ్మెల్సీ గా పోటీ చేసేందుకు ఆసక్తి చూపలేదన్నారు. ఉత్తర తెలంగాణ విద్యా వేత్త నరేందర్ రెడ్డి.. పరిచయం అవరసం లేని వ్యక్తి అని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో అర్హత కల్పించడం లో లక్ష మందిని తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డి కి దక్కుతుందన్నారు జీవన్ రెడ్డి. తెలంగాణ ఉద్యమం నిధులు, నీళ్ళు, నియామకాల కోసం కొనసాగిందని, ఉద్యమ సారథిగా కేసీఆర్ కు రెండు సార్లు అవకాశం ఇస్తే ఉద్యోగాలు కల్పించడంలో కేసీఆర్ విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. నిరుద్యోగులు మార్పులు కోరడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఒక సంవత్సర కాలంలో 56 వేల ఉద్యోగాలు కల్పించామన్నారు జీవన్ రెడ్డి. మూడేళ్ళలో 50వేల ఉద్యోగాలు భర్తీ చేసినం అని ప్రచారం చేసుకున్నారని, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు. 2008 డీఎస్సీ కోర్టు ఉత్తర్వులు వచ్చిన గత ప్రభుత్వం అమలు చేయలేదని, ఉద్యోగాల ఖాళీల భర్తీ కి అనుగుణంగా ఉద్యోగాలు భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించామన్నారు జీవన్ రెడ్డి. అంతేకాకుండా.. స్వయం ఉపాధి తో పాటు ఉద్యోగాల కల్పనలో భాగంగా ఉద్యోగాల నైవుణ్య పెంవు కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ప్రశ్నించే గొంతుగ మారిన. పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తారని నరేందర్ రెడ్డి అవవకాశం కల్పించారు. నరేందర్ రెడ్డి గెలువు కోసం అందరూ కృషి చేయాలి.

నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ హైకమాండ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బలపరిచిన నరేందర్ రెడ్డి గెలువు కోసం సమష్టిగా కృషి చేయాలి. యువతను ఆదుకునేందుకు నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నిరుద్యోగులకు ఇచ్చిన మాట మరిచింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 56 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినం. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియామక ఉత్తర్వులు అందజేశారు.

గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనం ఇవ్వడంలో జాప్యం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటో తారీఖు నాడు వేతనాలు ఇస్తున్నాం. పట్టభద్రులు రాజకీయాలకు అతీతంగా జీవన్ రెడ్డి నీ గెలిపించారు అని గుర్తు చేశారు. బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టి, పట్టభద్రుల పక్షాన నిలిచారు. జీవన్ రెడ్డి స్థానంలో నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించిన నేపథ్యంలో కరీంనగర్ ముద్దు బిడ్డ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు

AU SMALL FINANCE BANK

**Registered Office:**19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
**www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **04 MAR 2025** between **11:00 AM – 3:00 PM** (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

**ACHAMPET** - 24660001209688 24660001229290 24660001234290 24660001248194 24660001510671 | **ARMOOR** - 24660001176248 24660001177486 24660001217003 24660001224039 24660001225397 24660001233432 24660001260080 24660001859854 | **BANSWADA** - 23660002073416 24660001191519 | **BHUPALPALLY** - 24660001182316 24660001206364 24660001219509 24660001229260 24660001252165 24660001264413 24660001273975 24660001274224 24660001275292 | **BODHAN** - 24660001190811 24660001195342 24660001207502 24660001209478 24660001210655 24660001244331 24660001255280 24660001261008 24660001262826 24660001266969 24660001274834 | **CHOUTUPPAL** - 24660001209888 24660001222443 24660001222483 24660001234260 24660001240578 24660001265881 24660001269804 | **GADWAL** - 24660001831456 | **GAJWEL** - 24660001193025 24660001202531 24660001212312 24660001218761 24660001258454 24660001269774 24660001271499 | **GHANPUR** - 24660001171327 24660001175600 24660001199854 24660001228462 24660001246547 24660001259273 24660001271739 | **HANAMKONDA - WARANGAL** - 24660001172275 24660001181008 24660001185781 24660001193515 24660001199944 24660001218951 24660001225707 24660001248794 24660001251237 24660001257616 24660001273675 24660001622930 24660001794984 24660001807853 24660001850910 | **HUSNABAD** - 24660001172265 24660001179483 24660001226425 24660001233992 24660001245029 24660001246657 24660001260730 24660001261978 24660001266249 24660001273135 24660001294835 24660001317204 24660001617810 24660001660597 | **HUZURABAD** - 24660001158483 24660001173364 24660001181168 24660001182696 24660001191119 24660001191199 24660001192237 24660001194834 24660001200754 24660001204437 24660001204607 24660001214978 24660001215036 24660001232184 24660001245219 24660001254132 24660001257856 24660001258944 24660001260270 24660001263944 24660001266269 24660001531261 24660001587564 24660001799655 24660002531534 | **JAGTIAL** - 24660001175940 24660001208630 24660001210715 24660001222623 24660001234980 24660001253014 24660001255690 24660001258624 24660001262896 24660001274894 24660001536472 24660001538418 | **JANGAON** - 24660001194104 24660001196920 24660001201463 24660001205095 24660001209278 | **JOGIPET** - 24660001160888 24660001163753 24660001229000 24660001244131 | **KAMAREDDY** - 24660001158643 24660001194544 24660001260440 24660001266329 24660001272437 24660001315808 | **KARIMNAGAR** - 24660001220386 24660001246437 | **KHAMMAM** - 24660001180230 24660001200974 24660001239551 | **KODAD** - 24660001162834 24660001179733 24660001183464 24660001219199 24660001230637 24660001239931 24660001264703 24660001267777 | **KONDAMALLEPALLI** - 24660001162014 24660001193495 24660001217853 24660001272547 | **KORUTLA** - 24660001177496 24660001178504 24660001180580 24660001187127 24660001208920 24660001214988 24660001215156 24660001244351 24660001260910 24660001272957 | **KOTHAGUDEM** - 24660001176778 24660001202081 24660001234750 24660001237794 24660001239541 24660001261968 24660001762265 | **MADHIRA** - 24660001171967 24660001175500 24660001242774 24660001243993 24660001251067 24660001255650 | **MAHABUBABAD** - 24660001166427 24660001170819 24660001171187 24660001194124 24660001196430 24660001220666 24660001223321 24660001226065 24660001228752 24660001235818 24660001243793 24660001249112 24660001251137 24660001251657 24660001262916 24660001264853 24660001269764 24660001275052 24660001436880 | **MANTHANI** - 24660001206994 24660001233352 24660001258334 24660001274304 24660001815277 | **MANUGURU** - 24660001188065 24660001246667 | **MEDAK** - 24660001175580 | **MIRIYALGUDA** - 24660001166957 24660001169092 24660001175390 24660001192867 24660001208350 24660001208430 24660001221114 24660001221244 24660001225877 24660001227564 24660001233892 24660001236696 24660001246237 24660001256588 24660001270871 24660001377440 24660001427337 24660001766898 24660001850320 | **MOTHKUR** - 24660001238153 | **NAGARKURNOOL** - 24660001186129 24660001191169 24660001194784 24660001203769 24660001247375 24660001261068 24660001266149 24660001805926 | **NALGONDA** - 24660001255890 | **NARAYANAPET** - 24660001209498 24660001217773 24660001225997 24660001271519 24660001338274 24660001479178 24660001826036 | **NARAYANKHED** - 24660001212372 24660001229250 | **NARSAMPET** - 24660001163503 24660001174472 24660001182816 24660001183584 24660001184943 24660001201523 24660001210835 24660001222653 24660001232074 24660001232974 24660001243523 24660001272607 24660001274474 24660001310617 24660001416858 24660001655167 24660001709607 | **NIZAMABAD** - 24660001199174 24660001264733 | **PARKAL** - 24660001171657 24660001171717 24660001185751 24660001186669 24660001196140 24660001198476 24660001204527 24660001205855 24660001214648 24660001215266 24660001215366 24660001220686 24660001226095 24660001227374 24660001228942 24660001231885 24660001243783 24660001246977 24660001249892 24660001253094 24660001253764 24660001258694 24660001263314 24660001270491 24660001329432 | **PEDDAPALLE** - 24660001164791 24660001175780 24660001176258 24660001204617 24660001205665 24660001208320 24660001215746 24660001221214 24660001247655 | **RAMAYAMPET** - 24660001257256 24660001940411 | **SANGAREDDY** - 24660001200584 24660001243513 | **SATHUPALLI** - 24660001164561 24660001190571 24660001272097 | **SHADNAGAR** - 24660001219519 | **SIDDIPET** - 24660000524352 24660001166497 24660001243023 24660001254432 24660001256388 24660001260000 24660001263324 24660001269394 24660001271419 24660001274924 24660001276560 24660001610013 24660001794274 | **SURYAPET** - 24660001245379 24660001250949 | **THORRUR** - 24660001163483 24660001164211 24660001164591 24660001170499 24660001192917 24660001200104 24660001237694 24660001274614 | **VANASTHALIPURAM** - 24660001165419 24660001169322 24660001250849 24660001265751 | **VEMULAWADA** - 24660001158303 24660001160438 24660001168144 24660001169032 24660001171107 24660001182716 24660001194614 24660001203219 24660001212612 24660001225197 24660001226035 24660001232784 24660001362628 24660001381512 24660001596137 24660001767926 | **VIKARABAD** - 24660001260980 24660001266289 24660001300936 | **WANAPARTHY** - 24660001178714 24660001185261 24660001268675 | **WARANGAL - HANAMKONDA** - 24660001193005 | **YADADRI-BHONGIR** - 24660001186709 24660001201603 24660001211344 24660001212872 24660001255100 | **ZAHEERABAD** - 24660001209758 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
**Manager**
**AU Small Finance Bank Limited**

సూర్య
హైదరాబాద్
బుధవారం
26 ఫిబ్రవరి 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

హైదరాబాద్ లోని ప్రగతిభవన్, విశాఖపట్నం లోని రుషి కొండ ప్యాలస్ , డిల్లీ లోని శీష్ మహల్ లు ఇటీవల దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రగతి భవన్ ను తెలంగాణా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, రుషికొండ ప్యాలస్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి లు వారి హయాంలో నిర్మించగా శీష్ మహల్ ఆదునీ కరణకు డిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన హయాంలో శ్రీకారం చుట్టారు. అత్యాధునిక వసతులతో కూడిన ఈ మూడు భవనాలు ఎంత ప్రాచుర్యం పొందాయో, అంతకు రెట్టింపు స్థాయిలో విమర్శలు పాలు కావడం గమనార్హం. ప్రగతి భవన్, శీష్ మహల్ లు అప్పటి తెలంగాణా,డిల్లీ రాష్ట్రాల ముఖ్యమంత్రులైన కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు, అరవింద్ కేజ్రీవాల్ ల రాజకీయ జీవితాలు అదహ్ పాతాళానికి వెళ్ళేటట్లు చేశాయి. ప్రగతి భవన్, శీష్ మహల్ నిర్మాణాలు తెలంగాణా రాష్ట్రంలో 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో, డిల్లీలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో స్థానిక ప్రతిపక్ష పార్టీలకు అస్త్రాలుగా మారాయి. పలితంగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, అరవింద్ కేజ్రీవాల్ లు ఆ ఎన్నికల లో పరాజయం పాలయ్యారు. రుషికొండ ప్యాలస్ నిర్మాణాలపై ఆసమయంలో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. ఆ విమర్శలను ఏమాత్రం పట్టించుకోకుండా జగన్ మోహన్ రెడ్డి రుషి కొండ లో ప్యాలస్ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగింది. ఆ ప్యాలస్ నిర్మాణపు ఫోటోలు అప్పట్లో బయటకు రాకుండా జగన్ మోహన్ రెడ్డి జాగ్రత్తగా వ్యవహరించారు. 2024 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి అధికారం కోల్పోయి కూటమి అధికారంలోకి వచ్చాక టిడిపి నేతలు రుషికొండ లో నిర్మించిన భవనాల ఫోటోలు బయట పెట్టారు. ఆ విలాసవంతమైన భవన నిర్మాణపు ఫోటోలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలతో పాటూ యావత్తు దేశ ప్రజలను షాక్ కు గురిచేసింది. ఆ ఫోటోలు 2024 ఎన్నికల ముందు బయటకు వచ్చి ఉంటే జగన్ మోహన్ రెడ్డికి ఆ ఎన్నికల్లో లభించిన

## మొన్న ప్రగతిభవన్- నిన్న రుషి కొండ ప్యాలస్- నేడు శీష్ మహల్

స్థానాలలో మరికొన్ని తగ్గడంతో పాటూ ఓటింగ్ శాతం కూడా గణనీయంగా తగ్గి ఉండేదని కచ్చితంగా చెప్పవచ్చు. తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో ఉన్న ఐ.ఏ.యస్ మరియు ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారుల నివాస గృహాలను నేలమట్టం చేసి ఆస్థానంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రగతిభవన్ నిర్మించారు. కెసిఆర్ అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ప్రగతిభవన్ నిర్మాణానికి సుమారు 150 కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లు అప్పట్లో వార్తలు బలంగా షికారు చేశాయి. ప్రగతిభవన్ ను తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక నివాస గృహంగా మరియు సి.యం క్యాంప్ ఆఫీసుగా ప్రకటించి అక్కడనుంచే కెసిఆర్ పాలనా వ్యవహారాలు మొత్తం చూసుకునే వారు. ఆసమయంలో కెసిఆర్ ఒక్కరోజు కూడా రాష్ట్ర సచివాలయానికి వెళ్ళిన దాఖలాలు లేవు. ప్రగతిభవన్ లోకి కేవలం ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు, ప్రముఖులకు మాత్రమే ప్రవేశం ఉండేది. సామాన్య ప్రజలకు, బి.ఆర్.యస్ లేదా కెసిఆర్ కు వ్యతిరేఖంగా మాట్లాడిన వారికి ప్రగతిభవన్ లో ప్రవేశానికి అనుమతి లభించేది కాదు. ఈ పరిణామాలన్నీ కెసిఆర్ లో అంతర్గతంగా దాగి ఉన్న నియంతృత్వ పోకడలకు నిదర్శనాలుగా ప్రజలు భావించేటట్లు చేశాయి. అదేవిధంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఈ అంశాలను తమ ప్రచార అస్త్రాలుగా చేసుకుని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతిభవన్ ఘడీలు బద్ధలు కొట్టి సామాన్య ప్రజలకు అందులోకి ప్రవేశం కల్పిస్తామని ప్రచారం చేసి 2023 ఎన్నికల్లో కెసిఆర్ పార్టీని ఓడించింది.అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తాను చెప్పినట్లుగానే ప్రగతిభవన్ ను ప్రజాభవన్ గా మార్చి సామాన్య ప్రజలు సులభంగా లోపలికి ప్రవేశించేందుకు ముందు ఉన్న గేట్లు తొలగించి అందులో ప్రజావాణి కార్యాలయాన్ని నెలకొల్పారు. అదే ప్రగతిభవన్ లో గతంలో కెసిఆర్ నివా సం ఉన్న బంగ్లాలో ప్రస్తుతం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నివాసం ఉంటున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో డిల్లీ లోని ఫ్లాగ్ స్టాఫ్ రోడ్డు, సివిల్ లైన్స్ లో ఉన్న ఆరు నెంబరు బంగ్లాను తన అధికారిక నివాసంగా ఉపయోగించారు. అసమయంలో ఆ బంగ్లాను అత్యాదునిక వసుతులతో కేజ్రీవాల్ ఆదునీకరించారు. దీనికి సుమారు 80 కోట్ల రూపాయలకు పైగా కేజ్రీవాల్ ఖర్చు చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ పరిణామమే కేజ్రీవాల్ పాలిట శాపంగా మారి బిజెపికి వరంగా మారింది. సకల సౌకర్యాలతో ఆదునీకరించిన ఈ బంగ్లాను అయిదు నక్షత్రాల వసతులతో కూడిన అద్దాలమేడ(శీష్ మహల్) గా ప్రధాని నరేంద్రమోడీ అభివర్ణిస్తూ కేజ్రీవాల్ పై విమర్శనాస్త్రాలు సందించారు. లిక్కర్ స్కామ్ కూడా దీనికి తోడు కావడంతో బిజెపి దాటికి ఆప్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. పర్యవసా నంగా డిల్లీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆప్ పార్టీతో పాటూ స్వయంగా దాని అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పొందారు. ఆప్ అధికారాన్ని కోల్పోయాక కేజ్రీవాల్ కోట్లాది రూపాయలు వెచ్చించి ఆదునీకరించిన గత ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన శీష్ మహల్ ను దానిపై తలెత్తిన వివాదాల నేపధ్యంలో కొత్త ముఖ్యమంత్రి ఉపయోగిం చుకునే పరిస్థితి కనిపించడంలేదు. వై.యస్.జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో రుషి కొండ పై ప్రపంచ కుభేరులు ఏర్పరచుకునే అత్యాధునిక వసతులతో కూడిన రాజసౌధాలను నిర్మించారు. ఈ నిర్మాణాలకు 500 కోట్ల రూపాయాలకు పైగా జగన్ మోహన్ రెడ్డి ఖర్చు చేసినట్లు విపక్ష పార్టీలు చెపుతున్నాయి. అదే విధంగా ఈ భవనాల నిర్మాణంలో జాతీయ పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల పరిరక్షణ సంస్థ నియమా లను స్వయంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉల్లంగిచ్చినట్లు తెలుస్తోంది. వై.సి.పి వర్గాలు స్పష్టం చేయక పోయినా ముఖ్యమంత్రి అధికారిక నివాసము,క్యాంప్ ఆఫీసు ఉపయోగం కొరకే రుషికొండ పై ఈ ఇంద్రభవనాలను అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్మించినట్లు ప్రజలు బలంగా భావిస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి రాజకీయాలలో ఉన్నంత వరకు రుషికొండ ప్యాలస్ నిర్మాణాలు విపక్ష పార్టీలకు రాజకీయ విమర్శనాస్త్రాలుగా ఉపయోగపడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. జగన్ మోహన్ రెడ్డి అధికారం కోల్పోవడంతో వందల కోట్ల రూపాయలతో నిర్మించిన ఆ ప్రభుత్వ భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి.ఆ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో ప్రస్తుత కూటమి ప్రభుత్వ పెద్దలకు కూడా అర్ధం కావడం లేదు. ముఖ్యమంత్రులకు ప్రభుత్వ పరంగా స్థిరమైన అధికారిక నివాస గృహాలు, క్యాంప్ ఆఫీసులు కచ్చితంగా ఉండాలి. అభివృద్ధి చెందిన సాంకేతికకు అనుగుణంగా, వేగవంతమైన జీవన ప్రయాణానికి తగ్గట్టుగా ముఖ్యమంత్రులకు, వారి అధికారిక నివాస గృహాలకు తగిన వసతులు కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. దీనిని ఆసరా చేసుకుని బాత్ రూమ్ లు, బాత్ టబ్ లు, కమోడీటీ లు , బెడ్ రూమ్ లు, సోఫాలు, డైనింగ్ టేబుల్ లాంటివి మరియు కార్లు లాంటివి విలాసవంతంగా, దర్బారుగా ఉండేందుకు వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం ఏమాత్రం ప్రజా ఆమోదం కాదు. అదేసమయంలో ముఖ్యమంత్రుల అధికారిక నివాస గృహాలు కోట్లాది రూపాయల ప్రజల సొమ్ముతో ప్రభుత్వాలే నిర్మించతలచినప్పుడు ప్రభుత్వాలు కచ్చితంగా కొన్ని నియమాలు పాటించాలి. అవసరమైన వసతులతో కూడిన ముఖ్యమంత్రుల నివాస గృహాలు ఎక్కడ నిర్మించ తలాచారు ? వాటి నిర్మాణాలకు ఎంత ఖర్చు అవుతుంది ? అనే విషయాలపై నిర్దిష్ట నమూనాతో శాసనసభల్లో, క్యాబినెట్ సమావేశాల్లో చర్చించి అందరి ఆమోదం తో పాలకులు నిర్ణయం తీసుకోవాలి. అదేవిధంగా ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కనుక ముఖ్యమంత్రుల అధికారిక నివాస గృహాలు కూడా ప్రజలకు అవసరమైనప్పుడు అందుబాటులో ఉండేవిధంగా నిర్మించాలి. ఇటువంటి కనీస నియమాలు పాటించకుండా, దూరదృష్టి లోపంతో, తామే శాశ్వత ముఖ్యమంత్రులు అన్నట్లుగా విషయ పరిజ్ఞానం, చారిత్రక నేపధ్యము అధికంగా ఉన్న తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, డిల్లీ రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, అరవింద్ కేజ్రీవాల్ లు వారి హయాంలో ప్రగతిభవన్, రుషికొండ ప్యాలస్, శీష్ మహల్ లకు వందల కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చించడం శోచనీయం. అభివృద్ధి, సంక్షేమం ఎంత బాగా చేసినా ప్రజలతో సత్సంబంధాలు నడపకుండా, ప్రజా వ్యతిరేకనిర్ణయాలు తీసుకుంటూ ప్రజా జవాబుదారీ తనాన్ని విస్మరించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన ఎంత గొప్ప నాయకుడైనా సమయానుకూలంగా ప్రజాగ్రహానికి గురై రాజకీయంగా సమాధికాక తప్పదు అని ఈ పరిణామాలన్నీ స్పష్టం చేస్తున్నాయి.

# ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వైఎస్ఆర్‌సిపి

- గవర్నర్ ప్రసంగ పత్రాలను చించి విసిరేసిన వైనం
- గతంలో టిడిపి పోడియం వైపు వస్తే మార్షల్స్తో గెంటివేయించిన జగన్ సర్కార్
- 11 సీట్లతో ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటూ సభలో నినాదాలు
- సంప్రదాయాలను కాదని హెూదా ఇస్తేనే సభకు వస్తాననటం సమంజసమా?

తేజస్వి
హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ లో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన సందర్భంలో గవర్నర్ గత ప్రభుత్వం కాలంలో ప్రజలు ఎదుర్కున్న ఇబ్బందులను,ఽఇప్పటి ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతి గురించి ప్రసంగిస్తూ ఉండగానే జగన్ తన పార్టీ సభ్యులతో సహా వాక్ అవుట్ చేసారు. అనర్హత వేటు తప్పించుకునేందుకే ఇప్పుడు వచ్చారన్న విమర్శల మధ్య జగన్ రెడ్డి ఈ తరహా ప్రవర్తన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు కీలక పరిణామంగా నిలిచింది. ఈ సంఘటన రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కేవలం 11 సీట్లకు పరిమితమైంది. ప్రధాన ప్రతిపక్ష హెూదా కోసం వైసీపీ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అసెంబ్లీలో తమకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని, తమ సమస్యలను వినిపించేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ, జగన్ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించారు. జగన్ అసెంబ్లీ బహిష్కరణపై అధికార పార్టీ నేతలు, మంత్రులు తీవ్ర విమర్శలు చేశారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, సుభాష్ చంద్రబోస్ తదితరులు జగన్పై విమర్శలు గుప్పించారు. వైసీపీ నేతలు అనుచితంగా వ్యవహరిస్తున్నారని, ప్రజాస్వామ్య విలువలను కించపరిచేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

సామాజిక మాధ్యమాల్లో కూడా ఈ సంఘటనపై విస్తృత చర్చ జరిగింది. వైసీపీ, టీడీపీ కార్యకర్తలు పరస్పరం విమర్శలు చేసుకున్నారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతున్నారనే ఆరోపణలతో ఇరు పార్టీల కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి.

వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ, తమ పార్టీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు లేఖ పంపింది. అయితే, 175 అసెంబ్లీ స్థానాలలో కనీసం 10% స్థానాలు (అంటే 18 సీట్లు) లేనిపక్షంలో ప్రతిపక్ష హెూదా ఇవ్వడం సాధ్యపడదని స్పీకర్ తేల్చి చెప్పారు. ఈ పరిస్థితిని సవాలు చేస్తూ వైసీపీ న్యాయపోరాటాన్ని కొనసాగిస్తోంది.

2019లో అసెంబ్లీలో జగన్ మాట్లాడుతూ, టీడీపీకి 23 సీట్లు ఉన్నప్పటికీ, ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారితే ప్రతిపక్ష హెూదా కోల్పోతారని వ్యాఖ్యానించారు. కానీ ఇప్పుడు వైసీపీ 11 స్థానాలకు



పరిమితం కావడంతో, గతంలో చేసిన వ్యాఖ్యలకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష హెూదా కోసం ప్రయత్నించడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మాట్లాడుతూ, ప్రజలు వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని స్పష్టం చేశారు. న్యాయపరంగా చూస్తే, అసెంబ్లీలో కనీస స్థాయికి తగ్గ సీట్లున్న పార్టీకి అధికార ప్రతిపక్ష హెూదా ఇవ్వడం సాధ్యపడదని అన్నారు. జగన్ తన నేరాలు, అక్రమాలు మర్చిపోయి, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని సూచించారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఈ విషయంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారు కాబట్టి, ప్రజాస్వామ్య విలువలను గౌరవించి, ఆ నిర్ణయాన్ని స్వీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిపక్ష హెూదా అనేది చట్టపరంగా నియమిత ప్రమాణాల ప్రకారం ఇవ్వబడతుందని, అలాంటి పరిస్థితుల్లో చట్ట బద్ధంగా అర్హత లేని పార్టీకి దీన్ని కల్పించడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారొచ్చని ఆయన హెచ్చరించారు. "జగన్ మోహన్ రెడ్డి గతంలో టీడీపీ ప్రతిపక్ష హెూదా కోల్పోవాలని వాదించారు. ఇప్పుడు అదే పరిస్థితి తన పార్టీకి వచ్చినప్పుడు, విభిన్నంగా స్పందించడం ఆయన ద్వంద్వ ధోరణిని స్పష్టంగా తెలియజేస్తోంది." ప్రజలు తమ తీర్పుతో ప్రభుత్వాన్ని మార్చినప్పుడు, అది ప్రజాస్వామ్య వ్యవస్థకు అద్దంపట్టే విధంగా ఉండాలని పవన్ పేర్కొన్నారు.

ఈ వివాదాన్ని వైసీపీ న్యాయపరంగా ఎదుర్కోవాలని నిర్ణయించింది. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, గతంలో 10% సీట్లు లేకపోయినా ప్రతిపక్ష హెూదా ఇచ్చిన సందర్భాలను ప్రస్తావించింది. అయితే, ప్రభుత్వ న్యాయవాదులు ఈ వాదనను తిప్పికొట్టారు. హైకోర్టు ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం అసెంబ్లీ కార్యదర్శికి, స్పీకర్ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది.

ప్రతిపక్ష హెూదా కోసం వైసీపీ చేసే ప్రయత్నాలు రాజ్యాంగ వ్యతిరేకమా అన్న దానిపై కూడా చర్చ నడుస్తోంది. భారత రాజ్యాంగంలోని లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీలకు సంబంధించిన నియమాల ప్రకారం, ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు పొందేందుకు ఆ పార్టీకి మొత్తం సభ్యుల సంఖ్యలో కనీసం 10% సీట్లు ఉండాలి. ఈ నిబంధన ప్రకారం చూస్తే, వైసీపీకి 11 మాత్రమే ఉండటంతో, వారికి ఈ హెూదా లభించదని స్పష్టంగా తెలుస్తోంది.

ఈ నియమాన్ని తప్పించుకునేందుకు వైసీపీ చేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా పరిగణించవచ్చు. ఎందుకంటే, ప్రజలు ఇచ్చిన తీర్పును రాజకీయ వ్యూహాలతో మార్చేందుకు ప్రయత్నించడం రాజ్యాంగపరమైన నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటుంది. మరోవైపు, 2019లో టీడీపీకి 23 సీట్లు ఉన్నప్పుడు జగన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తిరగబడతాయని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. ఒక పార్టీకి అధికార ప్రతిపక్ష హెూదా దక్కాలంటే, అది కేవలం రాజకీయ ఇష్టానుసారం నిర్ణయించదగిన విషయం కాదు. దీనికి గల న్యాయపరమైన మూలాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా పొందేందుకు అవసరమైన క్వాలిఫికేషన్ లేకుండా వైసీపీ ఈ హెూదాను తీసుకోవాలనుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం.

ఈ వివాదం అటు రాజకీయంగా, ఇటు న్యాయపరంగా, పెద్ద చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగపరంగా అసెంబ్లీ స్పీకర్ సరైన నిర్ణయం తీసుకుంటే, ఇది దేశవ్యాప్తంగా కూడా ఒక ఉదాహరణగా నిలుస్తుంది. అయితే, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఈ వ్యవహారం ఎంత దూరం వెళ్తుందో చూడాలి.అసెంబ్లీలో సభ్యుల సంఖ్య ఆధారంగా ప్రతిపక్ష హెూదా నిర్ణయించాలా లేదా అన్నది రాజకీయం, చట్టపరంగా చర్చనీయాంశమైంది. గతంలో నాయకులు చేసిన వ్యాఖ్యలు, ప్రస్తుత రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయో చూడాల్సి ఉంది. ఈ వివాదం భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# రాజ్యం ఏదైనా ధనవంతులే పాలకులా?

- దళిత, మైనార్టీ, బహుజన వర్గాలు పాలితులుగా ఎన్నాళ్లు?
- ప్రజాస్వామ్యదేశంలో పెరుగుతున్న పెట్ఉబడిదారీ వ్యవస్థ
- రాజకీయాలలో సైతం పెట్టుబడులు పెట్టి లాభాల కోసం అర్రులు
- ప్రపంచ దేశాల అధ్యక్షులుగా బడా కోటీశ్వరులకే అందలం
- మనదేశంలోనూ రాజకీయ పార్టీల వెనుక బడా పారిశ్రామిక వేత్తల పెట్టుబడులు
- అంబేడ్కర్ కోరుకున్న సమసమాజ వ్యవస్థకు తిలోదకాలు

బి పుల్లెంల గణేష్
9553041549


నేటి ఆధునిక సమాజంలో ఏ దేశ చరిత్ర చూసిన ధనవంతులే పాలకవర్గంలో ఉంటున్నారు, నిరుపేదలు పాలితులుగానే ఉంటున్నారు. అది పెట్టుబడిదారీ వ్యవస్థతో కూడిన దేశమైన, ప్రజాస్వామ్య దేశమైన, కమ్యూనిస్టు భావాలు కలిగిన దేశమైన ఏ సిద్ధాంత విలువలతో ప్రభుత్వాలు నడిచిన ఆకరికి పాలకులుగా మాత్రం కోటీశ్వరులే తమ అధిపత్యాన్ని చూపిస్తున్నారని సమకాలిన రాజకీయ పరిస్థితులను బట్టి నిరూపణ కాబడుతుంది. మొన్నటికి మొన్న ప్రపంచానికి పెద్దన్నగా పేరుగాంచిన అమెరికా దేశ ఎన్నికలను చూస్తే ప్రతి అభ్యర్థి కూడా లక్షల కోట్ల ధనం ఉన్న వ్యక్తులే పోటీ చేశారు. అమెరికా నూతన అధ్యక్షుడైన డోనాల్డ్ ట్రంప్ కోట్ల ధనం ఉన్న బడా వ్యాపార వర్గం నుండి వచ్చిన వ్యక్తి కావడం గమనార్హం. ఇక అభివృద్ధిలో రెండో అతి పెద్ద దేశమైన చైనా పాలన వ్యవస్థని పరిశీలిస్తే చైనాలో కమ్యూనిజం సిద్ధాంతంతో పాలన ఉన్నప్పటికీ లక్షల కోట్లు ఉన్న జిన్ పింగ్ అధ్యక్షుడిగా ఉండి, చైనా పాలన వ్యవస్థ కొనసాగుతూ సామాన్యులు పాలితులుగా ఉంటున్నారు. ఇక మరో అతి పెద్ద కమ్యూనిస్టు దేశమైన రష్యాని తీసుకుంటే అక్కడ కూడా లక్షల కోట్లు ఉన్న వ్లాదిమిన్ పుతిన్ దేశ అధ్యక్షుడు ఎన్నో యేండ్లుగా తన ఆధిపత్యాన్ని చిప్పిస్తున్నాడు. ఇలా ఏ ఆధునిక దేశ రాజకీయాల్ని పరిశీలించిన అతి కటిక పేదరిక దేశమైన పాలకులు మాత్రం కోట్ల ధనం ఉన్న వ్యక్తులే ఆయా దేశ పాలన వ్యవస్థలో అధిపత్యన్ని చూపిస్తున్నారు. ఇక ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశ రాజ కీయాల్ని క్షుణ్ణంగా గమనిస్తే మనదేశంలో రెండు వైరుధ్యాలతో కూడిన పాలకులు చలమనవుతున్నారు. భారతీయ సామాజిక కుల వ్యవస్థ లో జనాభాలో అత్యల్ప శాతం ఉన్న అగ్రవర్ణ సమాజం నుండి కోటీశ్వరులుగా ఉన్న వ్యక్తులే పాలకులుగా అవుతున్నారు. తాజాగా జరిగిన ఢిల్లీ ఎన్నికల ప్రక్రియని గమనిస్తే పోటీ చేసిన అభ్యర్ధులంతా కోట్ల ధనం ఉన్న వారే కావడం గమనర్షం. అంతేకాకుండా ఢిల్లీ మంత్రి మండలిలో మొత్తం కోటీశ్వరులైన వ్యక్తులే ఉన్నారు. కానీ భారతదేశం ఏమో ఉన్నతమైన విలువలతో కూడిన అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన ప్రజాస్వామ్య గణతంత్ర దేశం. ప్రజాస్వామ్యం అనగా ఏంటి..? మాజీ అమెరికా అధ్యక్షుడు అబ్రహం లింకన్ ప్రకారం ప్రజల కొరకు ప్రజల చేత ప్రజలే ఎన్నుకునే వ్యవస్థని ప్రజాస్వామ్య దేశంగా భావిస్తారు. ఇక గణతంత్ర దేశం అనగా దేశ సమస్త సంపదలో రాజ్యంలో భూభాగంలో ప్రతి తలకి సమాన వాటా పంపిణీ చేసుకునే విలువలు కలిగిన రాజ్యాన్ని గణతంత్ర రాజ్యాంగా భావిస్తాము.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలో ఏ దేశానికి లేని అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రాసి మనకి అందించారు.కానీ దేశంలో తరతరాలుగా సామాజి కంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అత్యల్ప శాతం ఉన్న అగ్రవర్ణాల చేత దోపిడికి గురవుతున్న కటిక పేదలైన సామాన్యు లైన 90% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లే రాజ్య సింహాసనం మీద కూర్చోవలని పాలకులుగా నాయకులుగా కావాలని భారత రాజ్యాంగ ఆత్మ తెలుపుతుంది.

అందుకు నిదర్శనమే లక్షల కోట్ల ధనవంతులు అయినప్పటికీ కూడు గుడ్డ ఇల్లు లేని నిరుపేదలైన వారికి కూడా సరి సామానంగా ఓటు ఉంటది. అంటే కోటీశ్వరుడైన, నిరుపేద వ్యక్తి ఐన ఒక మనిషికి ఒకటే ఓటు, ఒకటే విలువ ఉంటది. కాబట్టి ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశంలో సామాన్యులు కూడా సింహాసనం మీద కూర్చోని రాజ్యపాలన చేయొచ్చనని అంబేద్కర్ రాజ్యాంగం తెలుపుతుంటే, అందుకు పూర్తి విరుద్ధంగా దేశాన్ని పాలిస్తున్న ఏ పార్టీ వ్యక్తులైన లక్షల కోట్లు ఉన్న భూస్వామ్య పెట్టుబడిదారి ఆధిపత్య భావజాలాన్ని సమర్థించే వారే నాయకులుగా పాలకులుగా అవుతున్నారు. మరి అంబేద్కర్ భారత రాజ్యాంగం ఏమో సామాన్యులే సింహాసనం మీద కూర్చొని పాలించాలని చెప్తుంటే అందుకు పూర్తి వ్యతిరేకంగా లక్షల కోట్లు ఉన్న భూస్వామ్య పెట్టుబడిదారీ ఆధిపత్య భావజాలం ఉన్న వ్యక్తి పాలకుడు ఐతే నిరుపేదలైన సామాన్యులైన తరతరాలుగా దోపిడీకి గురవుతున్న అత్యధిక శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ల మేలు కోరుతాడా..? 100% కోటీశ్వరుడైన పాలకుడు సామాన్యుల జీవితాలని గొప్పగా తీర్చిదిద్దకపోగా అదే సామాన్యులకి మౌలిక సదుపాయాలు ఐన విద్య వైద్యం ఉపాధి ఇల్లు భూమి దొరకకుండా నిరుపేదల్ని మరింత పేదరికంలోకి నెట్టివేసేలా ప్రణాళికలు రచిస్తాడు. ఎందుకనగా పెట్టుబడి దారి భూస్వామ్య అధిపత్య భావాలని సమర్థించే అమలు చేసే వ్యక్తి సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివర్తనకి బద్ధ వ్యతిరేకిగా ఉంటాడు కాబట్టి, నిరుపేదల జీవితాలు అభివృద్ధి పరచడంలో నిబద్ధతని మానవత్వాన్ని చూపించలేడు. ఎందుకంటే లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి తాను ఖర్చు చేసిన లక్షల కోట్లు ఏ విధంగా తిరిగి సంపాదించుకొని తన వ్యాపార సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి ప్రణాళికలు పథకాలు రచిస్తాడు కానీ నిరుపేదలని సింహాసనం మీద కూర్చోబెట్టడానికి ప్రణాళికలు రచించాడు కదా..! నిరుపేదలని సింహాసనం మీద కూర్చోబెట్టే వ్యక్తి ఐతే భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య, గణతంత్ర భావలకి వ్యతిరేకంగా ఎన్నికల్లోనే పోటీ చేయడు కదా..! భారతదేశం లో వర్గ బేధం కన్న అన్ని తారతమ్యాలని అత్యధికంగా ప్రభావితం చేసేది మొదటి సామాజిక రుగ్మత మాత్రం కులం అనేది జగమెరిగిన సత్యం. మరి భారతదేశంలో రాజ్యం సంపద భూమి సమస్త రంగాల్లో ఆధిపత్యం ఎవరిది ఉన్నది అనేది క్షుణ్ణంగా పరిశీలిస్తే, ఎవరు అవునన్నా కాదన్నా లక్షల కోట్లు ఉన్న భూస్వామ్య పెట్టుబడిదారి ఆదిపత్య భావజాలం ఉన్న అగ్రవర్ణాలదే అనేది అనేక సర్వేల ప్రకారం నిరుపితమవుతుంది. భారతదేశంలో రాష్ట్ర, కేంద్ర ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులని పరిశీలిస్తే మెజార్టీగా 99% లక్షల కోట్లు ఉన్న అగ్రవర్ణాలే ఆయా రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తూ గెలుస్తున్నారు. ఏదో అంబేద్కర్ భారత రాజ్యాంగ పుణ్యమా ఎస్సీ ఎస్టీ లకి రాజకీయ రిజర్వేషన్లు ఉండబట్టి కొందరు నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ వ్యక్తులు ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలువ గలుగుతున్నారు. ఇక సామాన్యులైన నిరుపేదలలైన ఓబీసీ లు భారతీయ సమాజంలో దాదాపు 60% ఉన్నప్పటికీ రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం మూలంగా వారి జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో తగిన వాటాని పొందలేకపోతున్నారు. ఒక విధంగా ఓబీసీ లకి రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం మూలంగా వారి వాటాన్ని లక్షల కోట్లు ఉన్న అగ్రవర్ణ భూస్వామ్య పెట్టుబడిదారులైన వ్యక్తులే ఓబీసీ లు పోటీ చేయాల్సిన స్థానంలో ఎన్నికల్లో పాల్గొని గెలుస్తున్నారు. స్వాతంత్ర పోరాటం ముందు నుండి తమిళనాడు రాష్ట్రంలో పెరియార్ ఆత్మ గౌరవ,ద్రావిడ పోరాట ఫలితంగా అన్నదురై, కరుణానిధి వారి కొడుకు స్టాలిన్ నాయకత్వం లో ఓబీసీలు సామాజికంగా రాజకీయంగా సాంస్కృతికంగా చైతన్యం కలిగి ఉండడం మూలంగా నేడు తమిళనాడులో ఓబీసీ లు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ తమ ప్రభావాన్ని చూపించగలుగుతున్నారు. అదేవిధంగా కేరళలో నారాయణ గురువు సమానత్వ సామాజిక రాజకీయ సాంస్కృతిక పోరాటం మూలంగా అక్కడ గౌడ కులస్తులు, దళితులు లక్షల కోట్లు ఉన్న అగ్రవర్ణాలకు అభిముఖంగా రాజకీయాల్ని ప్రభావితం చేయగలుగుతున్నారు. ఇక కర్ణాటకలో బసవేశ్వరుడి సమానత్వ సామాజిక సాంస్కృతిక పోరాట ఫలితంగా బసవేశ్వరుడిని ఆరాధించే లింగాయత్ కులస్తులు మరియు గొల్ల కురుమలు కర్ణాటక రాజకీ యాల్లో తమ ప్రభావాన్ని చూపిస్తున్నారు.

మహారాష్ట్ర విషయానికి వస్తే సాహు మహారాజ్, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సామాజిక రాజకీయ సాంస్కృతిక పోరాట ఫలితంగా మహారాష్ట్రలోని దళితులు, ఓబీసీ లు రాజకీయాల్లో చైతన్యలుగా ఉండి తమ ప్రభావాన్ని చూపించగలుగుతున్నారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్, బీహార్ లో కాన్షీరాం, మూలయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ యాదవ్ చేసిన సామాజిక రాజకీయ సాంస్కృతిక పోరాట ఫలితంగా నేడు దళిత కులానికి చెందిన మాయావతి, యాదవ కులానికి చెందిన అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్ ఆయా రాష్ట్ర మరియు దేశ రాజకీయాల్లో తమ ప్రభావన్ని చూపించగలు గుతున్నారు.అంతిమంగా ఇక్కడ ఏమి అర్థమవుతున్నది అంటే కొందరు మహనీయుల త్యాగాల పోరాట ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో దళితులు ఓబీసీలు, రాజకీయాల్లో కొద్దిపాటి ప్రభావం చూపిస్తే మెజార్టీగా అనేక రాష్ట్రాల్లో కేంద్ర పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ ప్రభావం చూపించేది మాత్రం బడా భూస్వాములైన పెట్టుబడిదారులైన ఆధిపత్య భావజాలన్ని సమర్థిస్తూ అమలు చేసే అగ్రవర్ణాలే ఎక్కువ రాష్టల్లో, కేంద్ర పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావాన్ని చూపిస్తూరాని నిరూపణ అవుతున్నది.

కానీ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాసింది మాత్రం తరతరాలుగా సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా వెనుకబాటుకి గురవుతున్న 90% బీసీ ఎస్సీ ఎస్టీ లను ఆయా రాష్ట్ర మరియు కేంద్ర పాలన వ్యవస్థలో నాయకులుగా చేయడానికి కానీ నేడు భారత రాజ్యాంగాన్ని ఎన్నికల ప్రక్రియని తమకి అనుకూలంగా మార్చుకొని లక్షల కోట్లు ఉన్న భూస్వామ్య పెట్టుబడిదారి అగ్రవర్ణ నాయకులే పాలకులుగా చెలమని అవుతున్నారు. ఇక్కడ అంతిమంగా నష్టపోతున్నది 90% బీసీ ఎస్సీ ఎస్టీలు మాత్రమే ఎందుకంటే నేటి



ఆధునిక సమాజంలో కూడా స్వాతంత్ర అనంతరం భారతదేశంలో అగ్రవర్ణ పాలకుల స్వార్థ అసమర్థ పాలన మూలంగా సామాన్యులు నిరుపేదలైన బీసీ ఎస్సీ ఎస్టీలకు నేటికి కూడా సమృద్ధిగా మౌలిక సదుపాయాలైన విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి సంపూర్ణంగా దొరకకపోవడం మూలంగా దేశ పాలన వ్యవస్థలో సంపదలో భూభాగంలో సమస్త రంగాల్లో 90% వాటాన్ని 10% ఉన్న అగ్రవర్ణాలే అనుభవిస్తున్నారు. 10% సంపాద రాజ్య అధికారాన్ని భూభాగాన్ని 90% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు పొందుతున్నారని అనేక సర్వేల ప్రకారం నిరూపితమైనది.కానీ నైతికంగా మానవత్వంగా ఆలోచిస్తే ప్రేమ ఆప్యాయత జాలి కరుణ ఎవరికి ఎక్కువగా ఉంటది సమాజంలో అత్యంత వెనుకబటుకి గురవుతున్న వ్యక్తులకే ఉంటది. కష్టాలు పడే వారికె కన్నీటి విలువ తెలుస్తుంది ,లక్షల కోట్లు ఉన్న ధనవంతులకి కష్టాలు కన్నీళ్ళ విలువ తెలియదు.కాబట్టి నైతిక విలువలు మానవత్వం ధనవంతులకి పాటించారు. మరి దేశంలో 90% సంపద 10% ఉన్న అగ్రవర్ణాల ఆధీనంలో ఉంటే, 10% సంపద 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల చేతుల్లో ఉన్నది కాబట్టి లక్షల కోట్లు ఉన్న అగ్రవర్ణ నాయకులు అన్ని రాష్ట్ర అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తూ గెలుస్తున్నప్పుడు నిరుపేదలైన బీసీ ఎస్సీ ఎస్టీల అభివృద్ధిని గెలిచిన అగ్రవర్ణ నాయకులు కోరుకుంటారా అస్సలు కోరుకోరు. ఎందుకంటే వారికి కావాల్సింది కూడా సామాన్యులు నిరుపేదలైన బీసీ ఎస్సీ ఎస్టీలు ఎప్పుడు ఓట్లు అమ్ముకోవడం మూలంగానే ఓటు బలం లేని అగ్రవర్ణాలు ధన బలంతో ఓటు బలమున్న బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లు కొనుగోలు చేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత అదే అగ్రవర్ణ నాయకులు ఓట్లు కొనుగోలు చేసిన 90% బీసీ ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి వ్యతిరేకంగానే తమ ప్రణాళికలు రచిస్తారు. ఎందుకంటే నిరుపేదలైన బీసీ ఎస్సీ ఎస్టీలు ఎల్లప్పుడు ఓట్లు అమ్ముకుంటేనే కోటీశ్వరులైన అగ్రవర్ణ నాయకులు రాజ్యాధికారంలో తమ అధిపత్యాన్ని చూపిస్తూ దేశ సంపదని భూభాగాన్ని సమస్త రంగాలని తమ ఆధీనంలో పెట్టుకోగలుగుతారు.నేడు అదే భారతదేశ రాజకీయాల్లో నిరూపణ కాబడుతున్నది.నేడు అగ్రవర్ణ పాలకులు అవలంబించే స్వార్థ విధానాల మూలంగా అనివార్యంగా ఇష్టం ఉన్నా లేకున్నా మెజార్టీ ప్రజలైన ఓటు బలమున్న బీసీ ఎస్సీ ఎస్టీలు తమ ఓట్లు అమ్ముకొని అగ్రవర్ణ పాలకులని సింహాసనం మీద కూర్చో పెడుతున్నారు.

కానీ భారతదేశంలో సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివం-ర్తనను కోసం కోటీశ్వరులైన భూస్వాములైన పెట్టుబడిదారి వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయొద్దని సామాన్యులు నిరుపేదలే సింహాసనం పై కూర్చొని భారతదేశ పాలన వ్యవస్థలో భాగస్వామ్యం కావాలని పార్లమెంట్ ద్వారా చట్టాలు తీసుక వస్తే మాత్రం, దేశ చరిత్రలో గొప్ప సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక విప్లవమే సంభవిస్తాది. కానీ అలాంటి విప్లవాన్ని నేటి ఆధునిక భారతీయ సమాజంలో చూడగలమా అస్సలు చూడలేము, లక్షల కోట్లు ఉన్న భూస్వామ్య పెట్టుబడిదారి ఆధిపత్య అసమానత భావజాలాన్ని సమర్థిస్తూ అమలు చేసే అగ్రవర్ణ నాయకులు నిరుపేదలైన 90% బీసీ ఎస్సీ ఎస్టీలే సమాజంలో నాయకత్వంలో ముందు ఉండాలనే చట్టాలు తీసుకురాలేరు. కానీ అంతిమంగా మహనీయులు అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం తరతరాలుగా పేదరికన్ని అనుభవిస్తున్న ప్రేమ కరుణ జాలి నైతిక విలువలు మానవత్వం ఉన్న 90% బీసీ ఎస్సీ ఎస్టీలు దేశ పాలన వ్యవస్థలో మెజార్టీ శాతాన్ని పాలుపంచుకొన్నప్పుడే దేశంలో సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక విప్లవం వచ్చేలా అత్యున్నత చట్టాలు రాగలవు తద్వారా మాత్రమే సామాజిక పరివర్తన సాధ్యమవుతుంది. అప్పుడే దేశంలో సామాజిక అసమానతలు పోయి భారత రాజ్యాంగ ఆత్మ చెప్తున్న విధంగా స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో కూడిన మానవ అభివృద్ధి సూచీలో,అభివృద్ధిలో ముందుండే విధంగా భారతదేశాన్ని చూడగలం, తద్వారా ఎందరో సామాజిక మార్పు కోసం కృషి చేసిన మహనీయులు కలలు గన్న విధంగా భారతదేశమే ప్రపంచ దేశాలకి పెద్దన్నగా వ్యవహరిస్తూ ఒకనాటి కుల మత వర్గ రహిత సమాజంతో కూడిన స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో కూడిన ఆధునిక జంబూద్వీప గణ రాజ్యాన్ని చూడగలము.

# స్లాష్ విజేతలకు యాక్సిస్ బ్యాంక్ సత్కారం



భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, 7-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు కళ, క్రాఫ్ట్ మరియు సాహిత్యంపై వార్షిక పాన్-ఇండియా పోటీ అయిన స్లాష్ జాతీయ విజేతలను సత్కరించింది. విజేతలను యాక్సిస్ బ్యాంక్ సీనియర్ అధికారులు - అమితాబ్ చౌదరి, ఎండీ- సీఈఓ రాజీవ్ ఆనంద్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్కుమార్ వెంపటి, హెడ్ - హెచ్ఆర్ అర్జున్ చౌదరి, ముంబైలోని యాక్సిస్ హౌస్లో గ్రూప్ ఎగ్జిక్యూటివ్. ఈ సందర్భంగా యాక్సిస్ బ్యాంక్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనూప్ మనోహర్ మాట్లాడుతూ.. స్లాష్ అనేది పోటీ మాత్రమే కాదు.. యువకులు తమ ఆలోచనలను, ఊహలను కళలు, డ్రాయింగ్లు, సాహిత్యం ద్వారా వ్యక్తీకరించే వేదిక. ఈ పోటీని దేశవ్యాప్తంగా విజయవంతం చేసేందుకు ఇంతటి విస్తారమైన ప్రతిభావంతుల సమూహాన్ని చూడటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ అద్భుతమైన మనస్సులు మా కస్టమర్లు మరియు కమ్యూనిటీల అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం మేము లోతుగా పెట్టుబడి పెట్టామని ఈ పోటీ యొక్క గొప్పతనాన్ని పునరుద్ఘాటిస్తుంది. అన్నారు.

### జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్

## హెక్టర్‌పై 'పవర్ ప్యాక్' ఆఫర్



జెఎస్‌డబ్ల్యూ ఎంజిమోటార్ ఇండియా ఈరోజు కాబోయే హెక్టర్ యజమానుల కోసం "పవర్ ప్యాక్" పథకాన్ని ప్రకటించింది. పవర్ ప్యాక్ అనేది ఐదు బలవంతపు ప్రయోజనాలను మిళితం చేసే విలువతో కూడిన ఆఫర్: ఫైనాన్సింగ్ను ఆకర్షణీయమైన 4.99% వడ్డీ రేటు , అదనపు రక్షణ కోసం పొడిగించిన వారంటీ, వాహనాన్ని వ్యక్తిగతీకరించడానికి పరిపూరకమైన ఉపకరణాలు, అంతరాయం లేని ప్రయాణాలకు రోడ్సైడ్ సహాయం మరియు రహదారి పన్ను లో 50% తగ్గింపు. ఈ మిశ్రమ ప్రయోజనాలు రూ2.40 లక్షల వరకు పొదుపుగా మారుతాయి, SUV ఔత్సాహికులకు హెక్టర్ మరింత అందుబాటులో మరియు ఆకర్షణీయమైన ఎంపికగా మారుతుంది. ఈ పరిమిత-కాల ఆఫర్, మార్చి 31, 2025 వరకు చెల్లుబాటు అవుతుంది, ఎస్యువిసెగ్మెంట్లో హెక్టర్ యొక్క అంతిమ విలువ ప్రతిపాదనగా హెక్టర్ స్థానాన్ని మరింత సుస్థిరం చేస్తుంది. ఇది సెడాన్ లేదా చిన్న SUV నుండి ప్రముఖ మిడ్-సైజ్ ఎస్యువి జెఎస్ డబ్ల్యూ ఎంజి హెక్టర్ - భారతదేశపు మొదటి ఇంటర్నెట్ కార్కి అప్గ్రేడ్ చేయడానికి వినియోగదారులకు అధికారం ఇస్తుంది.

## హార్వెస్ట్ ప్లస్ సొల్యూషన్స్ న్యూట్రి పాఠశాలలో చెఫ్ సంజీవ్ కపూర్




మహారాష్ట్రలోని ఒక గ్రామంలో సందడిగా ఉండే తరగతి గదిలో, పిల్లలు తమ టీచర్ చుట్టూ ఆసక్తిగా గుమిగూడారు, వారి కబుర్లు గాలిని నింపాయి. కానీ నేడు, పాఠం గణితం లేదా సైన్స్ గురించి కాదు-ఇది మరింత ప్రాథమిక మైనది: వారి ప్లేట్లలో ఆహారం. ఉత్సాహంతో, వారు తమ న్యూట్రి డబ్బాస్పై లేబుల్లను స్కాన్ చేస్తారు, ఇనుము, జింక్ మరియు అవసరమైన విటమిన్లను తనిఖీ చేస్తారు. ఏమి చూడాలో వారికి తెలుసు. పౌష్టికాహారం అంటే కేవలం వారి కడుపు నింపడం మాత్రమే కాదని- అది వారి భవిష్యత్తును పోషించ డమేనని వారు తెలుసుకున్నారు. ఇది హార్వెస్ట్ప్లస్ సొల్యూషన్స్చే ప్రారంభిం చబడిన న్యూట్రి పాత్శాల, ఇది ఐరన్ పెర్ల్ మిల్లెట్ మరియు జింక్ గోధుమ వంటి బయోఫోర్టిఫైడ్ ఆహారాలను చేర్చడం ద్వారా పాఠశాల భోజనాన్ని మెరుగుపరుస్తుంది. గత రెండు సంవత్సరాల్లో 2.5 మిలియన్లకు పైగా భోజనాలు అందించడంతో, HPS బాల్యంలో పోషకాహార లోపాన్ని దాని మూలంగా పరిష్కరిస్తోంది. "ప్రతి పాఠశాల భోజనం గ్రామీణ పిల్లలకు బలమైన శరీరాలు మరియు పదునైన మనస్సులను అందించే ప్రపంచాన్ని ఊహించండి. అది న్యూట్రి పాఠశాల దృష్టి! ఈ గేమ్ను మార్చే ఉద్యమంలో చెఫ్ సంజీవ్ కపూర్తో భాగస్వామి అయినందుకు మేము గర్విస్తున్నాము. అన్నింటికంటే, సూపర్ హీరోలందరూ కేప్లు ధరించరు-కొందరు చెఫ్ కోట్లు ధరిస్తారు" అని హార్వెస్ట్ప్లస్ సొల్యూషన్స్ గ్లోబల్ మేనేజర్ రవీందర్ గ్రోవర్ అన్నారు.

## గ్రోమ్యాక్స్ అగ్రి ఎక్విప్ మెంట్ 25 ఏళ్ల వార్షికోత్సవం

ముంబై: మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ మరియు గుజరాత్ ప్రభుత్వ జాయింట్ వెంచర్ అయిన గ్రోమ్యాక్స్ అగ్రి ఎక్విప్ మెంట్ లిమిటెడ్ (గతంలో మహీంద్రా గుజరాత్ ట్రాక్టర్ లిమిటెడ్) 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుం టోంది. అందుబాటు ధరల్లో యాంత్రీకరణ సొల్యూషన్స్ తో దేశీయ రైతులకు సాధికారత కల్పించే దిశగా ఈ ట్రాక్టర్ల తయారీ సంస్థ సాగిస్తున్న ప్రస్థానంలో ఇదొక కీలక మైలురాయి. 1999లో కంపెనీలో మహీంద్రా మెజారిటీ వాటాలను కొనుగోలు చేయడంతో కంపెనీ పేరు మహీంద్రా గుజరాత్ ట్రాక్టర్ లిమిటెడ్గా మారగా, 2017లో గ్రోమ్యాక్స్ అగ్రి ఎక్విప్ మెంట్ లిమిటెడ్గా పేరు మార్చబడింది. "గ్రోమ్యాక్స్ 25 ఏళ్ల ప్రస్థానం మహీంద్రా అండ్ మహీంద్రాకు ఒక మైలురాయిలాంటి సందర్భం. ఇది మాకెంతో గర్వకారణం. సాగులో పరివర్తన తేవడం, జీవితాలను సుసంపన్నం చేయడమనే నినాదం పట్ల మా ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనంగా అత్యుత్తమ సాగు పరికరాలను అందుబాటు ధరలో అందించడం ద్వారా దేశ రైతులకు సేవ చేసేందుకు గ్రోమ్యాక్స్ కట్టుబడి ఉంది. ఈ ప్రస్థానంలో మాకు మద్దతుగా నిలిచిన మా కస్టమర్లు, భాగస్వాములు, గుజరాత్ ప్రభుత్వం అలాగే మా ఉద్యోగులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. వ్యవసాయాన్ని యాంత్రీకరించడంలో భారతీయ రైతులకు తోడ్పడే లక్ష్యంతో గ్రోమ్యాక్స్ మరింతగా ముందుకు పురోగమిస్తుంది" అని మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ ప్రెసిడెంట్ (ఫార్మ్ ఎక్విప్మెంట్ సెక్టార్) హేమంత్ సిక్కా తెలిపారు.

### ఐక్యూఓఓ నుంచి నియో10 ఆర్

## స్నాప్ డ్రాగన్ 8 ఎస్‌జెన్ 3 లాంచ్




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25, 2025: iQOO, అధిక-పనితీరు గల స్మార్ట్ ఫోన్ బ్రాండ్, ఐక్యూఓఓ నియో 10 ఆర్ని మార్చి 11న విడుదల చేయనుంది. యువ వినియోగ దారులు, మొబైల్ గేమర్ లు మరియు టెక్ ఔత్సాహికుల కోసం రూపొందించబడింది.

ఇది శక్తివంతమైన పనితీరు, అల్ట్రా-స్మూత్ గేమింగ్, దీర్ఘకాలిక బ్యాటరీ లైఫ్ మరియు లీనమయ్యే డిస్ ప్లే అనుభవాన్ని అందిస్తుంది, వారి వేగవంతమైన జీవనశైలికి అనుగుణంగా ఉంటుంది. దాని ప్రధాన భాగంలో, ఐక్యూఓఓ నియో 10 స్నాప్డ్రాగన్ 8 sGen 3 ప్రాసెసర్తో ఆధారితమైనది, దాని శక్తివంతమైన ఇంటర్నల్ లను పూర్తి చేస్తూ, పరికరం 1.5కె ఎఎంఎల్ఈడీ డిస్ప్లేను కలిగి ఉంది, స్ఫుటమైన విజువల్స్, శక్తివంతమైన రంగులు మరియు లీనమయ్యే గేమింగ్ మరియు వీక్షణ అనుభవం కోసం లోతైన కాంట్రాస్ట్ను అందిస్తుంది. కెమెరా ముందు భాగంలో, ఇది 50MP (1/1.953" సోనీ పోర్ట్రెయిట్ కెమెరా), ఒక 8MP అల్ట్రా వైడ్-యాంగిల్ లెన్స్, 32MP ఫ్రంట్ కెమెరా విశేషమైన స్పష్టతతో హై-రిజల్యూషన్ షాట్లను సంగ్రహించడం మరియు 4k 60 FPS వీడియో రికార్డింగ్తో అమర్చబడి ఉంది. దీని రంగులతో ఐక్యూఓఓ నియో10 రెండు ఆకర్షణీయంగా వస్తుంది.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 147 పాయింట్లు లాభం, నిఫ్టీ 5 పాయింట్ల నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్ గా ప్రారంభమైన సూచీలు ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో కాసేపు రాణించాయి. ఓ దశలో సెన్సెక్స్ 300 పాయింట్లు పైగా లాభపడింది. చివరకు సెన్సెక్స్ 147 పాయింట్ల లాభంతో ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 74,440.30 (క్రితం ముగింపు 74,454.41) వద్ద ఫ్లాట్గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,785.08 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 147 పాయింట్ల లాభంతో 74,602 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో సూచీ 22,625.30 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని, 22,513.90 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 5 పాయింట్లు నష్టంతో 22,547 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్ టెల్, ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, జొమాటో, బజాజ్ ఫిన్సర్వ్, మారుతీ సుజుకీ, టైటాన్, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్ యూఎల్ షేర్లు లాభపడ్డాయి. సన్ఫార్మా, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్, అల్ట్రా టెక్ సిమెంట్, ఎల్ అండ్ టీ షేర్లు నష్టపోయాయి. మిడ్, స్మాల్ క్యాప్ షేర్లు క్షీణించాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు 87.21 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.84 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,955.70 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## మహా కుంభ్‌లో నెస్లే మేగీ "2 మినిట్ అప్నోకే లియే"



శక్తివంతమైన ఆన్-గ్రౌండ్ యాక్టివేషన్ల ద్వారా, మహా కుంభ్ 2025కి వెచ్చదనం, సౌలభ్యం మరియు కమ్యూనిటీ స్ఫూర్తిని జోడించడానికి నెస్లే ఇండియా సిద్ధంగా ఉంది. మాగీ మరియు కిట్ వంటి దిగ్గజ బ్రాండ్లతో, ప్రతి సందర్శకుడి అనుభవాన్ని మరింత ప్రత్యేకమైనదిగా, ప్రపంచం లోని అతిపెద్ద సాంస్కృతిక సమావేశాల మధ్య ఐక్యత, విశ్రాంతి మరియు ఆనంద క్షణాలను అందించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ యాక్టివేషన్లలో ప్రధాన అంశంగా మాగీ మహా కుంభ్ క్యాంపెయిన్, "2 మినిట్ అప్నో కే లియే", ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో మ్యాగీ పాత్రను హైలైట్ చేస్తుంది.

మాగీ ప్రత్యేక బ్రాండెడ్ జోన్లను మరియు అంకితమైన సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేసింది, ఇక్కడ సందర్శకు లుమ్యాగీ స్టీమింగ్ బౌల్లను ఆస్వాదించవచ్చు మరియు వారి "మ్యాగీ మూమెంట్స్"ని సంగ్రహించవచ్చు.

తన కమ్యూనిటీ చొరవలో భాగంగా, నెస్లే ఇండియా సఫాయి కరమ్చారిలకు 12,000 దుప్పట్లను పంపిణీ చేసింది మరియు ఈవెంట్ను సాధ్యం చేయడంలో సహకరించిన వారికి వెచ్చదనం మరియు పోషణను అందిస్తూ 2 నిమిషాల మ్యాగీ భోజనం అందించింది. ఈ కార్యక్రమాలపై డైరెక్టర్ రూపాలి రత్తన్, "నెస్లే ఇండియా ప్రిపేర్డ్ డిషెస్ అండ్ కుకింగ్ ఎయిడ్ డైరెక్టర్ రూపాలి రత్తన్ మాట్లాడుతూ, "ఈ మహా కుంభ్, నెస్లే మ్యాగీ తన ప్రచారంతో ప్రజలను ఒక చోటకు చేర్చింది, '2 నిమిషాల అప్నో కే లియే.' నాలుగు దశాబ్దాలుగా భారతీయ కుటుంబాల్లో ఎప్పుడూ కలిసిమెలిసి ఉండే ప్రేమ చిహ్నం.

ఈ ప్రచారం ద్వారా, మ్మాగీ మ్యాగీ కార్నర్లను ఏర్పాటు చేసింది-కుంభమేళాలో ప్రజలు కనెక్ట్ అవ్వడానికి, కథనాలను పంచుకోవడానికి మరియు అర్థవంతమైన జ్ఞాపకాలను చేయడానికి స్థలాలను సృష్టించడానికి వ్యక్తుల కోసం విశ్రాంతి పాడ్లను ఏర్పాటు చేసింది. అదనంగా, మ్యాగీ కూడా బాధ్యతా యుతమైన వ్యర్థాల నిర్వహణకు తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. కుంభమేళాను పరిశుభ్రంగా ఉంచేందుకు అవిశ్రాంతంగా శ్రమి స్తున్న వ్యర్థ పదార్థాల నిర్వహణ నిపుణుల (సఫాయి కరాంచారి) సంఘాన్ని గౌరవిస్తూ, మ్యాగీ వారికి చలికాలంలో వెచ్చగా ఉండేందుకు మ్యాగీ భోజనం మరియు దుప్పట్లను అందజేస్తుంది. అన్నారు.

## ఏకీకృత విద్యుత్తు పరిశ్రమ ప్రదర్శనకు పీయుష్ గోయల్ పిలుపు



ఎలక్రామా 2025 3వ రోజున శపు శక్తి పరివర్తన, పాలసీ దిశ, మరియు సాంకేతిక పురోగతుల పై కీలకమైన చర్చల కోసం మంత్రి పీయుష్ గోయల్, కామర్స్ & పరిశ్రమల శాఖ, భారత ప్రభుత్వం రంగాన్ని సిద్ధం చేయడానికి కీలకమైన ప్రసంగం చేసారు. స్వదేశీ తయారీని శక్తివంతం చేయడానికి ప్రభుత్వ నిబద్ధత, పరిశు భ్రమైన శక్తిని అవలంబించడాన్ని ప్రోత్సహించడానికి మరియు వినూత్నత మరియు సహకారం ద్వారా విద్యుత్తు రంగాన్ని భవిష్యత్తు కోసం సిద్ధం చేయడాన్ని నిర్ధారించవలసిన ప్రాధాన్యతను సునీల్ సింఘ్వి, ప్రెసిడెంట్, ఐఈఈఎంఏ , విక్రమ్ గండోత్ర, ప్రెసిడెంట్ (ఎలక్ట్) మరియు ఛైర్మన్, మరియు సిద్ధార్థ భుటోరియ, వైస్ ప్రెసిడెంట్, ఐఈఈఎంఏ & వైస్ ఛైర్మన్, ఎలక్రామా2025, వంటి గౌరవనీయులైన నాయకులతో కలిసి పీయుష్ గోయల్ తెలియచేసారు. సుస్థిరమైన శక్తి పరిష్కారాల్లో అంతర్జాతీయ నాయకునిగా మారవలసిన భారతదేశపు కలను ఆయన ప్రసంగం మద్దతునిచ్చింది. పాలసీ మద్దతు, వ్యూహాత్మకమైన పరిశ్రమ భాగస్వామాలు, మరియు ఆధునిక సాంకేతికతలలో పెట్టుబడి ప్రాధాన్యతను తెలియచేసారు.

ఏకీకృత ప్రపంచ స్థాయికి చెందిన ప్రదర్శన వేదికను నిర్మించవలసిందిగా, భారతదేశాన్ని విద్యుత్తు మరియు శక్తి పరిష్కారాల కోసం అంతర్జాతీయ గమ్యస్థానంగా నిలబెట్టవలసిందిగా భారతదేశపు విద్యుత్తు పరిశ్రమను పీయుష్ గోయల్, యూనియన్ కామర్స్ & ఇండస్ట్రీ, భారత ప్రభుత్వం అభ్యర్థించారు. ఎలక్రామాలో మాట్లాడుతూ, సహా ఇతర పరిశ్రమలో నాయకత్వంవహించే ప్రధానమైన ఎగ్జిబిషన్స్ విలీనమైన ఒక ప్రదర్శనగా ఉండవలసిన ప్రాధాన్యతను మరియు అంతర్జాతీయ భాగస్వాముల కోసం భారతదేశాన్ని ఏకైక వేదికగా ఉంచవలసిన అవసరాన్ని ఆయన తెలియచేసారు.

## ఇంగ్లీష్ లాంగ్వేజ్ పరీక్ష రాసే వారి సవాళ్ల పై పియర్సన్ అధ్యయనం




ప్రపంచంలోని జీవితకాల అభ్యాస సంస్థ మరియు దాని ఇంగ్లీష్ లాంగ్వేజ్ లెర్నింగ్ వ్యాపారం అయిన పియర్సన్, విద్య , పని మరియు వలస వీసాల కోసం తమ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్ట్ పియర్సన్ టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ నిర్వహించిన సామాజిక అవగాహన సర్వే నుండి ఫలితాలను వెల్లడించింది. భారతదేశంలో ప్రతి ఐదుగురులో ముగ్గురు (62%) ఇంగ్లీష్ పరీక్ష రాసేవారిలో తమ భారతీయ ఉచ్చారణ వారి మాట్లాడే పరీక్ష ఫలితాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని మరియు ప్రతి నలుగురిలో ముగ్గురు (74%) మానవ పరీక్షకుడు పాల్గొన్నప్పుడు వారి ఆహార్యం వారి పరీక్ష స్కోర్ను ప్రభావితం చేస్తుందని నమ్ముతున్నారని సర్వే వెల్లడించింది. పక్షపాతాలు ,ముఖ్యంగా లుక్స్, యాసలు మరియు ప్రదర్శన లకు సంబంధించిన వాటి గురించి పరీక్ష రాసే వారి అవగాహన స్పష్టమైన పరిజానం వెల్లడి స్తుంది. అభ్యాసకుల జ్ఞానం మరియు సామర్థ్యాలపై మాత్రమే దృష్టి సారించే సరసమైన వ్యవస్థల అవసరాన్ని ఇది హైలైట్ చేస్తుంది. ప్రజల భవిష్యత్తును ప్రభావితం చేసే ఇంగ్లీష్ భాషా పరీక్షలు వంటి అధిక-స్టేక్స్ పరిస్థితులలో ఇది మరింత కీలకం. పియర్సన్ ఇండియా ఇంగ్లీష్ లాంగ్వేజ్ లెర్నింగ్ డైరెక్టర్ ప్రభుల్ రవీంద్రన్ మాట్లాడుతూ, "భారతదేశంలో చాలా సంవత్సరా లుగా, తమ యాసలు మరియు ప్రదర్శనల పట్ల ప్రజల అభద్రతాభావం వారికి అందుబాటులో ఉన్న అవకాశాలను నిర్ణయించింది, చివరికి వారి సంపాదన సామర్థ్యా న్ని ప్రభావితం చేస్తుంది. ప్రజల భవిష్యత్తు తరచు గా ప్రమాదంలో ఉన్న అత్యంత క్లిష్టమైన పరిస్థితు లలో కూడా ఇది జరగడాన్ని మేము చూశాము. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ మరియు విస్తృత గ్లోబల్ మొబిలిటీ స్పేస్ ఈ సవాళ్లకు అతీతమైనవి కావు. అయితే, పియర్సన్లో, మేము ఈ దృశ్యాన్ని మారుస్తున్నాము .మా మూల్యాంకన వ్యవస్థ బాధ్యతాయుతమైన ఏఐ మరియు భాషా నిపుణులను ప్రభావితం చేస్తుందన్నారు.

# ఇండస్ట్రీ లీడర్స్ ఫ్యాషన్ బిజినెస్ సమ్మిట్ 2025



ప్రఖ్యాత ఫ్యాషన్ బిజినెస్ కోచ్ హర్వి షా నిర్వహించిన ఫ్యాషన్ బిజినెస్ సమ్మిట్ 2025 అంగరంగ వైభవంగా ముగిసింది. ఈ బిజినెస్ సమ్మిట్‌ను ముంబయి అంతర్జాతీయ విమానా శ్రయంలోని మారియట్ కోర్ట్ యార్డ్ లో ఘనంగా నిర్వహించారు. ఫిబ్రవరి 20 మరియు 21 తేదీలలో జరిగిన ఈ రెండు రోజుల శక్తివంతమైన కార్యక్రమం.. ఫ్యాషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, పర్సనల్ డవలప్ మెంట్ లో అప్రతిహతంగా దూసుకుపోతున్న వ్యక్తులను ఒక్కచోటకు చేర్చింది. ఇది ఎంటర్ ప్రెన్యూర్స్ మరియు ఇప్పటికే స్థిరపడిన ఫ్యాషన్ ప్రొఫెనర్లకు అమూల్యమైన ఇన్ సైట్స్ ని అందించింది. అద్భుతమైన స్పీకర్స్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో కార్మెసి సహ వ్యవస్థాపకురాలు తన్వి జోహ్రీ, హీలింగ్ & మానిఫెస్టేషన్ కోచ్ గాయత్రి శివరామ్, మైండ్వ్యాలీ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ మారిషా లఖియాని, హర్వి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీని ప్రముఖులు తమ నైపుణ్యాలను మరియు వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. వ్యక్తిగత మరియు వృత్తిపరమైన వృద్ధిని ఏకీకృతం చేస్తూ స్థిరమైన ఫ్యాషన్ వ్యాపారాలను నిర్మించడానికి మరియు స్కేల్ చేయడానికి కార్యాచరణ వ్యూహాలను హాజరైన వారికి అందించారు.

# హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ 2 క్లిక్ పర్ అడ్వాంటేజ్

ముంబై : భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన హెచ్డిఎఫ్సి లైఫ్, తన తాజా ఉత్పత్తి హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ క్లిక్ 2 అచీవ్ పార్ అడ్వాంటేజ్ ను ప్రారంభించింది. ఈ భాగస్వామ్య ఉత్పత్తి ఒక వ్యక్తి యొక్క విభిన్న జీవిత దశలతో అనుబంధించబడిన మైలురాళ్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. వారి పెరుగు తున్న ఆకాంక్షలు/లక్ష్యాల కోసం పొదుపు చేయడం కొనసాగిస్తున్నందున, ముందస్తు ద్రవ్యత (స్వల్ప కాలిక అవసరాల కోసం), వశ్యత మరియు భవిష్యత్తు కోసం ఆర్థిక భద్రతకు ప్రాధాన్యత ఉన్నట్లు గమనించవచ్చు. జీవిత బీమా అనేది ఆర్థిక బాధ్యతలతో పనిచేసే ప్రతి ఒక్కరికీ అవసరం. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ భారతీయ వినియోగ దారుల యొక్క ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతు న్న అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరిం చదగిన ఉత్పత్తులను అందించే జీవిత బీమా రంగంలో ఒక ఆవిష్కర్త. కంపెనీ వినియోగదా రులకు వారి సౌలభ్యం ప్రకారం బహుళ సర్వీసింగ్ ఎంపికలను అందించే బలమైన డిజిటల్ ప్లాట్ ఫారమ్‌ను అందిస్తుంది. వినియోగదారులకు హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ యొక్క నిబద్ధత దాని స్థిరమైన అధిక క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిలో ప్రతిబింబి స్తుంది. ప్రొడక్ట్ లాంచ్ పై అనీష్ ఖన్నా - హెడ్ ప్రొడక్ట్స్ & సెగ్మెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ మాట్లా డుతూ, "హెచ్‌డిఎఫ్‌సి లైఫ్లో, ప్రతి వ్యక్తి వారి వయస్సు, జీవిత దశ, ప్రస్తుత ఆదాయం మరియు భవిష్యత్తు ప్రణాళికలను బట్టి వారి నిర్దిష్ట




అవసరాలకు సరిపోయేలా జీవిత బీమా ఉత్పత్తులను రూపొందించాలని మేము విశ్వసిస్తు న్నాము. ప్రతి వ్యక్తి తమ ప్రియమైనవారికి ఆర్థికంగా సురక్షితమైన భవిష్యత్తు గురించి కలలు కంటారు మరియు ఇల్లు కొనడం, తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ప్రతిష్టాత్మకమైన ఇన్ స్టిట్యూట్ కి పంపడం వంటి లక్ష్యాలను సాధించాలని కలలు కంటారు. ఈ కలలకు వశ్యత, ద్రవ్యత మరియు ఆర్థిక భద్రతను అందించే పరికరంతో దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం.

## రోగనిరోధకత పై రేస్ ఫర్ 7 అవేర్‌నెస్ రన్




నోవో నార్డిస్క్ ఇండియా సహకారంతో ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ ఇండియా (ఓఆర్‌డీఐ) అరుదైన వ్యాధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత్ లోని 21 నగరాల్లో రేస్ ఫర్ 7' అవేర్ నెస్ రన్ 10వ ఎడిషన్ ను విజయవంతంగా నిర్వహించింది. అరుదైన వ్యాధులతో ఉన్నవారు, సంరక్షకులు, హెల్త్ కేర్ నిపుణులు మరియు పాలసీమేకర్లు అందరూ కలిసి అరుదైన వ్యాధులతో నివసించే వ్యక్తులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ అందించడం కోసం ముందడుగు వేసిన ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది.

భారతదేశంలో అరుదైన వ్యాధులు రాకుండా నివారణ చికిత్స ప్రత్యామ్నాయాల అవసరాన్ని నొక్కి చెబుతూ, విక్రాంత్ శ్రోత్రియా - నోవో నార్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, "భారతదేశంలో ప్రబలం గా ఉన్న అరుదైన రక్తస్రావం వ్యాధి మరియు ఇతర అరుదైన వ్యాధులను నిరంతర అవగాహన, ప్రారంభంలోనే తొందరగా గుర్తించి మరియు సమర్థవంతమైన చికిత్స ద్వారా మాత్రమే ఎదుర్కోవచ్చు. హిమోఫిలియా కలిగిన వ్యక్తుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ప్రొఫిలాక్సిస్ (రోగనిరోధకత)కు సంబంధించిన చికిత్స అవసరం ఉన్నది. దేశంలో అరుదైన వ్యాధుల బారిన పడిన వారికి మెరుగైన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల గురించి వారి కార్యక్రమాలలో ముఖ్యమైన సంభాషణలకు అవకాశం కల్పిస్తున్న ORDIకి మద్దతు ఇవ్వడం మాకు గర్వంగా ఉంది.. అన్నారు.

## జాగల్‌తో కలిసి గిఫ్ట్ సిటీ సిటిజన్ కార్డ్ పరిచయం



హైదరాబాద్: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హబ్, గిఫ్ట్ సిటీ అయిన గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ కంపెనీ లిమిటెడ్ ప్రముఖ బి2 బి సాస్ ఫిన్టెక్ కంపెనీ జాగల్ తో కలిసి కో-బ్రాండెడ్ ప్రీపెయిడ్ సిటిజన్ కార్డ్ మరియు విజిటర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను ప్రవేశపెట్టనుంది. ఈ అధునాతన పరిష్కారాలు భద్రతను మెరుగుపరచడానికి మరియు గిఫ్ట్ సిటీలోని నివాసితులు, ఉద్యోగులు మరియు సందర్శకులకు సౌకర్యవంతమైన అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి, రాబోయే 3-6 నెలల్లో ప్రణాళికాబద్ధంగా ప్రారంభించబడతాయి. ప్రీపెయిడ్ సిటిజన్ కార్డ్ గిఫ్ట్ సిటీలోని వ్యక్తులకు సురక్షితమైన డిజిటల్ గుర్తింపు మరియు చెల్లింపు సాధనంగా ఉపయోగపడుతుంది. ఈ కార్డు దేశవ్యాప్తంగా ఆమోదించబడిన రవాణా, భోజనం, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు మరియు మరిన్ని వంటి ముఖ్యమైన సేవలలో సజావుగా లావాదేవీలను అనుమతిస్తుంది. ఈ కార్యక్రమం పై జాగల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ శ్రీ అవినాష్ గోడి?ండి మాట్లాడుతూ, "ఈ పరివర్తనాత్మక ప్రాజెక్ట్లో గిఫ్ట్ సిఎల్ తో భాగస్వామ్యం చేసుకోవడం మాకు గౌరవంగా ఉంది. ఈ కార్యక్రమం నగరాలు మరియు వ్యాపారాల కోసం వినూత్నమైన, సురక్షితమైన మరియు సజావుగా పరిష్కారాలను రూపొందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రీపెయిడ్ సిటిజన్ కార్డ్ మరియు విజిటర్ మేనేజ్మెంట్ సిస్టమ్ గిఫ్ట్ సిటీ యొక్క కార్యాచరణ సామర్థ్యాన్ని మరియు భద్రతను గణనీయంగా పెంచుతుందని, భారతదేశంలోని స్మార్ట్ సిటీలకు కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.

## ఉత్కంఠభరితంగా 'ఏ బిలియనీర్స్ ఒడిస్సీ' ప్రత్యేక గాలా నైట్




హైదరాబాద్, ఫిబ్రవరి 24, 2025: గత ఏడాది సాధించిన విశేష విజయాలు, ఈ ఏడాది కంపెనీ పదో వార్షికోత్సవ ప్రణాళికలతో వీటీ మార్కెట్స్ 'ఏ బిలియనీర్స్ ఒడిస్సీ' అనే ప్రత్యేక గాలా నైట్ నిర్వహించింది. ఈ ప్రఖ్యాత కార్యక్రమం థాయ్లాండ్లోని బ్యాంకాక్లోని సియామ్ కెంపిన్స్కి హోటల్, ఛంద్ర బాల్ల ంలో జరిగింది. ప్రముఖ క్లయింట్లు, భాగస్వాములు, పరిశ్రమ నాయకులు ఈ వేడుకకు హాజరై వీటీ మార్కెట్స్ విజయవంతమైన ఏడాదిని గుర్తు చేసుకున్నారు. ఈ గాలా నైట్లో స్థానిక, ప్రాంతీయ మార్కెట్లకు చెందిన క్లయింట్లు, మాసెరాటి వీఐపీ క్లయింట్లు, స్థానిక మీడియా ప్రతినిధులు, సెలెబ్రిటీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్లోబల్ బ్రాండ్ & పీఆర్ లీడ్ డాండెలిన్ కో, గ్లోబల్ స్ట్రాటజీ & ఆపరేషన్స్ లీడ్ రాస్ మాక్స్వెల్, వ్యాపార అభివృద్ధి విభాగం ప్రతినిధి మౌరీ ముర్గియోని మాట్లాడుత గత ఏడాది వీటీ మార్కెట్స్ అనేక విజయాలు సాధించిందన్నారు. వీటిలో ట్రేడింగ్ వాల్యు మ్లో 150 శాతం వృద్ధి, గ్రాస్ డిపాజిట్లు, తొలి ట్రేడింగ్లలో రెట్టింపు వృద్ధి వంటివి ఉన్నాయన్నారు. 2025లో ఎదుగుతున్న మార్కెట్లు, కొత్త ఆర్థిక సాధనాలపై ఉన్న అవకాశాలపై తమ అభిప్రాయాలు తెలిపారు. వీటీ మార్కెట్స్ గాలా నైట్కు ప్రతిష్ఠాత్మక అతిథులు హాజరయ్యారు. వారిలో మాసెరాటి ఎంఎస్జీ రేసింగ్ భాగస్వామ్య మేనేజర్ బెన్ మిచెల్ ఉన్నారు ఈ గాలా నైట్లో 2024లో వీటీ మార్కెట్స్ క్లయింట్లు, భాగస్వాములు అందిం చిన అమూల్యమైన సహకారాన్ని గౌరవిస్త పురస్కారాలు ప్రదానం చేశారు. అతిథులకు ఉత్సాహాన్ని నింపే లక్కీ డ్రా కూడా నిర్వహించారు. గ్రాండ్ ప్రైజ్గా రోలెక్స్ సబ్మెరినర్ ఓయిస్టర్ (41ఎంఎం) గడియారం అందించారు.

## నథింగ్ డిజైన్ (3ఏ) సిరీస్ త్వరలో లాంచ్




ప్రపంచంలోనే మొట్టమొదటిగా, నథింగ్ యొక్క స్మార్ట్ ఫోన్ అసాధారణ రీతిలో అన్బాక్స్ చేయబోతున్నారు - నియో గామా సహకారంతో, ఇది నార్వేజీయన్ సంస్థ 1 ఎక్స్ ద్వారా ఇంజినీర్ చేయబడ్డ ఒక హ్యూమనైడ్ రోబోట్. పూర్తి వీడియో ఎసెట్స్ని ఇక్కడ డౌన్ లోడ్ చేసుకోండి. అన్యత్ర, డిజైన్ డైరెక్టర్ యాడమ్ బటెస్ నథింగ్ యుట్యూబ్ బృందంతో (3ఏ) సిరీస్ ఫోన్ పైన కెమెరా పరిదర్శి ప్రణీయత దానితో పాటుగా డిజైన్ ప్రక్రియ/ప్రేరణలలోకి లోతైన సమాలోచన జరిపారు. ఫోన్ (3ఏ) సిరీస్లోని పూర్తి ప్రత్యేక వివరణలన్ని మార్చ్ 4న మధ్యాహ్నం 3:30కి ఆవిష్కరించబడతాయి.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.12/EE-2(H)/GHMC/2024-25/Recall తేది: 25-02-2025
పనుల సంఖ్య: 1. పని పేరు: సివిల్ రిపేర్ వర్క్స్. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 21.40 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ /ఆఖరి తేదీ మరియు సమయం : 27-02-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి 01-03-2025 మ॥ 3.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం,-2, GHMC, (హౌసింగ్), 1వ అంతస్తు, మునిసిపల్ బిల్డింగ్, హరి హర కళా భవన్, సికింద్రాబాద్-500003, ఇతర వివరములకు సంప్రదించండి వై. శంకర గణేష్, Dy.EE, (H), GHMC, సెల్ నెం. 9701362882, ఇ-మెయిల్ ఐడి: eehr2jnnurm@gmail.com. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2, (హౌసింగ్,GHMC
DIPR.RO.No.10688-PP/CL/Advt/1/2024-25 , Dt: 25-02-2025

# మరో భాషా యుద్ధానికి సిద్ధమన్న స్టాలిన్

చెన్నై: జాతీయ విద్యా విధానం అమలుపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మధ్య గత కొన్ని రోజులుగా మాటల యుద్ధం జరుగుతోంది. అయితే ఇటీవల తమిళనాడులో జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడంలో స్టాలిన్ నిరాకరించడంపై విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో బలవంతంగా దీనిని అమలు చేస్తోందని స్టాలిన్ ఆరోపించారు. రాష్ట్రం హిందీని తమపై రుద్దుతోందని వ్యాఖ్యానించగా, ఈ ఆరోపణను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది.
దీంతో కొత్త విద్యా విధానం విషయంలో కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం మధ్య వివాదం క్రమంగా పెరుగుతోంది. ఈ వివాదం నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మరో కీలక ప్రకటన చేశారు. తమ రాష్ట్రం మరో భాషా యుద్ధానికి సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను రాజకీయం చేస్తోందని, రాష్ట్రానికి రావాల్సిన కీలకమైన నిధులను నిలిపివేస్తోందని స్టాలిన్ ఆరోపించారు. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త విద్యా విధానాన్ని స్టాలిన్తో పాటు కాంగ్రెస్, వామపక్షాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి.
2 వేల కోట్ల రూపాయల కోసం మన హక్కులను వదులుకోలేమని స్టాలిన్ ఈ సందర్భంగా అన్నారు. మనం అలా చేస్తే, తమిళ పాలన 2000 సంవత్సరాల వెనక్కి వెళుతుందన్నారు. కొత్త విద్యా విధానం సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తుందని, తమిళ భాషకు ప్రమాదం వాటిల్లేలా చేస్తుందన్నారు. ఇది మన పిల్లల భవిష్యత్తుకు ప్రత్యక్ష ముప్పును కలిగిస్తుందని వ్యాఖ్యానించారు.
ఈ క్రమంలో మేము ఏ భాషను వ్యతిరేకించడం లేదని, కానీ తమపై ఏదైనా భాషను రుద్దితే ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు.



# బీజేపీ పాలనలో అస్సాం ఆర్థిక వ్యవస్థ రెండింతలు

- ఇప్పటికి 6 లక్షల కోట్లకు చేరుకున్న ఆదాయం
- అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్ మెంట్ & ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025 ప్రారంభం
- యువ మరియు శీఘ్ర నైపుణ్యం కలిగిన పరిపూర్ణ పౌరుల తయారీ మాలక్ష్యం
- మధ్య తరగతి స్థాయిని పెంచేలా వారికి నైపుణ్యాలలో శిక్షణ
- స్థానిక సరఫరా గొలుసును బలోపేతం చేసి, విదేశీ వాణిజ్యం పెంచుతాం
- ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన ప్రధానమంత్రి మోడీ

గౌహతి: మంగళవారం గౌహతిలో అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్మెంట్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. బీజేపీ పాలనలో అస్సాం ఆర్థిక వ్యవస్థ రెట్టింపు అయి ?6 లక్షల కోట్లకు చేరుకుందని ఈ సందర్భంగా ఆయన హైలైట్ చేశారు. ఇది "డబుల్ ఇంజన్" ప్రభుత్వ ప్రభావాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. తూర్పు భారతదేశం మరియు ఈశాన్య ప్రాంతాలు కొత్త భవిష్యత్తుకు శ్రీకారం చుడుతున్నాయని ప్రధాని వ్యాఖ్యానించారు. అస్సాం యొక్క సంభావ్యత మరియు పురోగతితో ప్రపంచాన్ని అనుసంధానించడానికి అడ్వాంటేజ్ అస్సాం చొరవ గొప్ప ప్రచారం అని ఆయన అభివర్ణించారు. చారిత్రాత్మకంగా, భారతదేశం యొక్క శ్రేయస్సులో తూర్పు భారతదేశం గణనీయమైన పాత్ర పోషించిందని, ఇప్పుడు భారతదేశం అభివృద్ధి వైపు వెళుతున్నప్పుడు, ఈశాన్య తన బలాన్ని ప్రదర్శించడానికి సిద్ధంగా ఉందని ఆయన సూచించారు.
భారతదేశం తన స్థానిక సరఫరా గొలుసును బలోపేతం చేస్తోందని, వివిధ ప్రపంచ ప్రాంతాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటోందని మోదీ ఉద్ఘాటించారు. తూర్పు ఆసియాతో పెరుగుతున్న కనెక్టివిటీ మరియు భారతదేశం-మిడిల్ ఈస్ట్-యూరోప్ ఆర్థిక కారిడార్ ఆవిర్భావం గురించి ఆయన ప్రస్తావించారు, ఇది అనేక అవకాశాలను తెరుస్తుంది.
ప్రపంచ అనిశ్చితి ఉన్నప్పటికీ, భారతదేశం యొక్క వేగవంతమైన వృద్ధిపై చాలా మంది నిపుణులు నమ్మకంగా ఉన్నారని కూడా ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భారతదేశం యొక్క యువ మరియు శీఘ్ర నైపుణ్యం కలిగిన జనాభా, దాని కొత్త మధ్యతరగతి యొక్క పెరుగుతున్న ఆకాంక్షలు మరియు దేశంలోని 140 కోట్ల మంది ప్రజల నుండి రాజకీయ స్థిరత్వం మరియు విధానపరమైన కొనసాగింపుకు మద్దతు ఇవ్వడం ఈ విశ్వాసానికి కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్కరణలు మరియు స్థానిక సరఫరా గొలుసును బలోపేతం చేయడాన్ని ఆయన ప్రశంసించారు.
2018లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సుమారు ?2.75 లక్షల కోట్లు ఉన్నప్పుడు అడ్వాంటేజ్ అస్సాం మొదటి ఎడిషన్ ప్రారంభించబడిందని పేర్కొంటూ, అస్సాం పెరుగుతున్న సహకారాన్ని ఆయన మరింత నొక్కి చెప్పారు. ఇప్పుడు, అది ?6 లక్షల కోట్లకు పెరిగింది, బిజెపి పాలనలో ఆరేళ్లలో ఆర్థిక వ్యవస్థ రెట్టింపు అవుతుందని, డబుల్ ఇంజిన్ ప్రభుత్వ విజయాన్ని ప్రదర్శిస్తోంది.
అస్సాం రైల్వే బడ్జెట్ లో 2009 మరియు 2014 మధ్య సగటున ?2,100 కోట్ల నుండి ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ?10,000 కోట్లకు పెరిగిన విషయాన్ని కూడా ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. భారతదేశ పురోగతికి పునాదిగా పనిచేసే మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు మరియు ఆవిష్కరణలలో ప్రభుత్వం గణనీయమైన పెట్టుబడులు పెడుతుందని ఆయన అన్నారు.
మేక్ ఇన్ ఇండియా చొరవ కింద, తక్కువ ధర తయారీని ప్రోత్సహిస్తూ, తయారీ రంగాన్ని పెంచడానికి భారతదేశం ఒక మిషన్ మోడ్లో




పనిచేస్తోందని మోదీ పంచుకున్నారు. అస్సాం 2030 నాటికి 143 బిలియన్ డాలర్ల స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP)ని సాధించాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించిందని, దాని ప్రజల సామర్థ్యం మరియు రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధత కారణంగా ఈ లక్ష్యాన్ని చేరుకోగల రాష్ట్ర సామర్థ్యంపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఆగ్నేయాసియా మరియు భారతదేశం మధ్య అస్సాం ఒక ప్రధాన గేట్వేగా ఎదుగుతోందని పేర్కొంటూ ఆయన ముగించారు. ఈ సామర్థ్యాన్ని పెంపొందించడానికి, ప్రభుత్వం ఈశాన్య పారిశ్రామికీకరణ పరివర్తన ప్రణాళిక, ఉన్నతిని ప్రారంభించింది. అస్సాం యొక్క టీ పరిశ్రమను కూడా రాష్ట్ర సామర్థ్యానికి ఉదాహరణగా ప్రధాన మంత్రి సూచించారు. 200 ఏళ్లు పూర్తి చేసుకున్న అస్సాం టీ రాష్ట్రాన్ని ఇతర రంగాల్లోనూ రాణించేలా స్ఫూర్తిని నింపుతోందన్నారు.









## యూఎస్ ఎయిడ్ 2వేల మంది ఉద్యోగులను తొలగించిన ట్రంప్




వాఇంగ్టన్ అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలు, మానవతా సహాయం కోసం అమెరికా ఇన్నాళ్లు నడుపుతున్న యూఎస్ ఎయిడ్ సంస్థను అగ్ర రాజ్యం ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ నిర్వీర్యం చేశారు. ఈ సంస్థ పలు ద్వారా పేద దేశాలకు అందించబడుతున్న నిధులను ట్రంప్ ప్రభుత్వం కొన్ని రోజుల క్రితం ఆపివేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా 2,000 మంది యూఎస్ ఎయిడ్ సంస్థ ఉద్యోగులను తొలగిస్తూ.. ట్రంప్ నోటీసులు జారీ చేశారు. మిగిలిన ఉద్యోగులలో కొంతమందిని మినహాయించి, ఈ సంస్థ కోసం ఇతర దేశాల్లో పనిచేస్తున్న వేలమందికి బలవంతపు సెలవులు ఇవ్వబడ్డాయని యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ వెబ్సైట్లోని నోటీసు ద్వారా తెలుస్తోంది. ఫెడరల్ జడ్జి అనుమతి తర్వాతే ట్రంప్ యంత్రాంగం ఈ చర్యలో ముందుకు సాగింది. ప్రభుత్వ ప్రణాళికను నిలిపివేయాలని ఉద్యోగులు కోరుతూ కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. కానీ వారి విజ్ఞప్తిని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోలస్ తిరస్కరించారు. ప్రభుత్వం చేసే అనవసర ఖర్చులను తగ్గించడానికి ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజె (DOGE) ఇప్పటికే అనేకమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై తొలగింపు చర్యలు తీసుకుంది. ఇటీవల తీసుకున్న ఈ నిర్ణయంతో మిగిలిన ఉద్యోగులు భయాందోళనలకు గురవుతున్నారు. అయితే.. యూఎస్ ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువగా ఉన్నాయని.. అది ఒక నేరగాళ్ల సంస్థ అని ఎలాన్ మస్క్ ఇప్పటికే ఆరోపించారు. ఈ కారణాలతోనే ట్రంప్ ప్రభుత్వం నిధులను ఆపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ చర్యలో భాగంగా.. దాదాపు 600 మంది ఉద్యోగులను కార్యాలయ భవనంలోకి ప్రవేశించనివ్వకుండా నిరోధించారు. యూఎస్ ఎయిడ్ ఉద్యోగుల తొలగింపు ఆదేశాలపై ఫెడరల్ జడ్జి అమీర్ అలీ గత వారం తాత్కాలికంగా స్టే ఇచ్చారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులు యూఎస్ ఎయిడ్ ద్వారా సహాయం అందించడానికి ఆమోదం తెలిపినప్పుడు, ప్రభుత్వం దాన్ని ఎలా నిలిపేయగలదని జడ్జి ప్రశ్నించారు. అయినప్పటికీ ట్రంప్ తన చర్యలను సమర్థించుకున్నారు. యూఎస్ ఎయిడ్ ద్వారా భారతదేశంలో జరిగిన ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచడానికి అమెరికా ప్రభుత్వం రూ. 182 కోట్లు ఇచ్చిందని ట్రంప్ పలుమార్లు ఆరోపించారు. ఇకపై అటువంటి నిధులను రద్దు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో అధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటైన భారతదేశం వద్ద చాలా డబ్బు ఉందని, ఆ దేశానికి తామెందుకు నిధులు ఇవ్వాలని ప్రశ్నించారు. దీంతో ఈ విషయంపై ఇరుదేశాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
ఫెడరల్ ప్రభుత్వంలోని వేల మంది ఉద్యోగులను తొలగించడం ద్వారా ప్రభుత్వ పరిమాణాన్ని తగ్గించడమనేది చరిత్రలో ఎవరూ చూడనిదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తన ప్రభుత్వం ఈ చర్య ద్వారా బ్యూరోక్రాట్లను తొలగించి.. వారిని బయటకు పంపుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ఆయన తనను తాను అభినందించుకున్నారు. రాజధాని వాషింగ్టన్ శివార్లలో శనివారం జరిగిన కన్జర్వేటివ్ పొలిటికల్ యాక్షన్ కాన్ఫరెన్స్ (సీపీఏసీ)లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని శుభ్రపరచాలని, అమెరికా-మెక్సికో సరిహద్దుల్లో అక్రమ వలస దారులను అరికట్టాలని, పన్నులను తగ్గించాలని ప్రజలు తనకు ఓటు వేసి గెలిపిం చారని ఆయన తెలిపారు. అలాగే ఉక్రెయిన్ యుద్ధం ఆపేందుకు చర్చలు తుది దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. "నేను ఉక్రెయిన్, రష్యా అధ్యక్షులతో మాట్లాడు తున్నా. ఉక్రెయిన్పై రష్యా యుద్ధంతో ఐరోపా దేశాలకే ఇబ్బందులు. అమెరికాకు వచ్చిన ఇబ్బందేమీ లేదు. అయితే ఈ యుద్ధంపై ఒప్పందానికి దగ్గరగా ఉన్నాం. త్వరలో యుద్ధం ముగుస్తుంది" అని ట్రంప్ పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో భూకంపం

- రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదు
- కోల్కతా, భువనేశ్వర్ ను తాకిన భూప్రకంపనలు




న్యూఢిల్లీ : బంగాళాఖాతంలో భారీ భూకంపం సంభవించింది. మంగళవారం ఉదయం 6.10 గంటలకు రిక్టర్ స్కేలు పై దీని తీవ్రత 5.1 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్సీఎస్) తెలిపింది. దీని కారణంగా భూకంపం తీవ్రత కారణంగా బంగాల్, ఒడిశాలోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. బంగాళాఖాతంలోని సముద్ర గర్భంలో 91 కి.మీ లోతున భూకంపం సంభవించినట్లు ఎక్స్ వేదికగా ఎన్సీఎస్ పోస్ట్ చేసింది. మరిన్నీ వివరాలు తెలియాల్సి ఉంది.

# రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమే


- కొన్ని వారాల్లోనే శాంతిని చూడబోతున్నారు
- తగిన సెక్యూరిటీ గ్యారెంటీలు ఉండాలి
- డొనాల్డ్ ట్రంప్తో ఫ్రాన్స్ అధినేత మేక్రాన్



ఫ్రాన్: రష్యా-ఉక్రెయిన్ మధ్య పోరు ముగింపు దశకు చేరిందన్న సంకేతాలు బలంగా వెలువడుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమావేశం ముగిసిన అనంతరం ఫ్రాన్స్ అధినేత ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ 'ఫాక్స్ న్యూస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మరికొన్ని వారాల్లో రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమేనని పేర్కొన్నారు. కానీ, ఇందుకోసం మాస్కో నుంచి బలమైన సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరమని వెల్లడించారు. దీంతోపాటు చర్చల సమయంలో క్రెమ్లిన్తో ట్రంప్తో సహా మిగిలిన నేతలు మొత్తం అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. "2014 నుంచి మనకు రష్యాతో ఓ కాల్పుల విరమణ ఒప్పందం ఉంది. దానిని ప్రతిసారి ఉల్లంఘించారు. ఏ శాంతి ఒప్పందంలోనైనా ఉక్రెయిన్ పూర్తిగా లొంగిపోకూడదు. పుతిన్తో ఏ ఒప్పందానికైనా వెనుక సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరం. ట్రంప్ రెండో విడత ఎంపికై శ్వేత సౌధంలో అడుగుపెట్టడమే కీలక మలుపు. కొన్ని వారాల్లో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ సాధ్యమని నమ్ముతున్నాను. మరో 30 మంది ఐరోపా నేతలు, మిత్రులతో చర్చలు జరిపాను. వారు కూడా ఉక్రెయిన్కు సెక్యూరిటీ గ్యారెంటీ విషయంలో సానుకూలం గా ఉన్నారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్తో కలిసి ఆ ప్రాంతంలోకి దళాలను పంపడంపై పనిచేస్తు న్నాం. అవి సరిహద్దుల్లోకి వెళ్లవు.. యుద్ధంలో పాల్గొనవు.. కానీ, ఒప్పందం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో మాత్రం శాంతిని కొనసాగించడానికి అవి ఉంటాయి" అని మేక్రాన్ పేర్కొన్నారు. యుద్ధాన్ని వీలైనంత వేగంగా ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో ఫ్రాన్స్ అధినేత మేక్రాన్ చర్చలు జరిపారు.

## 2 రోజుల్లోనే రూ. 30,77,000 కోట్ల పెట్టుబడులు

గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా



భోపాల్: రెండు రోజుల్లోనే 30 లక్షల 77 వేల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు మధ్యప్రదేశ్ కు వచ్చిన నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్షా ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఎం మోహన్ యాదవ్ మొత్తం బృందాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు. భోపాల్లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ముగింపు కార్యక్రమానికి హాజరైన క్రమంలో పేర్కొన్నారు.. ఒకప్పుడు మధ్యప్రదేశ్ ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారన్న ఆయన, ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.
దీంతోపాటు రాష్ట్రంలో గనులు, ఖనిజాలు కూడా సమృద్ధిగా ఉన్నాయన్నారు. గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయని, రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు. దీంతో మధ్యప్రదేశ్ దేశానికి పత్తి రాజధానిగా మారిందన్నారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ తో రూ. 30,77,000 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాల పై సంతకాలు జరిగాయని అమిత్ షా ప్రస్తావించారు. రెండు రోజుల్లో రెండు వందలకు పైగా భారతీయ కంపెనీలు, రెండు వందలకు పైగా గ్లోబల్ కంపెనీల సాఈఓ లు, ఇరవైకి పైగా యూనికార్న్ వ్యవస్థాపకులు, యాభైకి పైగా దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చారని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్కు కూడా ఒక ముఖ్యమైన రాష్ట్రంగా పరిగణించబడుతుందన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి మంచి వాతావరణం లభిస్తుందని తాను హామీ ఇస్తున్నట్లు చెప్పారు అమిత్ షా. అంతేకాదు ఎంపీ మన దేశ గొప్ప వారసత్వాన్ని కూడా గుర్తు చేస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. దీంతోపాటు 2047 నాటికి మన దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందులో మధ్యప్రదేశ్ ముఖ్యమైన సహకారాన్ని కలిగి ఉంటుందన్నారు.

# ఇరాన్ షాడో ట్యాంకర్లపై అమెరికా ఆంక్షలు



వాషింగ్టన్: ఇరాన్ నుంచి చమురును ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు సరఫరా కాకుండా అడ్డుకొనేందుకు అమెరికా చర్యలు చేపట్టింది. దీంతో షాడో ట్యాంకర్లు, వాటి ఆపరేటర్లు, మేనేజర్లను అమెరికా టార్గెట్ చేస్తూ తాజాగా ఆంక్షలు విధించింది. ఈ విషయాన్ని అగ్రరాజ్య విదేశాంగ శాఖ ప్రకటించింది. వివిధ దేశాలకు చెందిన 30మంది వ్యక్తుల పేర్లు, ట్యాంకర్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఇందులో భారతీయుల పేర్లు కూడా చేర్చినట్లు తెలుస్తోంది. వీరంతా ఇరాన్ చమురు విక్రయాలు, బ్రోకరేజీల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. హాంకాంగ్, యూఏఈలోని చమురు బ్రోకర్లు, నేషనల్ ఇరానియన్ అయిల్ కంపెనీలు ఉన్నాయి.
"ఇరాన్ తరచూ లక్షల పీపాల చమురును ఎగుమతి చేయడానికి రహస్య ట్యాంకర్లు, షిప్పింగ్ కంపెనీలు, బ్రోకర్లపై ఆధారపడుతోంది. ఇలా వచ్చిన నిధులను ఇతర దేశాలను అస్థిరపరిచే చర్యలకు వాడుతోంది. ఇరాన్ చమురు సరఫరా గొలుసుకట్టు వ్యవస్థలను దెబ్బతీయడానికి అమెరికా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగిస్తోంది. ఎవరైనా ఇరాన్తో ఆయిల్ డీల్స్ చేస్తే తమ ఆంక్షల పరిధిలోకి వస్తారు" అని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ వెల్లడించారు.

**ఉక్రెయిన్కు బాసటగా కీవ్కు విదేశీ నేతలు**

ఈ సరికొత్త ఆంక్షల పరిధిలోకి భారత్ లోని కొన్ని కంపెనీలు రానున్నాయి. వీటిల్లో బీఎస్ ఎం మారిటైమ్ లిమిటెడ్ లైబులిటీ పార్టనర్ షిప్, ఆస్టిన్ షిప్ మేనేజ్ మెంట్ ప్రైవేటు లిమిటెడ్, కాస్మోస్ లైన్స్ ఐఎన్ సీ సంస్థలు ఉన్నాయి. ఇవన్నీ ఉద్దేశపూర్వకంగానే ఇరాన్ తో కలిసి చమురు రవాణా, కొనుగోలు, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు అమెరికా పేర్కొంది. వీటితో పాటు ఫ్లక్స్ మారిటైమ్ ఎల్ ఎల్ పీ సంస్థ ఓ నౌకకు టెక్నికల్ మేనేజర్ గా పనిచేసింది. ఆ ఓడ లక్షల టన్నుల ఇరాన్ ముడి చమురును రవాణా చేసిందని అమెరికా ట్రెజరీ డిపార్ట్ మెంట్ పేర్కొంది. ఈసారి ఆంక్షల జాబితాలో ఇరాన్కు చెందిన ఆయిల్ టెర్మినల్స్ కంపెనీని కూడా చేర్చారు. ఈ సంస్థ వ్యాపారానికి సంబంధించిన మొత్తం కార్యకలాపాలను పర్యవేక్షిస్తుందని పేర్కొంది.
ఇరాన్పై వీలైనంత ఆర్థికఒత్తిడిని సృష్టించాలని ట్రెజరీ సెక్రటరీని ఆదేశిస్తూ ఈనెల మొదట్లో ట్రంప్ ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకం పెట్టాడు. ఇదేవిధంగా విదేశాంగ శాఖను కూడా ఆయన ఆదేశించారు. ఇరాన్ చమురు ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయేలా చూడాలన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గెలవాల్సిందే!

- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యూహం
- కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల్లో పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు
- వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు
- పట్టబద్ధుల, ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ బరిలో బీసీ నేతలు
- ప్రధాన అభ్యర్థులుగా వై అశోక్ కుమార్, పూల రవీందర్, మల్క కొమురయ్య
- ఒకే పదవికి పోటీపడే బీసీ అభ్యర్థుల మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణికి యత్నం
- మొదటి ప్రాధాన్యత వేసిన వారు బీసీ అభ్యర్థికే రెండో ప్రాధాన్యత ఓటు వేసే విధంగా చర్చలు
- అంతిమంగా అగ్రకులాల అభ్యర్థులను ఓడించేందుకు వ్యూహం
- పెద్దన్న పాత్ర పోషిస్తున్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధిబీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించేందుకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యూహ రచన చేస్తోంది. రాష్ట్రంలోని కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల్లో పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే
పట్టబద్ధుల, ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికల బరిలో బీసీ నేతలు పోటీ చేస్తున్నారు. కరీంనగర్ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతోతెలంగాణ జన సమితి అభ్యర్థి టీపిటియఫ్ మాజీ అధ్యక్షుడు వై అశోక్ కుమార్ (పద్మశాలి) పోటీ చేస్తున్నారు. ఇదే స్థానం నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ప్రముఖ విద్యా సంస్థల అధినేత మల్కా కొమురయ్య (మున్నూరు కాపు) పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుండి సైతం పలువురు బీసీ అభ్యర్థులు పోటీలో ఉన్నారు.
వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ (మున్నూరు కాపు) పోటీలో ఉన్నారు.
సుందర్ కుమార్ యాదవ్ (యాదవ) పోటీలో ఉన్నారు. కరీంనగర్ పట్టభద్రుల హరికృష్ణ గౌడ్ (గౌడ్) పోటీ చేస్తున్నారు. ఇటు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గెలిపించుకునేందుకు ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు నేతృత్వంలో పటిష్టమైన కార్యచరణ రూపొందించారు. అయితే గతంలో మరెన్నో లేని విధంగా రాష్ట్రంలో బీసీ ఉద్యమం బలోపేతం అవుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనగణనలో బీసీ గణన చేపట్టి అసెంబ్లీలో తీర్మానం సైతం చేశారు. బీసీ గణనలో తక్కువ శాతం చూపారని బీసీ ఇంటలెక్చువల్ ఫోరంతోపటు పలు బీసీ సంఘాలు నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చి బీసీ గణన లో పేరు నమోదు చేసుకొని వారికి అవకాశం ఇస్తూ ఫిబ్రవరి 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు పేరు నమోదు చేయించుకునేందుకు అవకాశం కల్పించింది. బీసీ గణనలో పాల్గొనని బీసీ కులాలకు చెందిన పలువురు నమోదు సైతం చేసుకున్నారు. అయితే గతంలో మరెన్నో విధంగా బీసీ ఉద్యమానికి ప్రభుత్వం తలొగ్గి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ మేధావులు సంఘాల ప్రతినిధులతో సమావేశమై బీసీ గణన విషయంలో ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం బీసీ ఉద్యమంలో దూసుకెళ్తున్న తరుణంలో వచ్చిన పట్టభద్రుల నియోజకవర్గం ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బీసీలను గెలిపించుకోవాలని కంకణం కట్టుకున్నారు.
సుందర్ కుమార్ యాదవ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీలో ఉన్నారు. కరీంనగర్ పట్టభద్రుల హరికృష్ణ గౌడ్ పోటీ చేస్తున్నారు. ఇటు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గెలిపించుకునేందుకు ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు నేతృత్వంలో పటిష్టమైన కార్యచరణ రూపొందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దాదాపు సగం ప్రభావితం చేస్తే ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు ఎమ్మెల్సీలుగా గెలుపొందితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీ సత్తా ఏమిటో తెలుస్తుందని బీసీ మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గెలవాలని బీసీ నేతలు కులాలకతీతంగా ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం కరీంనగర్ లోని హోటల్ మైత్రి రాజకీయ సమాలోచనలో బీసీ ల పాత్రపై ఇంటిలెక్చువల్స్ తో నిర్వహించిన సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, కరీంనగర్ గడ్డ మీద నుండి ఇస్సా ఇజ్జత్ ఉకుమత్ నినాదాన్నిచ్చారు. తాను గతంలో ఎమ్మెల్సీ గా పోటీ చేసినప్పుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి వందల కోట్లు ఖర్చు పెట్టినా, ఓటింగ్ బ్యాలెట్ లో 39 వ నెంబర్ వెతికి మరీ ఓట్లు వేశారని తెలిపారు. కొద్దిపాటి ఓట్లతో ఓడినా కృంగి పోకుండా మీడియా తో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని చెరబట్టిన వాళ్ళని ప్రగతి భవన్ నుండి బయటకు గుంజుతానని చెప్పి ఆ మాట నిలబెట్టుకున్నానన్నారు.
అనంతరం వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉంటే, ఒక సామాజికవర్గం ఎమ్మెల్యేలు, మంత్రులే ఆయనకేంది సహకరించేదని విదేశాలకు పోయింద్రని, నేను నా టీం అహర్నిశలు కష్టపడి గెలిచానని, ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే ఎక్కువ మెజారిటీతో గెలిచే వాడినని, ప్రజల్ని నమ్ముకుని వచ్చినప్పుడు ప్రజా క్షేత్రంలో ఉన్నప్పుడు పార్టీల ప్రాధాన్యత తక్కువ ఉంటదన్నారు. బీసిల్లో చైతన్యం అంటే ఇలా ఉండాలని, బీసీ రాజ్యాధికార దిశకు కరీంనగర్ నుండి ఉద్యమం మొదలు అవుతుందని, ఈరోజు బీసీ నినాదం వింటుంటే అగ్రవర్ణాలకు నిద్ర పట్టట్లేదని, చాలామందికి ఆందోళన భయం మొదలైందిన్నారు.
బీసీలను అణచివేస్తున్నది సింహం అయినా పులి అయినా దాంతో నిలబడి కొట్లాడితే గెలుపు మనదేనని, దాన్ని చంపాల్సిన అవసరం లేదు. రెండు రోజులు నీళ్లు ఆహారం ఇవ్వకుంటే అదే చనిపోతుందని, ఆ ఆహారం ఓటు అయుధం రూపంలో మనవద్దే ఉందని ఉదహరించారు. బీసీలు వినియోగించుకొని రాజ్యాధికారం వైపు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో బీసీ ఇంట్లెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, రాములన్న, మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా, ఓదెల, లతా పటేల్, కాంత, స్వరూప, గట్టయ్య, కనకయ్య, రాజేంద్రప్రసాద్, నర్సింగ్, శ్రీను, ఆకుల స్వామి, బాబన్న, రాజేందర్ ముదిరాజ్, నాంచారి, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ చేసే వరకు అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః అందరికీ న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లోకి వెళ్లి అన్ని విషయాలను వివరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృ్ణష్ణ మాదిగ పిలుపునిచ్చారు. తమకు రావలసిన న్యాయమైన వాటా కోసం మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. సికింద్రాబాద్ బాలంరాయిలోని డ్రీమ్ల్యాండ్ గార్డెన్లో సోమవారం జరిగిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత, హేతుబద్ధత పూర్తిగా లోపించిందని అన్నారు. అన్ని కులాల్లో అసంతృ్ప్తి నెలకొని ఉందని, అందుకే అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మాలలు మినహా ఎస్సీ వర్గీకరణను ఎస్సీలలోని మిగతా 58కులాలు కోరుతున్నాయని అన్నారు.

# ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?

● కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మంత్రి సీతక్క ప్రశ్న ● కాంగ్రెస్‌పై బండి వివాదాస్పద వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ● కేంద్రం నిరుద్యోగులకు మొండిచేయి చూపిందంటూ విమర్శలు ● మత రాజకీయాలు మానుకోవాలని సూచన



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృ్ద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. సూటిగా బండి సంజయ్ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృ్ద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్ధ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు.

భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి అంటూ పిలుపునిచ్చారు. యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదేశంలో యుద్ధ వాతావరణం సృ్ష్టించే ప్రయత్నం మానుకోవాలని.. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు భారతీయుల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాకిస్తాన్తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అభివృ్ద్ధి చెందిన దేశాలతో మనం పోల్చుకోవాలని మంత్రి సతీక్క వ్యాఖ్యలు చేశారు.

## ఎండాకాలం రాకముందే
# హైదరాబాద్‌లో నీటి ఎద్దడి

### కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీ్శ్రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఏ ఒక్కరోజు కూడా నీటి కష్టాల్లేవు. కానీ ఇవాళ ఎండాకాలం రాకముందే.. నీళ్ల కష్టాలు మొదలయ్యాయని హరీ్శ్రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైదరాబాద్లో తాగునీటి కష్టాలు మొలయ్యాయని హరీ్శ్రావు తెలిపారు. హైదరాబాద్లో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. వేసవి రాకముందే బోర్లు ఎండిపోతున్నాయి. ప్రజలు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లు తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంతకు ముందెప్పుడూ హైదరాబాద్లో ఇలాంటి తాగునీటి సంక్షోభం రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదికే పరిస్థితి విషమించింది. దేశంలోనే భూగర్భ జలాలు భారీగా క్షీణించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. సామాన్యులు నీటి ట్యాంకర్ల కోసం భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది అని హరీ్శ్రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని ఊదరగొట్టుకోవడం సిగ్గుచేటు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాం. మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించాం. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడులు దుంకినయి. కాంగ్రెస్ పాలనలో చెరువులు ఎండిపోతున్నాయి. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారంలో మునిగిపోయింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకివ్వాలి

● కేసీఆర్, కేటీఆర్‌కు ఎందుకు అరెస్టు చేయడం లేదు ● బీజేపీ ఇండియా టీమ్..కాంగ్రెస్ పాకిస్థాన్ టీమ్ ● బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాంగ్రెస్పై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీని పాకిస్థాన్తో పోల్చారు. బీజేపీ ఇండియా టీమ్.. కాంగ్రెస్ది పాకిస్థాన్ టీమ్ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ను చిత్తుచిత్తుగా ఓడించాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు బండి సంజయ్. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని, ఆయన పర్యటనతో కాంగ్రెస్ ఓటమి ఖాయం అయ్యిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ జనాభా 4.30 కోట్లు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణనలో 3.70 కోట్లు ఎలా వచ్చారంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు సంబంధించి కేసులు నమోదు చేసింది, విచారణ చేపట్టింది కాంగ్రెస్సే అని, కానీ వారిని అరెస్టు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం ఏంటని కేంద్రమంత్రి మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్కు రేవంత్ సర్కార్ ఇంతవరకూ ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఫార్ములా–ఈ రేస్ కేసులో ఈవెంట్ ఆర్గనైజర్ పేరు ఎందుకు చేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు జరిగితే ఇప్పటివరకూ కేసీఆర్ను ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు. జన్వాడ ఫామ్ హౌస్ కేసు ఏమైందంటూ విమర్శలు గుప్పించారు. లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను తామే అరెస్టు చేశామంటూ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే కేసీఆర్ కేసులను సీబీఐకి అప్పగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ సవాల్ చేశారు. కాగా, కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్ వెళ్లగానే సంజయ్ కార్పొరేటర్గా మారిపోతారని ఎద్దేవా చేశారు. ఇండియా గెలవాలంటే బీజేపీకి ఓటు వేయాలని, పాకిస్థాన్ గెలవాలంటే కాంగ్రెస్కి ఓటు వేయాలని మాట్లాడడంపై ఆగ్రహించారు. అభివృ్ద్ధి, నిరుద్యోగ సమస్యల గురించి మాట్లాడకుండా సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు బండి సంజయ్పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధం అవుతున్నారు. కేంద్రమంత్రి వ్యాఖ్యలు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయంటూ మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది.



# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

● ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదు ● రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ● 14 నెలల్లోనే కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ భవన్లో స్టేషన్ ఘన్పూర్కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి.. 15 నెలల కాలంలోనే అధికార పార్టీని వదిలిపెట్టి బీఆర్ఎస్లో చేరుతున్నారంటే.. కాంగ్రెస్ పాలన ఏ రకంగా ఉందో చెప్పొచ్చని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్లోనూ పట్నం నరేందర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నేతలు టీఆర్ఎస్లో చేరారని అన్నారు. 15 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు కోపం వస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. గత 48 గంటల్లో రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.. మరోవైపు ఎస్ఎల్బీసీ టన్నెల్లో 8 మంది కార్మికులు సొరంగంలో ఇరుక్కు పోయారని కేటీఆర్ అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని తెలిపారు. ఆ ఎన్నికతో గవర్నమెంట్ మారుతుందా.. తలకిందులు అవుతుందా..? అని ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్సీ ప్రచారం కోసం హెలికాప్టర్లో పోయి సిద్దిలాసంగా మాట్లాడుతున్నాడని కేటీఆర్ దుయ్యబట్టారు. ఒకవైపు.. రైతుల ఆత్మహత్యలు, 8 మంది కార్మికులు ఇరుక్కుపోతే.. సోయి లేకుండా గాల్లో చక్కర్లు కొడుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే మళ్లీ తాజాగా 36వ సారి ఢిల్లీకి పోయిండు.. 35 సార్లు ఢిల్లీ వెళ్లి ఏం పీకారు.. 36వ సారి పోయి పీకేదేంది అంటూ ధ్వజమెత్తారు. హామీలు ఇచ్చి అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. 36వ సార్లు ఢిల్లీకి వెళ్లి కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నాడు.. రాష్ట్రానికి హోం మంత్రి, విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి లేదు.. మంత్రులను నియమించుకోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ను, ఆయన ఆనవాళ్లను మాయం చేస్తానని అంటున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారిలేస్తే కేసీఆర్ జపం చేయని రోజు ఉండదు.. నిద్రలో కూడా కేసీఆరే యాదికి వస్తారని తెలిపారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు దగ్గరి దోస్తులకు ఇలా చెప్పుకున్నాడు.. మనం గెలుస్తలేం.. ప్రతిపక్షంలో ఉండి గట్టిగా కొట్లాడాలి.. కేసీఆర్ ఉన్నన్ని రోజుల గెలువం అని చెప్పుకున్నాడు.. కానీ ప్రజలు లక్కీలాటరీలో రేవంత్ రెడ్డిని గెలిపించారని కేటీఆర్ తెలిపారు. లక్ష రూపాయలు కేసీఆర్ ఆడపిల్ల పెళ్లికి ఇస్తుంటే.. తాము అధికారంలోకి వస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని రేవంత్ రెడ్డి ఆడపిల్లల మనసు కొల్లగొట్టాడని కేటీఆర్ అన్నారు. రైతన్నలను కూడా అదే విధంగా మోసం చేశాడు.. కేసీఆర్ బిచ్చమేసినట్లు 10 వేలు ఇస్తే, తాను 15 వేలు ఇస్తానని.. కేసీఆర్ లక్ష రుణమాఫీ చేస్తే, తాను 2 లక్షలు మాఫీ చేస్తానని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుంది.. రోజుకు ఒక్కరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని కేటీఆర్ పేర్కొన్నారు

# ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి

### విద్యారంగ ఉపాధ్యాయ ఉద్యమాల నేత వై. అశోక్ కుమార్ ను టీచర్ ఎమ్మెల్సీగా గెలిపించండి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉపాధ్యాయ అధ్యాపక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రెస్క్లబ్లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి,బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ గారు మాట్లాడుతూ విద్యారంగా మీద ఉపాధ్యాయ సమస్యల పైన గత 36 సంవత్సరాలుగా పోరాడిన వై అశోక్ కుమార్ గారికి మొదటి ప్రాంతా ఓటు వేసి గెలిపించాలని టీచర్లకు పిలువునిచ్చారు.విధాన పరిషత్ ఎన్నికల రంగం లో ముఖ్యంగా ఉపాధ్యాయ ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఒకవైపు ఉపాధ్యాయ ఉద్యమాల్లో పనిజేసిన వారు , మరొకవైపు విద్యావ్యాపారులు పోటీలో ఉన్నారు. మరొక పార్శ్వం లో శ్రామిక వర్గాలకు చెందిన వారు, శ్రమను దోచుకొని సంపన్నులైన వారి మధ్యన పోటీ జరుగుతోంది. ధనికులు ప్రైవేటు విద్యా వ్యాపారులు ఓట్లను కొనుగోలు చేసి గెలుస్తారు అనే ధీమాతో పోటీ చేస్తున్నారన్నారు. మేధావులైన ఉపాధ్యాయులు ధన రాజకీయాలను ఓడించాలని కోరారు . కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతానని అన్నారు పెద్దపల్లి ప్రెస్ మీట్లో పెన్షనర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీవన్ రాజు, సీనియర్ ఉపాధ్యాయులు కోల రాజమల్లు ,నేదునూరి కనకయ్య, దేవదానం, యుటిఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పోచయ్యలు పాల్గొన్నారు.




# ఇదేమి సంక్షేమం..?

● హాస్టళ్లు, కాలేజీలు..గురుకుల పాఠశాలకు అద్దె భవనాలే దిక్కు ● 16లక్షల75వేలమంది విద్యార్థుల ఫీజులు బకాయిలు ● విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్న కాలేజీ యాజమాన్యాలు ● వెంటనే బకాయిలు చెల్లించాలని బీసీల డిమాండ్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సమస్యలకు పరిష్కారం దక్కదా అని బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలనకు బ్రాండ్ అంబాసిడర్లము మేమే అని తేల్చి చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. కాలేజీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, కళాశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. బీసీల దళపతి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృ్ష్ణయ్య నేతృత్వంలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులను కలిసి వినతి పత్రాలను ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని బీసీలు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్ళు, 271 బి.సి. గురుకుల పాఠశాలలు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నవి. హాస్టళ్ళు మొత్తానికి మొత్తం అద్దె భవనాలలో నడుస్తున్నాయి. అద్దె భవనాలలో సరియైన వసతి, సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం అద్దె రూపంలో వందల కోట్లు వెచ్చిస్తున్నారు. కాలేజీలు హాస్టల్లో ప్రారంభమై 15 సంవత్సరాలు గడుస్తు న్నాయి. కానీ ఒక్క సొంత భవనం లేదు. అన్ని ప్రభుత్వ ఆఫీసులకు సొంత భవనాలునిర్మించారు కానీ బీసీ హాస్టళ్ళకు సొంత భవనాలు లేవు. ఇటీవల సంఘం తరవున ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి కాలేజీ హాస్టళ్ళకు, గురుకుల పాఠశాలలకు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయించాలని బీసీ నేత కృ్ష్ణయ్య విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రధానమంత్రి స్పందించి బడ్జెట్ విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు సంఘం నాయకులతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణానికి స్థలాలు కేటాయిస్తూ ప్రతిపాదనలు పంపితే బడ్జెట్ అంచనాలతో పంపితే 60 నుంచి 80 శాతం బడ్జెట్ గ్రాంట్ గా ఇస్తామని హామి ఇచ్చారు. 16లక్షల75వేలమంది విద్యార్థుల ఫీజులు చెల్లించాలని, కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్నారు – విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు వందల కోట్లు కూడా చెల్లించడం లేదని అందుకు ప్రభుత్వంపై వత్తిడి పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు, కార్యాలయాల ముట్టడికి బీసీలు సన్నద్ధమవుతున్నారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదు. గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులు అంటే పట్టించుకోవడం లేదు. తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసాము. కానీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవధికంగా బంద్ చేస్తామని ఆర్. కృ్ష్ణయ్య హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11నెలలు నడుస్తున్న ఇంతవరకు బకాయిలు చెల్లించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఈ 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు రూ.80వేల కోట్లయితే ఆదాయం ఏంటంటే ఒక లక్ష కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని కృ్ష్ణయ్య డిమాండ్ చేస్తున్నారు.

# చిన్నారులను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః చిన్నారులను విక్రయిస్తున్న ముఠాను మాల్కాజ్గిరి ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్బాబు మీడియాకు వెల్లడించారు. నిందితులు గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్లో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి నలుగురు చిన్నారులు రక్షించి, 11 మందిని అరెస్ట్ చేశారు.

## తెలంగాణ ప్రభుత్వము
### ఎక్స్ట్రార్డినరీ
### పబ్లిష్డ్ అథారిటీ

Gazette No. 08/2025

ఫైల్ నెం. G2/1168/2024 తేది: 03-02-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారం

### ఫారం. VII
### (Declaration) రూఢీ ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా **బిజినపల్లి** మండలములోని **పోలేపల్లి** గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 మార్కేండేయ లిఫ్ట్ యొక్క పోలేపల్లి కెనాల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ. **7.19** గంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **మార్కేండేయ లిఫ్ట్ యొక్క పోలేపల్లి కెనాల్** నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని **జిల్లా కలెక్టర్** నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **7.19** గుం॥ భూమి **మార్కేండేయ లిఫ్ట్ యొక్క పోలేపల్లి కెనాల్** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**గ్రామము: పోలేపల్లి మండలం: బిజినపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్**

| క్ర సంఖ్య | సర్వే నెం. ఎ.స్.డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ఆరుతడి/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు: చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు: వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 237 | పట్టా | మెట్ట | 0.15 | నందిపేట చెన్నమ్మ భర్త తిరుపతయ్య (0.01)<br>నందిపేట పెద్దచెన్నమ్మ భర్త సింగోటం (0.01)<br>జొర్రు శివయ్య తండ్రి కర్రెయ్య (0.04)<br>జత్తుల శేఖర్ తండ్రి నారాయణ (0.01)<br>జత్తుల శివ తండ్రి నారాయణ (0.08)<br>యం. బాల్ కొండయ్య తండ్రి యం. శివ<br>బి. పెద్ద మల్లమ్మ భర్త మాసయ్య<br>బి. చిన్న మల్లమ్మ భర్త మాసయ్య<br>ఎ. మల్లయ్య తండ్రి ఆశన్న<br>బి. రాములు తండ్రి ఎల్లయ్య<br>జి. పెద్ద చిన్నమ్మ భర్త శింగోటం<br>బి. శివయ్య తండ్రి నారాయణ<br>బి. రామస్వామి తండ్రి నారాయణ<br>జి. శివయ్య తండ్రి కర్రెన్న<br>బి. స్వాతి భర్త మల్లయ్య<br>ఆర్. సత్తయ్య తండ్రి బాలపీరు | 236 | విబి | 211 | 238 | లేవు | లేవు | పైప్ లైన్ | 2 |
| 2 | 238 | పట్టా | మెట్ట | 0.22 | మారెపల్లి శంకర్ గౌడు తండ్రి నాగయ్య గౌడు<br>మారెపల్లి ప్రేమ్ గౌడు తండ్రి నాగయ్య గౌడు 0.13<br>మారెపల్లి సురేష్ గౌడు తండ్రి నాగయ్య గౌడు<br>నంది పేట నాగమ్మ భర్త నర్సింహ్మ (0.04)<br>నందిపేట సింగోటం తండ్రి మాసయ్య (0.02)<br>నంది పేట తిరుపతయ్య తండ్రి మాసయ్య (0.03)<br>బి. కళావతమ్మ భర్త సాయిరెడ్డి<br>నక్క జానకిరాములు తండ్రి చెన్నయ్య | 239 | విబి | 237 | 240 | లేవు | లేవు | బోర్ పైప్ లైన్ షెడ్ | 1<br>4 |
| 3 | 239 | పట్టా | మెట్ట | 0.04 | రాచూరి బీరయ్య తండ్రి బాలపీరు (0.02) రోడ్ (0.02)<br>ఆర్. నిర్మల భర్త శివ<br>ఆర్. పెద్ద ఎల్లమ్మ భర్త సత్తయ్య<br>ఆర్. మల్లయ్య తండ్రి బాలపీరు<br>ఆర్. శివయ్య తండ్రి బాలపీరు<br>ఆర్. ఈరమ్మ భర్త బాలపీరు<br>ఆర్. సత్తయ్య తండ్రి బాలపీరు | 235 | 238 | 236 | 240 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 4 | 240 | పట్టా | మెట్ట | 0.32 | పిట్టెల నారమ్మ భర్త రాంచంద్రయ్య (0.06)<br>జాజాల శాంతమ్మ భర్త రాజు (0.02)<br>పిట్టెల. అలివేలు భర్త నారాయణ (0.02)<br>పిట్టెల. తిరుపతయ్య తండ్రి నారాయణ (0.04)<br>పి. అంజనేయులు తండ్రి లక్ష్మయ్య (0.02)<br>పిట్టెల మల్లయ్య తండ్రి లక్ష్మయ్య (0.02)<br>ఉప్పెనమోని మైబు తండ్రి లక్ష్మయ్య (0.03)<br>ఉప్పెనమోని తిరుపతయ్య తండ్రి లక్ష్మయ్య (0.03)<br>ఉప్పెనమోని బొందయ్య తండ్రి కొండయ్య (0.08)<br>ఉ. అంజనేయులు తండ్రి లక్ష్మయ్య<br>ఉ. ఎల్లస్వామి తండ్రి చిన్న బాలయ్య<br>ఉ. శివకుమార్ తండ్రి వెంకటస్వామి<br>పి. అలివేలమ్మ భర్త బాలయ్య<br>ఉ. మణెమ్మ భర్త సత్యనారయణ<br>ఉ. బాలస్వామి తండ్రి రాములు<br>జె. బాలరాజు తండ్రి చంద్రయ్య<br>ఉ. శ్రీను తండ్రి లక్ష్మయ్య | 241 | విబి | 239 | 243 | మామిడి | 1 | పైప్ లైన్ | 3 |
| 5 | 242 | పట్టా | మెట్ట | 0.15 | ఉప్పెనమోని శ్రీనివాసులు తండ్రి అంజనేయులు (0.04)<br>ఉప్పెనమోని బాలస్వామి తండ్రి చిన్న బాలయ్య (0.11)<br>ఉ. మణెమ్మ భర్త సత్యనారాయణ<br>టి. శివలీల భర్త బాలస్వామి<br>సంద మాధవ్ తండ్రి శ్రీనివాసులు<br>యన్. సిరి తండ్రి పుల్లారెడ్డి<br>సంద శ్రీనివాసులు తండ్రి బాలయ్య<br>సంద తిరుపతయ్య తండ్రి బాలయ్య<br>యం. వెంకట రెడ్డి తండ్రి రాంరెడ్డి ఉ. బుర్రయ్య తండ్రి చిన్న హన్మంతు<br>ఉ. శ్రీను తండ్రి లక్ష్మయ్య<br>ఉ. వెంకటయ్య తండ్రి కొండయ్య<br>ఉ. బిందయ్య తండ్రి కొండయ్య<br>ఉ. కిష్టమ్మ భర్త లక్ష్మయ్య<br>జి. సత్యనారయణ తండ్రి లక్ష్మయ్య<br>జి. కృష్ణయ్య తండ్రి లక్ష్మయ్య<br>ఉ. తిరుపతయ్య తండ్రి లక్ష్మయ్య<br>ఉ. అంజనేయులు తండ్రి లక్ష్మయ్య | 246 | 243 | 241 | 245 | మామిడి | 1<br>1 | పైప్ లైన్ | 2 |
| 6 | 244 | పట్టా | మెట్ట | 0.21 | కొండయ్య తండ్రి అంజనేయులు (0.11)<br>సంజ నిరంజన్ తండ్రి మల్లయ్య (0.01)<br>సంజ తిరుపతయ్య తండ్రి సాయిలు (0.09)<br>యన్. లక్ష్మి భర్త నిరంజన్<br>యస్. జయంత్<br>లక్ష్మణ్ తండ్రి లక్ష్మణ్<br>సంద మల్లయ్య తండ్రి రాములు<br>కె. కృష్ణ తండ్రి రమేష్<br>తిరుపతయ్య తండ్రి సాయన్న<br>ఎస్. బాలస్వామి తండ్రి నారాయణ<br>ఎస్. వెంకటయ్య తండ్రి సాయన్న<br>యం. శారద భర్త శంకర్ గౌడు<br>ఎస్. హన్మంతు తండ్రి సాయన్న<br>యం. శారద భర్త శంకర్ గౌడు<br>ఎస్. నారాయణ తండ్రి సాయన్న | 245 | విబి | 243 | 245 | మామిడి | 6 | బోర్ పైప్ లైన్ | 1 |
| 7 | 245 | పట్టా | మెట్ట | 0.19 | ఉప్పెనమోని బాలస్వామి తండ్రి చిన్న బాలయ్య (0.07)<br>రఘుపతిపేట ఎల్లమ్మ భర్త సత్తయ్య (0.06)<br>ఉప్పెనమోని రాంచంద్రయ్య తండ్రి రాములు (0.05)<br>ఉప్పెనమోని అంజనేయులు తండ్రి చిన్న బాలయ్య (0.01)<br>ఉ. తిరుపతయ్య తండ్రి లక్ష్మయ్య<br>ఉ. అంజనేయులు తండ్రి లక్ష్మయ్య<br>జి. సత్యనారాయణ తండ్రి పెద్ద సాయిలు<br>యన్. శివ తండ్రి రాములు<br>ఉ. బుర్రయ్య తండ్రి చిన్న హన్మంతు<br>ఉ. వెంకటయ్య తండ్రి కొండయ్య<br>ఉ. కృష్ణయ్య తండ్రి చిన్న బాలయ్య<br>ఉ. రాంచంద్రయ్య తండ్రి రాములు<br>ఉ. మణెమ్మ భర్త సత్యనారాయణ<br>ఉ. బాలస్వామి తండ్రి రాములు<br>ఉ. నాగమ్మ భర్త రాములు<br>ఉ. బాలకృష్ణ తండ్రి సత్యనారాయణ<br>వి. మైబూస్ తండ్రి లక్ష్మయ్య<br>ఇ. పద్మ భర్త ఇ. శివ<br>యం. ప్రభాకర్ తండ్రి ఈశ్వరయ్య<br>వి. రాములు తండ్రి మాసయ్య<br>వి. యల్లయ్య తండ్రి మాసయ్య<br>వి. అంజనమ్మ భర్త అంజనేయులు<br>ఉ. శివకుమార్ తండ్రి వెంకటస్వామి<br>ఉ. ఎల్లస్వామి తండ్రి చిన్న బాలయ్య<br>ఎ. సత్తెమ్మ భర్త బాలస్వామి<br>ఆర్. యాదయ్య తండ్రి సత్తయ్య<br>ఎల్లమ్మ భర్త సత్యన్న<br>ఆర్. అనసూయ భర్త యాదయ్య<br>ఆర్. రాములమ్మ భర్త రాంచంద్రయ్య<br>ఆర్.తిరుపతయ్య తండ్రి నారాయణ<br>ఉ. శ్రీను తండ్రి లక్ష్మయ్య<br>ఉ. బొందయ్య తండ్రి కొండయ్య<br>జి. లక్ష్మయ్య తండ్రి చిన్న నాగయ్య<br>ఆర్. రాంచంద్రయ్య తండ్రి నారాయణ | 246 | విబి | 244 | 249 | లేవు | లేవు | పైప్ లైన్, షెడ్ | 3<br>1 |
| 8 | 249 | పట్టా | లేవు | 0.19 | ఉప్పెనమోని రాంచంద్రయ్య తండ్రి రాములు (0.01)<br>ఉప్పెనమోని అంజనేయులు తండ్రి లక్ష్మయ్య (0.001/2)<br>ఉప్పెనమోని మణెమ్మ భర్త సత్యనారాయణ (0.08)<br>ఉప్పెనమోని అంజనేయులు తండ్రి చిన్న బాలయ్య (0.001/2)<br>కుమ్మరి నాగమణి భర్త అంజనేయులు (0.04)<br>కుమ్మరి సాయన్న తండ్రి బాలస్వామి (0.05)<br>ఉ. చంద్రకళ భర్త బుర్రయ్య<br>ఉ. మైబూస్ తండ్రి లక్ష్మయ్య<br>ఎకె. నాగరాజు తండ్రి అంజనేయులు<br>కె. యాదయ్య తండ్రి అంజనేయులు<br>ఉ. వెంకటయ్య తండ్రి కొండయ్య<br>ఉ. మణెమ్మ భర్త సత్యనారాయణ<br>ఉ. బొందయ్య తండ్రి కొండయ్య<br>ఉ. రాంచంద్రయ్య తండ్రి రాములు<br>ఉ. ఎల్లస్వామి తండ్రి చిన్న బాలయ్య<br>కె. బాలస్వామి తండ్రి చిన్న రామయ్య<br>ఉ. శ్రీను తండ్రి లక్ష్మయ్య<br>ఉ. తిరుపతయ్య తండ్రి లక్ష్మయ్య<br>ఉ. అంజనేయులు తండ్రి లక్ష్మయ్య<br>కె. బుచ్చమ్మ భర్త చిన్న బుణయ్య<br>ఎకె. సాయమ్మ భర్త బాలస్వామి | 248 | విబి | 245 | 250 | టేకు | 1 | బోర్ పైప్ లైన్ | 1 |
| 9 | 250 | పట్టా | మెట్ట | 0.27 | బిక్కి తిరుపతయ్య తండ్రి శాంతయ్య (0.05)<br>బొక్కి చిన్న లక్ష్మమ్మ భర్త శాంతయ్య (0.05)<br>బొక్కి తిరుపతయ్య తండ్రి భీమయ్య (0.03)<br>బొక్కి రాములు తండ్రి భీమయ్య (0.01)<br>బొక్కి అనంతమ్మ భర్త రాములు (0.05)<br>బొక్కి శ్రీకాంత్ తండ్రి మల్లయ్య (0.08)<br>బి. తిరుపతయ్య తండ్రి శాంతయ్య<br>బి. హైమావతి భర్త ఉ. కృష్ణ<br>బి. శివ తండ్రి రాములు<br>కె. కృష్ణవేణి భర్త యాదయ్య<br>బి. చంద్రకళ భర్త పర్వతాలు<br>బుచ్చమ్మ భర్త తిరుపతయ్య<br>దుబ్బ అరుణ భర్త గోవర్ధన్<br>బి. లక్ష్మమ్మ భర్త శాంతయ్య<br>బి. పాండు తండ్రి తిరుపతయ్య<br>బి. శ్రీకాంత్ తండ్రి మల్లయ్య<br>బి. శాంతయ్య తండ్రి భీమయ్య | 256 | విబి | 249 | 251 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 10 | 251 | పట్టా | మెట్ట | 0.09 | బిక్కి శివకుమార్ తండ్రి తిరుపతయ్య (0.03)<br>బొక్కి పెంటయ్య తండ్రి పెద్ద బాలయ్య (0.03)<br>బొక్కి రాములు తండ్రి తిరుపతయ్య (0.03)<br>బి. తిరుపతయ్య తండ్రి శాంతయ్య<br>బుచ్చమ్మ భర్త తిరుపతయ్య<br>దుబ్బ అరుణ భర్త గోవర్ధన్<br>బి. మల్లయ్య తండ్రి తాతయ్య<br>బి. అనంతమ్మ భర్త రాములు<br>బి. చంద్రకళ భర్త పర్వతాలు<br>బొక్క లక్ష్మణ్ తండ్రి తిరుపతి తండ్రి బాలు | 250 | విబి | 250 | 252 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 11 | 252 | పట్టా | మెట్ట | 0.06 | బిక్కి బాలస్వామి తండ్రి చిన్న బాలయ్య ఎ(0.01)<br>బొక్కి పెంటయ్య తండ్రి పెద్ద బాలయ్య (0.02)<br>బొక్కిశివకుమార్ తండ్రి తిరుతపయ్య (0.03)<br>బి. రాములు తండ్రి తిరుపతయ్య<br>బి. ఈశ్వరమ్మ భర్త బాలస్వామి<br>బి. ఈశ్వరయ్య తండ్రి బాలయ్య<br>బి. తిరుతపయ్య తండ్రి శాంతయ్య<br>బి. చిన్న బాలస్వామి తండ్రి చిన్న బాలయ్య<br>బి. తిరుపతయ్య తండ్రి భీమయ్య<br>బి. రాజశేఖర్ రెడ్డి తండ్రి మాణిక్య రెడ్డి | 255 | విబి | 251 | 253 | లేవు | లేవు | లేవు | లేవు |
| 12 | 253 | పట్టా | మెట్ట | 0.35 | బొక్కి తిరుపతయ్య తండ్రి భీమయ్య (0.02)<br>బొక్కి తిరుపతయ్య తండ్రి శాంతయ్య (0.14)<br>బొక్కి రవి తండ్రి హన్మంతు (0.11)<br>బొక్కి రాములు తండ్రి భీమయ్య (0.01)<br>బొక్కి శాంతయ్య తండ్రి భీమయ్య (0.01)<br>బొక్కి పెద్ద మల్లయ్య తండ్రి తాతయ్య (0.03)<br>బొక్కి చంద్రకళ భర్త పర్వతాలు (0.03)<br>బి. చిన్న మల్లయ్య తండ్రి శాంతయ్య<br>బి. సరోజ భర్త తిరుపతయ్య<br>బుచ్చమ్మ భర్త తిరుపతయ్య<br>డి. అరుణ భర్త గోవర్ధన్<br>బి. బాలరాజు తండ్రి బాలస్వామి<br>బి. అనసూయ భర్త బాలరాజు<br>ఉ. రవిందర్ తండ్రి హన్మంతు<br>ఉ. జానకిరాములు తండ్రి హన్మంతు<br>ఉ. రవి తండ్రి హన్మంతు | 285 /28 | విబి | 252 | 285 /2 | లేవు | లేవు | పైప్ లైన్ | 2 |
| 13 | 254 | పట్టా | మెట్ట | 0.05 | బిక్కి బాలస్వామి తండ్రి చిన్న బాలయ్య (0.01 1/2)<br>బొక్కి పెంటయ్య తండ్రి పెద్ద బాలయ్య (0.01 1/2)<br>బొక్కి శివకుమార్ తండ్రి తిరుతపయ్య (0.02)<br>జి. శేఖర్ తండ్రి కర్రెన్న<br>జి. రామకృష్ణ తండ్రి కర్రెన్న | 285 /28 | విబి | 252 | 285 /2 | లేవు | లేవు | లేవు | లేవు |
| 14 | 274 | పట్టా | మెట్ట | 0.24 | రాత్లవత్ లచ్చ్య తండ్రి శక్రు (0.12)<br>రాత్లవత్ జమి భర్త బద్య (0.12)<br>జి. మాసమ్మ భర్త రాంచంద్రయ్య<br>జి. అలివేలమ్మ భర్త రాంచంద్రయ్య | 285 /26 | విబి | 285 /53 | 285 /36 | లేవు | లేవు | లేవు | లేవు |
| 15 | 285 | పట్టా | మెట్ట | 1.07 | ఈర్లు మంజుల భర్త నర్సింహులు (0.22)<br>రామునమోని నర్సింహులు తండ్రి సత్తయ్య (0.08)<br>రామునమోని చంద్రమ్మ భర్త హన్మంతు (0.05)<br>గొల్ల సత్యన్న తండ్రి భీమయ్య (0.10)<br>తిరుపతయ్య తండ్రి బొక్కి భీమయ్య (0.01)<br>రోడ్ (0.01)<br>కె. బుచ్య తండ్రి కె. రాములు<br>జె. తారమ్మ భర్త రాములు<br>ఎజె. రవి తండ్రి దేవులా<br>జె. బాలమ్మ భర్త కృష్ణ<br>జె. గోపాల్ తండ్రి దేవులా<br>జె. లక్ష్మణ్ తండ్రి దేవులా<br>కె. హసలి భర్త బక్కసోమ్లా<br>కె. రోజులా భర్త బి. సోంలా<br>కె. కమ్లి భర్త బద్యా<br>కె. బాలమ్మ భర్త గోప్య<br>యం. లోక్య తండ్రి సక్రు<br>యం. హన్మ్య తండ్రి లోక్య<br>యం. మక్రు తండ్రి పెద్ద రాములు<br>యం. శ్రీను తండ్రి లచ్యా<br>యం. లచ్యా తండ్రి తావురు<br>యం. చంద్రు తండ్రి సందియ<br>యం. రాములు తండ్రి నందియ<br>కె. నారమ్మ భర్త దర్మ<br>ఆర్. రవి తండ్రి చంద్రు<br>బద్య తండ్రి సక్రు | 285 /27 | విబి | 274 | 285 /10 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 7.19 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్య మైనచో, ఆ ఖనిజాలు ప్రాజక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే) యూనిట్ - 1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు
సం/ అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు
సం/ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.724/LA-PP/ADVT/PUB/2024-25

# హరహర మహాదేవ శంభో శంకర

## నేడు భక్తుల కోర్కెలు తీర్చే మహా శివరాత్రి

## వేకువ ఝాము నుంచే కిటకిటలాడుతున్న శైవక్షేత్రాలు




**శివయ్యకు భక్తులంటే ప్రీతి. భక్తులకు శివుడంటే నమ్మకం. అందుకే భక్తులు మహాదేవుడిని రోజూ స్తుతిస్తూ నిత్య శివరాత్రి జరుపుకొంటారు. ఆద్యంత రహితుడిని ఎన్నిసార్లు స్తుతించినా తనివితీరదంటూ పక్షానికి, మాసానికీ, సంవత్సరానికీ.. ఒక్కో శివరాత్రి పేరుతో శివుడిని ఆరాధిస్తారు. వాటన్నింటిలో విశిష్టమైనది మాఘ బహుళ చతుర్దశి నాటి మహా శివరాత్రి రోజు ఏం చేయాలి? శివారాధన ఎలా చేయాలి?**

మహాశివరాత్రి ) పరమశివునికి ఎంతో ప్రీతికరమైన రోజుగా మన ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. ఆ రోజు ప్రతిఒక్కరూ ఉపవాసం, జాగరణ ఉండటం, రోజంతా శివనామస్మరణతో గడపడం, ప్రదోషవేళయందు శివుని అభిషేకించడంతో పాటు విశేషించి శివుడికి బిల్వార్చన, రుద్రాభిషేకం వంటివి చేయడం శ్రేయస్కరం. ఉపవాసం అంటే ఉపం ఆవాసం. అంటే శివనామస్మరణతో శివుడికి దగ్గరగా ఉండటం. ఈ పర్వదినాన ఎలాంటి ఆహారం తీసుకోకుండా శివుడిని పూజించడం, అభిషేకించడం వంటివి చేయాలి. ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యపరిస్థితుల రీత్యా పూర్తి ఆహార నియమాలు పాటించలేనివాళ్లు ద్రవ పదార్థాలతో, శంకరుడిని అభిషేకించిన ప్రసాదాలతో ఉపవాస నియమాలను భక్తిశ్రద్ధలతో పాటిస్తే పుణ్యఫలం దక్కుతుంది. శివరాత్రి రోజున జాగరణ ఉండటం వల్ల రాత్రి పూట చేసే శివార్చన, శివాభిషేకం వల్ల శరీరంలో తేజస్సు వస్తుంది. అలాగే, భగవంతుడి మీద సాధకులకు, మోక్షమార్గంలో ప్రయత్నించేవారికి ఇది విశేష సమయం. అలాగే, గృహస్థులకు ఆయురారోగ్యపరంగా పుణ్యార్చన పరంగా, శుభఫలితాలు లభిస్తాయని ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి.


### మహాశివరాత్రి పూజ ఫలాలు

గరుడ పురాణంలో అనేక ద్రవ్యాలతో చేసి పూజిస్తే ఏయే ఫలాలు పొందవచ్చో చెప్పబడినది. విభూతి పెట్టకోవడమెందుకు? రెండు పాళ్ళ కస్తూరి నాలుగు పాళ్లు చందనం, మూడుపాళ్లు కుంకుమ కలిపి శివలింగాన్ని చేసి పూజిస్తే శివసాయుజ్యం లభిస్తుంది. వాసనగల పుష్పాలతో లింగం తయారు చేసి పూజిస్తే భూమిని, రాజ్యాన్ని పొందవచ్చు, స్వచ్ఛమైన ప్రదేశంలో కపిల గోవుల పేడతో శివలింగం చేసి పూజిస్తే ఐశ్వర్యం కలుగుతుంది. దీనిని గోశకలింగ అంటారు. నాలుకాలింగం అనగా ఇసుకతో లింగం చేసి పూజిస్తే విద్యాధరత్యం తదుపరి శివసాయిజ్యం కలుగుతుంది. యవగోదూమశాలిజలింగం అనగా జొన్నలు, గోధుమలు, బియ్యం కలిపి పిండి పట్టించి ఆ పిండితో లింగాన్ని చేసి పూజిస్తే పుత్ర లాభం కలుగుతుంది. ధనం వర్ధిల్లుతుంది. సీతాఖండలింగం-పటిక బెల్లంతో లింగం చేసి పూజిస్తే ఆరోగ్యం కలుగుతుంది. తిలపిష్టలింగం-నువులను పచ్చి ముద్దతో లింగం చేసి పూజిస్తే కోరికలు నెరవేరతాయి. భస్మలింగం-భస్మలింగం పూజ సర్వఫలప్రదం, గుడలింగయిబెల్లంతో కాని, చెక్కరతో కాని చేసి పూజిస్తే సుఖాలన్ని కలుగుతాయి. వంశాంకుర లింగం-వెదురు చిగుళ్ళతో లింగం చేసి పూజిస్తే వంశం నిలుస్తుంది. పిష్టిలింగం, పిండి లింగం విదాయప్రదం, దధిమగ్ద లింగం-పెరుగులో నీళ్ళు వత్తి లింగం చేసి పూజిస్తే సంపద, సుఖం వస్తాయి. ధాన్యలింగం-ధాన్యప్రదం ధాత్రి లింగం సిరికాయలతో లింగం చేసి పూజిస్తే ముక్తిప్రదం నవనీత (వెన్న) లింగం-అపమృత్యుని వారకం కర్పూరలింగం ముక్తి ప్రదం అయస్కాంత లింగం అయస్కాంతాన్ని లింగాకారంగా చేసి పూజిస్తే సిద్ధిని కలిగిస్తుంది. మైకిక లింగం ముత్యాల భస్మంతో చేసిన లింగం సౌభాగ్యాన్నిస్తుంది. సువర్ణలింగం-బంగారు లింగం మహాముక్తిప్రదం, రజిత లింగం-వెండి లింగం సంపత్కరం, పిత్తల లింగం-కాంస్యలింగం (ఇత్తడి, కయ లింగాలు) ముక్తినిస్తాయి. త్రిపులింగం-ఆయసలింగం సిసలింగం (తగరం, తుత్తం, ఇనుము) శతృనాశకాలు అష్టధాతు లింగం-సర్వసిద్ధిప్రదం. అష్టలోహ లింగం-కుష్ఠు వ్యాధిహరం వైఢూర్యలింగం-సర్వకామప్రదం, పాదరస లింగం-మహైశ్వర్యప్రదం. రాగి, సీసం, శంఖం, నుము, గాజు మున్నగు వాటితో తయారు చేసిన లింగాలు కలియుగంలో వాడరాదు.



**శివునికి ఏ అభిషేకం వలన ఏం ఫలితములు కలుగుతాయి?**

పాలు, సర్వసౌఖ్యములు, తేనతో కుబేరుని అనుగ్రహం, తేజోవృద్ధి, పెరుగుతో ఆరోగ్యం, బలము, నెయ్యితో ఐశ్వర్య ప్రాప్తి, చక్కెరతో దుఃఖనాశనం, అరటిపళ్ళు మనశ్శాంతి, కొబ్బరి నీరుతో సకల అరిష్ట నివారణ, నల్లద్రాక్షరసంతో కార్యసిద్ధి, ధనప్రాప్తి, సపోటారసంతో వీర్యవృద్ధి, చెరుకు రసంతో ధనప్రాప్తి, సర్వసుఖప్రాప్తి, మామిడి రసంతోదీర్ఘవ్యాధి నివారణ, దానిమ్మ రసంతో కార్య విజయం, అవిశె నూనెతో కీర్తిప్రతిష్టలు, వేపనూనెతో మనశ్శాంతి, కొబ్బరి నూనెతో కలహాల నివారణ, నువ్వుల నూనెతో శతృనాశనం, అష్టమూలికా తైలంతో గృహశాంతి, ఆవనూనెతో శతృవినాశనం, విప్పనూనెతో భోగభాగ్యాలు, కుంకుమతో, అపారాధన ప్రాప్తి, పసుపుతో సౌభాగ్యప్రాప్తి, చందనంతో మనోభార నివారణ, కస్తూరితో చక్రవర్తి యోగం, శొంఠి పొడి నీరుతో దుష్టపీడ నివారణ, విభూదితో శివానుగ్రహము, గంధంతో పుత్రలాభం, బిల్వపత్రాలు దీర్ఘాయుష్షు.. స్వస్తి.



**విభూతి పెట్టకోవడమెందుకు?**

ప్రతి పురుషుడు స్నానం చేసిన వెంటనే నొసట విభూతి పెట్టుకుంటుంటారు. శివునకు అత్యంత ప్రీతికరమైన విభూతిని ప్రతి ఒక్కరూ ధరించవచ్చు. అనారోగ్యంతో బోధపడేవారు స్నానం చేయలేనప్పుడు అత్యవసర సమయాల్లో తల మీంచి స్నానం చేయవలసిన అవసరం వస్తే విభూతిని రాసుకొని కొంచెం నీళ్ళు జల్లుకుంటే పవిత్రులవుతారని పెద్దలంటారు. అసలు విభూతి దుకు పెట్టుకోవాలి? విభూతి అంటే ఏమిటి అనేది కూడా తెలియని వారు కొందరున్నారు. విభూతి అంటే రావి, మోదుగ మొదలైన సమిధలతో యజ్ఞం, హోమాలు చేసినప్పుడు హోమగుండంలో సమిధలు కాలగా మిగిలిన భస్మాన్ని విభూతి అంటారు. అంతే కాకుండా ఆవుపేడతో చేసిన పిడకలను కాల్చగా వచ్చేది కూడా విభూతిగా వాడుతుంటారు. గృహస్థు విభూతిని నీటితో తడిపి నోసటపైన, హృదయంపైన, చేతులపైన పెట్టుకుంటారు. "శ్రీకరంచ పవిత్రంచ శోకరోగ నివారణమ్! లోకేవశీకరంపుంసాంభస్మత్రైలోక్య పావనమ్!! ఈ శ్లోకాన్ని చదువుతూ విభూతి పెట్టుకుంటారు. ఏ మంత్రాలు రానివారు పై శ్లోకంతో కాని, 'నమశివాయ' అనే పంచాక్షరీ మంత్రంతో గాని భస్మధారణ చేయాలి. స్త్రీలు, సన్యాసులు పొడి విభూతినే పెట్టుకోవాలంటారు. ఏ వస్తువు కాలిపోయినా బూడిదను కాలిస్తే బూడిదే మిగులుతుంది. అంటే నాశనం లేనివి వస్తువుతో నాశనం లేని వాన్ని కొలుస్తున్నాం. అన్నీ బూడిదే అయిపోతాయనే వైరాగ్య భావమూ కలుగుతుంది. విభూతి ధరించడం వల్ల శరీరంలో చమట వల్ల వచ్చే రోగాలు రాకుండా ఉంటాయి. శరీరానికి కావలసిన వేడిని ఒకే విధంగా ఉండేట్లు చేస్తుంది. ఇది చర్మ రోగాలు రాకుండా శరీరం కాపాడుతుంది. విభూతి పెట్టుకోవడం వల్ల రక్తంలోని దోషాలు పోతాయి. రక్తప్రసారం సరిగా అవుతుంది. ఆయువువృద్ధి అవుతుందంటారు. విభూతి ధరించడం వల్ల శాంత స్వభావం అలవడుతుందనే ఉద్దేశంతోనే యోగులు దీనిని ధరిస్తుంటారు. విభూతి తెలుపు రంగులో ఉంటుంది. కనుక ఇది నిర్మలత్వాన్ని సూచిస్తుందంటారు. అందుకే ప్రతి ఒక్కరు విభూతిని ధరించవచ్చు.

**కొలనుపాక కుమారస్వామి 9963720669**

### శివ పంచాక్షరి స్తోత్రమ్

నాగేంద్రహారాయత్రిలోచనాయ
భస్మాంగరాగాయమహేశ్వరాయ
నిత్యాయశుద్ధాయదిగంబరాయ
తస్మై "న" కారాయనమఃశివాయ

మందాకినీసలిలచందనచర్చితాయ
నందీశ్వరప్రమథనాథమహేశ్వరాయ
మందారముఖ్యబహుపుష్పసుపూజితాయ
తస్మై "న"కారాయనమఃశివాయ

శివాయగౌరీవదనాబ్జబృంద
సూర్యాయదక్షాధ్వరనాశకాయజి
శ్రీనీలకంఠాయవృషభధ్వజాయ
తస్మై "న" కారాయనమఃశివాయ

వశిష్ఠకుంభోద్భవగౌతమార్య
మునీంద్రదేవార్చితశేఖరాయ
చంద్రార్కవైశ్వానరలోచనాయ
తస్మై "న" కారాయనమఃశివాయ

యజ్ఞస్వరూపాయజటాధరాయజి
పినాకహస్తాయసనాతనాయజి
దివ్యాయదేవాయదిగంబరాయ
తస్మై "న" కారాయనమఃశివాయ

పంచాక్షరమిదంపుణ్యంయఃపఠేచ్ఛివసన్నిధౌ
శివలోకమవాప్నోతిశివేనసహమోదతే



### లింగాష్టకం

**బ్రహ్మమురారిసురార్చితలింగం**
**నిర్మలభాసితశోభితలింగమ్**
**జన్మజదుఃఖవినాశకలింగం**
**తత్ప్రణమామిసదాశివలింగం**

బ్రహ్మ, విష్ణు, దేవతల చేత పూజింపబడ్డ లింగం నిర్మలమైన మాటల చేత అలంకరింపబడ్డ లింగం జన్మ వల్ల పుట్టిన బాధలను నాశనం చేసే లింగం సదా శివ లింగమా నీకు నమస్కారం.

**దేవమునిప్రవరార్చితలింగం**
**కామదహనకరుణాకరలింగమ్**
**రావణదర్పవినాశనలింగం**
**తత్ప్రణమామిసదాశివలింగమ్**

దేవమునులు-మహాఈషులు పూజించే లింగం మన్మథుడిని దహనం చేసి అపారమైన కరణను చూపే చేతులు గల శివలింగం రావణుడి గర్వాన్ని నాశనం చేసిన్నటి శివలింగం సదా శివ లింగమా నీకు నమస్కారం.

**కనకమహామణిభూషితలింగం**
**ఫణిపతివేష్టితశోభితలింగమ్**
**దక్షసుయజ్ఞవినాశనలింగం**
**తత్ప్రణమామిసదాశివలింగమ్**

బంగారు, మహామణులచేత అలంకరింపబడ్డ శివలింగం, నానగరాజు నివాసం చేత అలంకరింపబడ్డ శివలింగం దఓడు చేసిన మంచి యజ్ఞాన్ని నాశనం చేసిన శివలింగం, సదాశివ లింగమా నీకు నమస్కారం

**కుంకుమచందనలేపితలింగం**
**పంకజహారసుశోభితలింగమ్**
**సంచితపాపవినాశనలింగం**
**తత్ప్రణమామిసదాశివలింగమ్**

కుంకుమ గంధము పూయబడ్డ శివలింగం, కలువల దండ చేత చక్కగా అలంకరింపబడ్డ శివలింగం సంరకమించిన పాపాల వినాశనం చేసే శివలింగం సదా శివ లింగమా నీకు నమస్కారం.

**దేవగణార్చితసేవితలింగం**
**భావై-ర్భక్తిభిరేవచలింగమ్**
**దినకరకోటిప్రభాకరలింగం**
**తత్ప్రణమామిసదాశివలింగమ్**

దేవగుణాల చేత పూజింపబడ్డ సేవించబడ్డ శివలింగం చక్కటి భావంతో కూడిన భకిత చేత పూజింపబడ్డ శివలింగం కోటి సూర్యుల కాంతితో వెలిగే మరో సూర్యబింబం లాంటి శివలింగం సదా శివ లింగమా నీకు నమస్కారం.

**అష్టదళోపరివేష్టితలింగం**
**సర్వసముద్భవకారణలింగమ్**
**అష్టదరిద్రవినాశనలింగం**
**తత్ప్రణమామిసదాశివలింగమ్**

ఎనిమిది రకాల కుల మీద నివాసముండే శివలింగం, అనీన సమానంగా జన్మించడానికి కారణమైన శివలింగం, ఎనిమిది రకాల దరిద్రాలను (అష్టదరిద్రాలు) నాశనం చేసే శివలింగం. ఓ సదాశివ లింగమా నీకు నమస్కారం.

**సురగురుసురవరపూజితలింగం**
**సురవనపుష్పసదార్చితలింగం**
**పరాత్పరం (పరమపదం) పరమాత్మకలింగం**
**తత్ప్రణమామిసదాశివలింగం**

దేవగురువు (బృహస్పతి దేవతల చేత పూజింపబడ్డ శివ లింగం. శివ లింగమా, నీ సన్నిధియే ఒక స్వర్గము ఓ సదా శివ లింగమా నీకు నమస్కారం.

**లింగాష్టకమిదంపుణ్యంయః**
**పఠేశ్శివసన్నిధౌశివలోకజి**
**మవాప్నోతిశివేనసహమోదతేజి**

ఎప్పుడైతే శివుడి సన్నిధిలో చదవబడుతుందో వారికి చాలా పుణ్యం వస్తుంది. శివలోకమైన కైలాస ప్రాప్తి లభిస్తుంది. శివుడిలో ఐక్యమయ్యే మార్గం దొరుకుతుంది.

### బిల్వాష్టకమ్

త్రిదళంత్రిగుణాకారం
త్రినేత్రంచత్రియాయుధమ్
త్రిజన్మపాపసంహారం
ఏకబిల్వంశివార్పితమ్
త్రిశాఖైఃబిల్వపత్రైశ్చ
అచ్ఛిద్రైఃకోమలైఃశుభైః
తవపూజాంకరిష్యామి
ఏకబిల్వంశివార్పితమ్
దర్శనంబిల్వవృక్షస్య
స్పర్శనంపాపనాశనమ్
అఘోరపాపసంహారం
ఏకబిల్వంశివార్పితమ్
సాలగ్రామేషువిప్రేషు
తటాకేవనకూపయోః
యజ్ఞకోటిసహస్రాణాం
ఏకబిల్వంశివార్పితమ్
దంతికోటిసహస్రేషు
అశ్వమేధశతానిచ
కోటికన్యాప్రదానేన
ఏకబిల్వంశివార్పితమ్
ఏకంచబిల్వపత్రైశ్చ
కోటియజ్ఞఫలంలభేత్
మహాదేవైశ్చపూజార్థం
ఏకబిల్వంశివార్పితమ్
కాశీక్షేత్రేనివాసంచ
కాలభైరవదర్శనమ్
గయాప్రయాగమేదృష్ట్వాజి
ఏకబిల్వంశివార్పితమ్
ఉమయాసహదేవేశం
వాహనంనందిశంకరమ్
ముచ్యతేసర్వపాపేభ్యోజి
ఏకబిల్వంశివార్పితమ్

## పాకిస్తాన్ కొత్త కోచ్‌గా యువరాజ్ తండ్రి.. ?



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో డిపెండింగ్ ఛాంపియన్స్ పాకిస్తాన్ గ్రూప్ స్టేజ్ లోనే ఇంటి ముఖం పట్టింది. ప్రారంభ మ్యాచ్ లో న్యూజిలాండ్ చేతిలో 60 పరుగుల తేడాతో ఓడిపోయిన పాకిస్తాన్.. ఆదివారం రోజు దుబాయిలో చిరకాల ప్రత్యర్థి భారత్ చేతిలో ఆరు వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. ఇక గ్రూప్ దశలో పాకిస్తాన్ ఒక మ్యాచ్ ఆడాల్సి ఉన్నా.. అది నామ మాత్రమే. సోమవారం బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో న్యూజిలాండ్ ఘన విజయం సాధించడంతో.. పాకిస్తాన్ అధికారికంగా టోర్నీ నుంచి తప్పుకుంది.

ఒకవేళ ఈ మ్యాచ్ లో బంగ్లాదేశ్ గెలిచి ఉంటే పాకిస్తాన్ సెమీస్ ఆశలు ఇంకా సజీవంగా ఉండేవి. ఇక ఈ టోర్నీలో పాకిస్తాన్ దారుణ ప్రదర్శన కనబరిచింది. దీంతో పాకిస్తాన్ కథ టోర్నీ ప్రారంభమైన కేవలం ఆరు రోజులలోనే తేలిపోయింది. ఈ క్రమంలో పాకిస్తాన్ జట్టు ముప్పేట దాడిని ఎదుర్కొంటుంది. పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు వసీమ్ అక్రమ్, వకార్ యూనిస్, షోయబ్ అక్తర్.. ఇలా చాలామంది ప్రస్తుతం పాకిస్తాన్ జట్టును మార్చడం గురించి మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే టీమిండియా మాజీ దిగ్గజ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి, భారత మాజీ ఫాస్ట్ బౌలర్ యోగరాజ్ సింగ్ కి సంబంధించిన ఓ వీడియో వైరల్ గా మారింది.

# 25 ఏళ్లకే ప్రపంచ రికార్డు

### క్రికెట్లో ఘనత సాధించిన తొలి ప్లేయర్ రచినే



గాయం కారణంగా వన్డే సిరీస్కు దూరమైన న్యూజిలాండ్ యంగ్ క్రికెట్ రచిన్ రవీంద్ర తాజాగా అదిరిపోయే ఇన్నింగ్స్తో సత్తా చాటాడు. రీసెంట్గా ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా బంగ్లాదేశ్తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే సెంచరీతో చెలరేగిపోయాడు. అలా తన కమ్బ్యాక్ను గ్రాండ్గా సెలబ్రేట్ చేసుకున్నాడు. 237 పరుగుల లక్ష్యాన్నిఛేదించే క్రమంలో 15 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయి కుప్పకూలిన కివీస్‌ను రచిన్ తన ఇన్నింగ్స్తో ఆదుకున్నాడు. టామ్ లాథమ్, డెవాన్ కాన్వేతో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అలా 95 బంతుల్లో సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అయితే ఆ మ్యాచ్లో ఓవరాల్‌గా 105 బంతులు ఎదుర్కొన్న రచిన్, 12 ఫోర్లు, అలాగే ఓ సిక్సర్‌తో 112 పరుగులను స్కోర్ చేసి పెవిలియన్ బాట పట్టాడు.అయితే తన సూపర్ సెంచరీతో జట్టును గట్టెక్కించడం వల్ల కివీస్ తమ లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి 46.1 ఓవర్లలోనే ఛేదించింది. అందుకుంది. దీంతో తమ సెమీస్ బెర్త్‌ను న్యూజిలాండ్ ఖారారు చేసుకుంది. ఇక ఈ మ్యాచ్‌లో శతకొట్టిన రవీంద్ర పలు అరుదైన ఘనతలను తన పేరిట లిఖించుకున్నాడు.

**రచిన్ ఖాతాలో పడ్డ రికార్డులు ఇవే! :** వన్డే ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ ఇలా రెండింటిలోనూ అరంగేట్రంలోనే సెంచరీ సాధించిన ఏకైక బ్యాటర్‌గా రచిన్ చరిత్రకెక్కాడు. ఐసీసీ వన్డే వరల్డ్‌కప్-2023లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే అతడు సెంచరీ కొట్టాడు. ఆ తర్వాత తాజాగా బంగ్లాతో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ తొలి మ్యాచ్‌లోనూ శతకంతో చెలరేగిపోయాడు. వన్డే ప్రపంచకప్ చరిత్రలో ఇప్పటివరకు 19 మంది మాత్రమే తమ అరంగేట్ర మ్యాచ్‌లో సెంచరీ సాధించారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో 15 మంది ప్లేయర్లు తమ ఫస్ట్ మ్యాచ్‌లోనే 100 పరుగులు తమ ఖాతాలో వేసుకున్నారు. అయితే ఈ రెండు ఈవెంట్ల అరంగేట్ర మ్యాచ్‌ల్లో సెంచరీ స్కోర్ చేసిన తొలి ప్లేయర్గా రచిన్ రికార్డుకెక్కడం విశేషం. ఇదిలా ఉండగా, రచిన్ తన కెరీర్‌లో నాలుగు వన్డే సెంచరీలు సాధించగా, అవన్నీ ఐసీసీ వేదికలపైనే నమోదు కావడం మరో విశేషం. ఈ క్రమంలో ఐసీసీ వన్డే ఈవెంట్లలో అత్యధిక సెంచరీలు సాధించిన కివీస్ బ్యాటర్‌గానూ రచిన్ మరో అరుదైన ఘనతను సాధించాడు. అయితే ఇప్పటివరకు ఆ రికార్డు న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్(3) పేరిట ఉండేది.

# కొత్త బ్యాట్‌తో బరిలోకి ధోనీ

### ఇక ధనాధన్ బౌండరీ లే!



మిస్టర్ కూల్ మహేంద్రసింగ్ ధోనీ 2025 ఐపీఎల్ సీజన్ కోసం ప్రాక్టీస్ మొదలుపెట్టేశాడు. ఈ సీజన్లో ధోనీ అన్క్యాప్డ్ ప్లేయర్గా చెన్నై సూపర్ కింగ్స్ బరిలోకి దిగనున్నాడు. మైదానంలో మహీ బ్యాటింగ్ చూసేందుకు అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో 'తల' గురించి ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 2025 ఐపీఎల్ సీజన్లో ధోనీ కొత్త బ్యాట్ ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది.

**తేలికైన బ్యాట్తో :** ఈ సీజన్కు ధోనీ కొత్త బ్యాట్తో బరిలోకి దిగనున్నాడట. అయితే సాధారణంగా ధోనీ బ్యాట్ బరువు 1250-1300 గ్రాములు. ఈసారి బ్యాట్ బరువును కాస్త తగ్గించుకోవచ్చని తెలుస్తోంది. కనీసం 10- 20 గ్రాములు తగ్గించుకుంటాడని కథనాలు వస్తున్నాయి. గతంలో కంటే తక్కువ బరువున్న బ్యాట్తో ఈసారి మిస్టర్ కూల్ ఐపీఎల్ బరిలో దిగనున్నాడన్న మాట. మేరఠ్కు చెందిన సాన్స్ పరీల్స్ గ్రీన్ ల్యాండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ధోనీకి ఇటీవలే నాలుగు బ్యాట్లను డెలివరీ చేసిందని తెలిసింది. ప్రతీ బ్యాట్ బరువు దాదాపు 1230 గ్రాములు ఉంటుందని సమాచారం. కాగా, కెరీర్లో ధోనీ అత్యంత బరువున్న బ్యాట్ ను వాడిన క్రికెటర్గా పేరొందాడు.

**రాంచీలో ప్రాక్టీస్ :** ధోనీ ప్రస్తుతం రాంచీలో ప్రాక్టీస్ చేస్తున్నాడు. బౌలింగ్ మెషీన్ వేసిన బంతులకు సాధన చేస్తున్నాడు. ఈ మేరకు ఝార ండ్ క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఇండోర్ స్టేడియంలో మ్యాచ్లు లేకపోవడం వల్ల ధోనీ బౌలింగ్ మెషీన్తో ప్రాక్టీస్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఇక్కడ ఓ టోర్నీలో ధోనీ టెన్నిస్ బంతితో మ్యాచ్ ఆడాడని వెల్లడించాడు.మరోవైపు ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా సీఎస్కే నిర్వహించే ప్రీ-ఐపీఎల్ ప్రాక్టీస్ శిబిరానికి ధోనీ హాజరవుతాడని తెలుస్తోంది. ఎంఏ చిదంబరం స్టేడియాన్ని ప్రాక్టీస్ కోసం సీఎస్కేకి మార్చి 10కల్లా అప్పగించనుందని సమాచారం. అప్పుడే చెన్నై జట్టు ప్రాక్టీసు శిబిరాలు ప్రారంభమవుతాయని సీఎస్కే వర్గాలు తెలిపాయి. శిక్షణ షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని పేర్కొన్నాయి.కాగా, గత ఐపీఎల్ సీజన్లో ధోనీ ఎక్కువగా ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్కు దిగాడు. ఆ సీజన్లో కొన్ని మెరుపు ఇన్నింగ్సు ఆడాడు. డెత్ ఓవర్లలో సిక్సర్ల వర్షం కురిపించి జట్టు స్కోరును పరుగులు పెట్టించాడు. ఈ ఏడాది బ్యాటింగ్ ఆర్డర్లో మరింత ముందొచ్చి రాణించాలని మిస్టర్ కూల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# రావల్పిండి మ్యాచ్ వర్షార్పణం









### రావల్పిండి మ్యాచ్ వర్షార్పణం

### ఆస్ట్రేలియా vs దక్షిణాఫ్రికా మ్యాచ్ రద్దు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో భాగంగా ఈ ఆస్ట్రేలియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రావల్పిండిలో ఏడో మ్యాచ్ జరగనుంది. కానీ, వర్షం కారణంగా ఆటకు అంతరాయం కలిగింది. ఈ కారణంగా, భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన టాస్ జరగలేదు. ఈ మ్యాచ్ గ్రూప్ బీ కి చాలా ముఖ్యమైనది. ఎందుకంటే, దీనిలో గెలిచిన జట్టు సెమీ-ఫైనల్స్ లో తన స్థానాన్ని దాదాపుగా నిర్ధారించుకుంటుంది. కానీ, ఈ మ్యాచ్ జరగకపోతే, వర్షం కారణంగా రద్దు చేయవలసి వస్తే సమీకరణాలు మారుతాయి. దీని గురించి పూర్తి సమాచారాన్ని ఇప్పుడు తెలుసుకుందాం..

**పాయింట్ల పట్టికపై ప్రభావం..**

గ్రూప్ బిలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు అయితే, పాయింట్ల పట్టికలో ఈ రెండు జట్ల పాయింట్లు పెరుగుతాయి. దీనికి ప్రధాన కారణం ఏమిటంటే, మ్యాచ్ రద్దు అయితే, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా రెండింటికీ చెరొక పాయింట్ లభిస్తుంది. దీనితో, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా రెండూ 3-3 పాయింట్లు కలిగి ఉంటాయి. అయితే, మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా దక్షిణాఫ్రికా (ం2.140) మొదటి స్థానంలో ఉంటుంది. ఆస్ట్రేలియా (ం0.475) రెండవ స్థానంలో ఉంటుంది. ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా మూడు, నాల్గవ స్థానాల్లో ఉన్నాయి.

దక్షిణాఫ్రికా తమ తదుపరి మ్యాచ్‌లో గెలిస్తే, సెమీఫైనల్ స్థానాన్ని ఖాయం చేసుకునే బలమైన స్థితిలో ఉంటుంది. అదే సమయంలో, ఆస్ట్రేలియా ఇప్పటికీ రేసులో ఉంటుంది. అయితే, ఆసీస్ స్థానాన్ని నిర్ధారించుకోవడానికి తమ చివరి గ్రూప్-దశ మ్యాచ్‌లో గెలవవలసి ఉంటుంది. ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ ఇంకా పాయింట్లు లేకుండా ఉన్నాయి. ఆసీస్ తమ మిగిలిన మ్యాచ్‌లను గెలిస్తే ముందుకు సాగే అవకాశం ఉంటుంది. గ్రూప్ దశ తర్వాత ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా రెండూ 3 పాయింట్లతో ముగిస్తే, ఈ రెండు జట్ల అర్హత ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ మిగిలిన మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. గ్రూప్ ఏ నుంచి భారత్, న్యూజిలాండ్ జట్లు సెమీ-ఫైనల్‌కు చేరుకున్నాయి. ఈ రెండు జట్లు తమ మొదటి రెండు మ్యాచ్‌లను గెలిచి పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను ఓడించాయి.

# 1800 కోట్లతో గడాఫీ స్టేడియంలో మార్పులు..





### కట్‌చేస్తే.. ఒక్క మ్యాచ్ ఆడకుండానే టోర్నీ నుంచి పాక్ ఔట్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం గొప్ప ఆశయాలతో ఒక స్టేడియం నిర్మించింది. దానికి కొత్త రూపాన్ని ఇచ్చింది. కానీ, ఇప్పుడు దాని సొంత జట్టు అక్కడ మ్యాచ్ ఆడకపోవడం గమనార్హం. లాహోర్‌లోని గడాఫీ స్టేడియం గురించే ఇప్పుడు మాట్లాడుతున్నాం. దీనిని ఐసీసీ ఈవెంట్‌కు ముందు 1000 మంది కార్మికుల సహాయంతో పునర్మించారు. ఈ పనికి మొత్తం 117 రోజులు పట్టింది. రూ. 1800 కోట్లు ఖర్చయింది. స్టేడియం సిద్ధమైనప్పుడు, స్టేడియం నిర్మాణం కోసం దాదాపు రూ.1300 కోట్లు కేటాయించినట్లు పీసీబీ ఒక ప్రకటన ఇచ్చింది. కానీ, అనతికాలంలోనే ఖర్చు రూ.1800 కోట్లకు చేరుకుంది. అయితే, రూ.1800 కోట్లతో నిర్మించిన స్టేడియంలో ఆతిథ్య పాకిస్తాన్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్క మ్యాచ్ కూడా ఆడదు. ఎందుకంటే, గ్రూప్ దశ నుంచే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్ జట్టు గ్రూప్ ఏలో భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లతో పాటు ఉంది. ఈ గ్రూప్ నుంచి సెమీ-ఫైనల్స్‌కు వెళ్లే రెండు జట్లు నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే. వాటిలో ఒకటి భారతదేశం కాగా, మరొకటి న్యూజిలాండ్. ఈ రెండు జట్లు గ్రూప్ దశలో తమ మొదటి రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్ తమ విజయ ఖాతాను తెరవలేకపోయాయి. దీంతో ఈ రెండు జట్లు టోర్నీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. సెమీ-ఫైనల్స్ రేసు నుంచి నిష్క్రమించిన పాకిస్తాన్ జట్టు తన మొదటి మ్యాచ్‌ను కరాచీలో, రెండవ మ్యాచ్‌ను దుబాయ్‌లో ఆడింది. ఇప్పుడు ఫిబ్రవరి 27న రావల్పిండిలో బంగ్లాదేశ్‌తో మూడవ మ్యాచ్ ఆడనుంది. దీని అర్థం ఇప్పుడు లాహోర్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ ఆడటం కష్టంగా మారింది.

పాకిస్తాన్ సెమీ-ఫైనల్‌కు అర్హత సాధిస్తే, అది టోర్నమెంట్‌లో రెండవ సెమీ-ఫైనల్ ఆడవలసి ఉంటుంది. అలాంటప్పుడు పాక్ జట్టు లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆడగలిగేది. కానీ, ఇప్పుడు అలా జరిగే అవకాశాలు కనుమరుగయ్యాయి.

**ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు గడాఫీలో ఆడిన పాకిస్తాన్ జట్టు..**

అయితే, లాహోర్‌లోని గడాఫీ స్టేడియం పునరుద్ధరణ తర్వాత పాకిస్తాన్ ఇక్కడ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. స్టేడియం పూర్తయిన తర్వాత, ఇక్కడ జరిగిన మొదటి మ్యాచ్ పాకిస్తాన్, న్యూజిలాండ్ మధ్య జరిగింది. కానీ, ఆ మ్యాచ్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించినది కాదు. ట్రై సిరీస్ కి సంబంధించినది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు, పాకిస్తాన్ ట్రై-సిరీస్ ఆడింది. దీనిలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు కూడా ఉన్నాయి

# సెమీస్ రేస్ నుంచి పాకిస్థాన్ ఔట్!

### ఖాతాలో 'చెత్త రికార్డులు'



డిఫెండిగ్ ఛాంపియన్ హోదాలో ఛాంపియన్స్ ట్రోఫీలో బరిలోకి దిగిన పాకిస్థాన్కు షాక్ తగిలింది. తొలి మ్యాచ్లో న్యూజిలాండ్తో ఓడిన పాక్, భారత్తో ఆడిన రెండో మ్యాచ్లోనూ పరాజయం పాలైంది. అలా ఈ టోర్నీలో ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్లోనూ ఓడి, సెమీస్ చేరకుండానే ఇంటిముఖం పట్టింది. సోమవారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలిస్తే పాక్ సెమీస్ ఆశలు సజీవంగానే ఉండేవే.కానీ, బంగ్లాను ఓడించిన కివీస్ తమతోపాటు భారత్ సెమీస్ బెర్త్ను కన్ఫార్మ్ చేసింది. అలా 29 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సొంత గడ్డపై ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యమిస్తున్న పాకిస్థాన్, కనీసం సెమీ ఫైనల్ దాకా చేరకుండానే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించడాన్ని పాకిస్థానీలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ పలు చెత్త రికార్డులను మూటగట్టుకుంది. అవేంటంటే?

**16ఏళ్ల తర్వాత తొలిసారి :** ఛాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించడం గత 16 ఏళ్లలో ఇదే తొలిసారి. అంతకుముందు 2009 ఎడిషన్కు ఆతిథ్యమిచ్చిన సౌతాఫ్రికాకు ఇదే పరిస్థితి ఎదురైంది. 2009 ఛాంపియన్స్ ట్రోఫీలో సఫారీ జట్టు మూడు మ్యాచ్ల్లో ఒకదాంట్లో నెగ్గి, మిగిలిన రెండింటిలో ఓడారు. దీంతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచి లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించారు.

**ఆ హోదాలో ఉన్నా! :** ఈ టోర్నీలో పాక్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగింది. కానీ, ఈసారి సెమీస్ చేరకుండానే గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఇలా డిఫెండింగ్ ఛాంప్ హోదాలో బరిలోకి దిగి సెమీస్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించిన నాలుగో జట్టుగా పాకిస్థాన్ మరో చెత్త రికార్డు మూటగట్టుకుంది. 2004లో భారత్, శ్రీలంక కూడా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి సెమీస్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించాయి. 2013 ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కంగారులు ఒక్క మ్యాచ్‌లోనూ గెలవకుండా లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టారు.

కాగా, లీగ్ దశలో పాకిస్థాన్ తమ మూడో మ్యాచ్లో బంగ్లాదేశ్ను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ గురువారం జరగనుంది. ఈ మ్యాచ్ ఫలితం సెమీస్పై ఎలాంటి ప్రభావం చూపకున్నా పాకిస్థాన్ పరువు కాపాడుకునేందుకైనా నెగ్గాల్సి ఉంది.

సూర్య
హైదరాబాద్
బుధవారం
26 ఫిబ్రవరి 2025


suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## పొట్టచెక్కలు అయ్యేలా నవ్వించడానికి 'మ్యాడ్' గ్యాంగ్ రెఢీ

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్'ను ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'లడ్డు గానీ పెళ్లి', 'స్వాతి రెడ్డి' పాటలు ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా 'మ్యాడ్ స్క్వేర్' నుంచి టీజర్ విడుదలైంది. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'మ్యాడ్ స్క్వేర్' టీజర్ ఈరోజు విడుదలైంది. విడుదలైన నిమిషాల్లోనే ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ వేసవికి 'మ్యాడ్ స్క్వేర్', ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుందని టీజర్ తో స్పష్టమైంది. మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ (లడ్డు).. 'మ్యాడ్ స్క్వేర్'లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. టీజర్ లో వారి అల్లరి, పంచ్ డైలాగ్ లు కడుపుబ్బా నవ్విస్తున్నాయి.



## 'శివా శివా శంకరా' అంటూ 'కన్నప్ప'



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి రీసెంట్‌గా వచ్చిన 'శివా శివా శంకరా' అనే పాట సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ శివరాత్రికి అన్ని చోట్లా ఈ పాటే మార్మోగిపోయేలా ఉంది. ఇప్పటికే ఈ పాట సోషల్ మీడియాలో ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ పాటను 80 మిలియన్ల (8 కోట్ల) మంది వీక్షించారు. ఇక ఇన్ స్టాగ్రాంలో రెండు లక్షలకు పైగా రీల్స్ చేశారు.

అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఈ పాట ఆకట్టుకుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ ట్రెండ్‌లో చేరి రీల్స్‌తో తమ భక్తిని చాటుకుంటున్నారు. ఇక సోషల్ మీడియా మొత్తం శివ నామస్మరణే కనిపిస్తోంది. అంతటా శివా శివా శంకరా' అనే పాటే వినిపిస్తోంది.

మహా శివరాత్రి సందర్భంగా ఈ పాట మరింతగా ట్రెండ్ అవుతోంది. ఈ పాట అద్భుతమైన విజయం సాధించడం గురించి నటుడు–నిర్మాత విష్ణు మంచు మాట్లాడుతూ.. 'శివా శివా శంకరా' పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి మేం చాలా సంతోషిస్తున్నాం. ప్రజలు దానిని స్వీకరించిన విధానం, రీల్స్ చేస్తూ తమ తమ భక్తిని ప్రదర్శిస్తుండటం ఆనందంగా ఉంది. ఇంతలా ఈ పాట ట్రెండ్ అవుతుందని మేం ఊహించలేదు. శివరాత్రి వస్తున్నందున ఈ పాట మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అర్థం అవుతోంది' అని అన్నారు. శివభక్తుడైన కన్నప్ప పురాణ కథను అందరి ముందుకు తీసుకు రాబోతున్నారు.

## ఫన్ ఎమోషన్ 'మజాకా' హండ్రెడ్ పర్సెంట్ హిట్



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్‌లో రీతువర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ త్రినాధ రావు నక్కిన విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**మజాకా ఎలా ఉండబోతోంది ?**

మజాకా వందశాతం హిట్ ఫిల్మ్. ఆ రేంజ్ ఏమిటనేది ఫస్ట్ షో పడ్డాక డిసైడ్ అవుతుంది. ఇప్పటివరకూ సినిమా చూసిన వారంతా సూపర్ వుంది, హిట్ ఫిల్మ్ అన్నారు.

**మీ గత సినిమాలతో పోల్చుకుంటే ఈ సినిమాకి పబ్లిసిటీ టైం సరిపోలేదనిపిస్తోంది?**

టైం తక్కువైన మాట నిజమే. నిర్మాతలు వాళ్ళ బెస్ట్ ఎఫర్ట్ పెట్టారు. శివరాత్రి రిలీజ్ చేయాలని అందరం డే అండ్ నైట్ కష్టపడ్డాం. శివరాత్రి సినిమాకి మంచి డేట్.

**ఈ కథ ఎప్పుడు విన్నారు ?**

'ధమాకా' సమయంలోనే ప్రసన్న కుమార్ ఈ కథ చెప్పారు. రావురమేష్‌ని దృష్టిలో పెట్టుకొని చెప్పారు. హీరోగా ఎవరు చేస్తారని అడిగాను. ఈ కథ కొందరి దగ్గరరికి వెళ్ళింది. ఫైనల్ గా రావు రమేష్ కాంబినేషన్ లోనే వచ్చింది. నిజానికి ఈ కథని సందీప్ కిషన్ ఒప్పుకోవడం చాలా గ్రేట్.

**ఈ కథకి బ్రోడాడీ స్ఫూర్తి ఉందా ?**

లేదండీ. నేను ఆ సినిమా చూశాను. ఆ కథే వేరు ఇది వేరు.

**మజాకా కథ ఏమిటి ?**

సింగిల్ లైన్‌లో చెప్పాలంటే.. ఆడదిక్కులేని ఇద్దరు మగాళ్ళ ఎప్పటికైన ఇంట్లో ఒక ఫ్యామిలీ ఫోటో పెట్టుకోవాలనుకునే వారి తపనే ఈ కథ. దిని కోసం వాళ్ళు పడే బాధలు, ప్రయత్నాలు ఫుల్ ఫన్ జోన్‌లో వుంటాయి. చివరి ఇరవై నిముషాలు చాలా ఎమోషనల్‌గా వుంటుంది.

**ప్రసన్న ఈ కథ చెప్పిన తర్వాత మీరు ఎలాంటి మార్పులు చేశారు ?**

ప్రతి సినిమాకి మార్పులు చేర్పులు వుంటాయి. కానీ ఈ సినిమా వరకూ స్క్రిప్ట్ లో నేను పెద్దగా ఇన్వాల్ కాలేదు. కంప్లీట్ బైండ్ స్క్రిప్ట్ తో వచ్చారు ప్రసన్న. అప్పటికే అన్ని మార్పులు చేర్పులు చేసి సీన్స్, విత్ డైలాగ్ తో వచ్చారు. ప్రసన్న, సాయి కృష్ణ ఇద్దరూ పక్కాగా రాసుకున్నారు. షూటింగ్ సమయంలో డైలాగుల్లో చిన్న చిన్న మార్పులు తప్పితే మజాకా కథ నా దగ్గరికి వచ్చేసరికే కంప్లీట్‌గా వుంది.

## మా నాన్నలా నేనూ... మిమో చక్రవర్తి



ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సాషా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'నేనెక్కడున్నా'. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న విడుదల కానుంది. ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు గంగాధర్,హోపీనాథ్ రెడ్డితో పాటు టాలీవుడ్ నుంచి పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. వీవీ వినాయక్, బ్రహ్మాజీ, ప్రేమ్ రక్షిత్ వీడియో బైట్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సివిల్ సర్వెంట్‌హోపీనాథ్ రెడ్డి ఐఏఎస్ మాట్లాడుతూ.. "నేనెక్కడున్నా' చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు వచ్చినందుకు హ్యాపీగా ఉంది. దర్శకుడు మాధవ్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. ఇది చిన్న సినిమా కదా, మన సపోర్ట్ ఇస్తే బాగుంటుందని వచ్చాను. ఇక్కడికి వచ్చిన తర్వాత తెలిసింది ఇది చిన్న సినిమా కాదని. ఇది చిన్న అనబడే పెద్ద సినిమా. అందుకుగానూ, దర్శకుడు మాధవ్‌ని, ఆయనకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను. నిర్మాత మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి ఎంతగా కష్టపడి ఉంటారో అని అనిపిస్తుంది. పత్రికా రంగంలో ఉన్న వ్యక్తికి ఎలాంటి సమస్యలు వస్తాయి? ఆ సమస్యలను వారు ఎదుర్కొవడం అవసరమా? అనే ప్రశ్నకు జవాబు ఈ సినిమా. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి పత్రికా రంగం. అలాంటి రంగంలోని వ్యక్తికి సమస్య వస్తే? అనే దానికి జవాబు చూపిస్తూ... మరోవైపు స్త్రీ శక్తికి మనం అవకాశం ఇస్తే, ఎలా ఆకాశం అంత ఎత్తు ఎదుగుతుందో? అనే విషయాన్ని కూడా మాధవ్ ఇందులో చూపించారని తెలిసింది. అందుకు మాధవ్‌ని అభినందనలు తెలుపుతున్నాను. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా హీరోయిన్ అద్భుతంగా నటించిందని ట్రైలర్ చూస్తే అర్థమైంది. ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ఈ సినిమా అందరికీ లాభసాటిగా ఉండాలని కోరుకుంటున్నాను. సినిమా సక్సెస్ తర్వాత మరోసారి ఇలాంటి వేడుక నిర్వహించాలని, మాధవ్ మరిన్ని గొప్ప చిత్రాలను చేయాలని ఆకాంక్షిస్తున్నాన"ని తెలిపారు.

## L2 ఎంపురాన్ గేమ్ ఆఫ్ థ్రోన్స్



మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల బ్లాక్‌బస్టర్ కాంబో 'L2 ఎంపురాన్' అంటూ మార్చి 27న రాబోతోంది. 2019లో ఈ ఇద్దరూ కలిసి చేసిన లూసిఫెర్ ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఆ లూసిఫర్‌కు సీక్వెల్ అయిన '%ూ%2 ఎంపురాన్' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ అంచనాలు పెంచేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ హాలీవుడ్ నటుడు జెరోమ్ ఫ్లిన్ ఈ చిత్రంలో బోరిస్ ఆలివర్ అనే కీలక పాత్రను పోషించినట్లు మేకర్స్ వెల్లడించారు. ఐకానిక్ వెబ్ సిరీస్ గేమ్ ఆఫ్ థ్రోన్స్‌లో బ్రోన్ పాత్రను పోషించిన జెరోమ్ ఫ్లిన్ ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. జాన్ విక్ చాప్టర్ 3, సోల్జర్ సోల్జర్, బ్లాక్ మిర్రర్ వంటి అనేక ప్రాజెక్టుల్లో జెరోమ్ ఫ్లిన్ 'L2 ఎంపురాన్' చిత్రంలో ఓ కీలక పాత్రను పోషించారు. ఈ మేరకు జెరోమ్ ఫ్లిన్ మాట్లాడుతూ..'నేను ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చానో నాకు పూర్తిగా గుర్తులేదు. కానీ నేను యూకే,యూఎస్‌లో గడిపిన దానికంటే పూర్తిగా భిన్నమ్మైన అనుభవాన్ని పొందాను. మాలీవుడ్ కల్చర్‌లో భాగమ్మైనందుకు చాలా సంతోషంగా ఉంది. మాలీవుడ్ సంస్కృతిలో భాగం కావడం, ఇక్కడి రుచుల్ని ఆస్వాధించడం నిజంగా ప్రత్యేకమ్మైంది. నాకు ఇండియాతో ఎంతో అనుబంధం ఉంది. నా యంగ్ ఏజ్‌లో నేను ఎక్కువగా ఇక్కడి ఆధ్యాత్మిక ప్రదేశాల్ని తిరిగాను అని అన్నారు.

## తెలుగు తెరకు పరిచయం అవుతున్న భైరవి



టాలీవుడ్ స్క్రీన్ కు ఓ కొత్త గ్లామర్ యాడ్ కాబోతుంది. అందం, అభినయం కలగలిసిన భైరవి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. 'సర్కార్ నౌకరి' ఫేమ్, ప్రముఖ సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై చేస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 మూవీలో హీరోయిన్‌గా భైరవి నటించింది. ఇది ఆమెకు డెబ్యూ మూవీ అయినప్పటికీ తన ప్రతిభతో ఎంతో పరిణితితో నటించింది. సెంటిమెంట్, ఎమోషనల్ వంటి సీన్లలో భైరవి యాక్టింగ్ నెక్స్ట్‌లెవల్ లో ఉండబోతున్నట్టు చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమా విడుదల తర్వాత భైరవిని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడం ఖాయమని చెబుతున్నారు. శివ దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో సీనియర్ నటీనటులు రఘుబాబు, పృధ్వి, ప్రభావతి తదితరులు నటించారు. ఈ సందర్భంగా నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ... ''ఈ మూవీ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో రూపొందిస్తున్నాం. రొమాంటిక్ లవ్ సస్పెన్స్ కామెడీ చిత్రం. సర్కార్ నౌకరి ఫేమ్ ఆకాష్ హీరోగా నటించే ఈ సినిమా కోసం హీరోయిన్ గా భైరవి తెలుగు తెరకు తొలి పరిచయం చేస్తున్నాం. అచ్చమైన పల్లెటూరి అమ్మాయి పాత్రలో భైరవి సరిగ్గా సరిపోతుంది. హీరోకి మరదలు పాత్ర చేస్తుంది. ఆమె పాత్ర సినిమాలో హైలైట్ గా ఉండబోతోంది.

## "మిస్టర్ ఎక్స్" టీజర్



ఆర్య, గౌతమ్ కార్తీక్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మోఎస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ మిస్టర్ ఎక్స్. ఎఫ్ఐఆర్ సినిమాతో ఆకట్టుకున్న మను ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మించారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్ ను విడుదల చేశారు. ఈ టీజర్ భారతదేశ సీక్రెట్ సర్వీస్ లోని హీరోల జీవితాల గురించి ఇంటెన్స్ యాక్షన్-ప్యాక్డ్ కథనాన్ని అందిస్తుంది. మంజు వారియర్ వాయిస్ ఓవర్ మిస్ అయిన న్యూక్లియర్ డివైజ్ గురించి తెలియజేస్తుంది,"మనం దానిని భద్రపరచకపోతే, ఏ క్షణంలోనైనా ఎక్కడైనా ఎటాక్ జరగవచ్చు" అని ఆమె చెప్పడం ఉత్కంఠతని పెంచింది.ఆ డివైజ్ ట్రాక్ చేయడానికి, ఎటాక్ ని ఆపడానికి ది ఎక్స్ ఫోర్స్ – ఆర్య, గౌతమ్ కార్తీక్, శరత్ కుమార్ నేతృత్వంలోని ఎలైట్ గూఢచారుల బృందం తెరపైకి వస్తోంది. అయితే, టీజర్ టీంలో జరిగే ద్రోహాన్ని సూచించడంతో సినిమా డార్క్ సైడ్ ని ప్రజెంట్ చేస్తోంది.

## సినీ దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్య కు ఇండియన్ ఆర్ట్స్ అవార్డు 2025

లక్షణ దర్శకుడు నిత్యప్రయోగశాలి డాక్టర్ పిసి ఆదిత్య కు బెంగళూరుకు చెందిన ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఇండియన్ ఆర్ట్స్ అవార్డు 20 25 అందజేశారు. సినీ దర్శకుడిగా డాక్టర్ పి సి ఆదిత్య గత 30 సంవత్సరాలుగా తెలుగు సినీ రంగానికి ఎంతోమంది నూతన నటీనటులను సాంకేతిక నిపుణులను పరిచయం చేస్తూ కొత్తవారిని ప్రోత్సహిస్తున్నారు. నిత్య ప్రయోగశీలిగా అందరి అభినందనలు పొందుతూ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని సినీ ప్రయాణాన్ని సాగిస్తూ ఇప్పటికే సుమారు పది పూర్తిస్థాయి సినిమాలకు దర్శకత్వం వహించి ఎంతోమంది కొత్తవారికి అవకాశం కల్పించారు అదే రీతిలో సుమారు 150 లఘు చిత్రాలకు దర్శకత్వం వహించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే సుమారు 200 పైగా అవార్డులు రికార్డులు సాధించి ప్రపంచ స్థాయిలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. పిసి ఆదిత్య అందిస్తున్న నిరంతర సినీ సేవలను గుర్తించినటువంటి బెంగళూరుకు చెందినటువంటి ప్రముఖ సంస్కృతిక సంస్థ ఇండియన్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు పంకజ్ కుమార్ మరియు కార్యదర్శి ఆనంద ప్రభాకర్ సంయుక్తంగా ఈ సర్టిఫికెట్ ఆదిత్య కు అందజేశారు. త్వరలోనే ఆదిత్యను బెంగళూరులో తమ సంస్థ కార్యాలయంలో సత్కరించనున్నామని తెలియజేశారు.



## డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'రా రాజా'

శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. అసలు మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.



ఈ క్రమంలో రా రాజా చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన విలక్షణ నటుడు జేడీ చక్రవర్తి మాట్లాడుతూ..'రా రాజా చిత్రానికి సంబంధించిన టైటిల్, పోస్టర్ చూస్తుంటేనే ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మాములూగా అమ్మాయి హగ్ చేసుకుని, ముద్దు పెడితే హ్యాపీగా ఉంటుంది. కానీ ఈ పోస్టర్‌లో అమ్మాయి అలా హగ్ చేసుకుంటున్నా కూడా భయమేస్తోంది. పోస్టర్‌లో ఉన్న కలరింగ్, ఫాంట్, ట్యాగ్ లైన్ ఇవన్నీ చూస్తుంటే ఇందులో చాలా చాలా ట్విస్టులు ఉన్నాయని అర్థం అవుతోంది. ఇదొక సూపర్ నేచురల్ థ్రిల్లర్ అని తెలుస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044